నేటి దినపత్రిక సూర్య
19వ వసంతంలోకి ...
www.suryaa.com

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...
APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.


# సూర్య

www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

సోమవారం | 29 డిసెంబర్ 2025 | హైదరాబాద్

సంపుటి 19 | సంచిక 69

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi


అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - హేమంతరుతువు, పుష్య మాసం శుక్లపక్షం దశమి తె.3.40, అశ్విని రా.2.42, వర్జ్యం రా.10.56 నుంచి 12.26 వరకు
రాహుకాలం ఉ.7.30 నుంచి 9.00 వరకు దుర్ముహూర్తం మ.12.10 నుంచి 12.54 వరకు తిరిగి మ.2.23 నుంచి 3.07 వరకు

## మత మార్పిడి రాకెట్లను ఏఐతో కూల్చేయండి



6 లో

### ఉత్తరప్రదేశ్ పోలీసులకు యోగి ఆదిత్యనాథ్ ఆదేశాలు

మత మార్పిడి రాకెట్లను నిర్మూలించడానికి కృత్రిమ మేధస్సు (ఏఐ), ఇతర ఆధునిక సాంకేతిక సాధనాలను ఉపయోగించాలని ఉత్తర్రప్రదేశ్ పోలీసులకు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఆదేశించారు. సోషల్ మీడియా, సైబర్ నేరాలపై కఠినమైన నిఘా ఉంచాలని సూచించారు.

## కాంగ్రెస్ భారతదేశ ఆత్మకు గొంతుక



6 లో

- 140వ వ్యవస్థాపక దినోత్సవం జరుపుకుంటున్న కాంగ్రెస్ పార్టీని ఉద్దేశిస్తూ రాహుల్ గాంధీ పోస్టు

కాంగ్రెస్ కేవలం ఓ రాజకీయ పార్టీ కాదని, దేశ ఆత్మ తాలుక గొంతుకని ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. ధైర్యం, రాజ్యాంగ రక్షణ కోసం తాము మరింత బలంగా పోరాడాలని నిశ్చయించుకున్నామని అన్నారు.

## యువశక్తే మన బలం

- ఆపరేషన్ సిందూర్' ప్రతి భారతీయుడికి గర్వకారణం
- మహా కుంభమేళాను చూసి ఆశ్చర్యపోయిన ప్రపంచం
- దేశ భద్రత విషయంలో రాజీ పడేది లేదు
- మన్ కీ బాత్‌లో ప్రధానమంత్రి నరేంద్రమోడీ



6 లో

ఈ ఏడాది భారత్ ఎన్నో ఘన విజయాలు సాధించిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ముఖ్యంగా 'ఆపరేషన్ సిందూర్' ప్రతి భారతీయుడికి గర్వకారణంగా నిలిచిందని, నేటి భారత్ తన భద్రత విషయంలో రాజీ పడబోదని ప్రపంచానికి స్పష్టం చేసిందని ఆయన పేర్కొన్నారు. ఆదివారం ప్రసారమైన 'మన్ కీ బాత్' 129వ కార్యక్రమంలో భాగంగా దేశ ప్రజలను ఉద్దేశించి ప్రధాని మోదీ ఉద్వేగభరితంగా మాట్లాడారు. దేశ ప్రజలు స్వదేశీ ఉత్పత్తుల పట్ల కూడా గొప్ప ఉత్సాహాన్ని చూపించారని చెప్పారు. అంతరిక్షయానంతో శుభాంశు శుక్లా దేశకీర్తిని మరింత పెంచారని కొనియాడారు. యువశక్తే భారత ప్రధాన బలమని స్టార్టప్, అగ్రికల్చర్, ఫిట్‌నెస్ అంశాల్లో యువత ఆవిష్కరణలు బాగున్నాయని ప్రధాని చెప్పారు.

## జలాంతర్గామిలో ముర్మూ ప్రయాణం

- నౌకాదళ పటిష్టతపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రశంసలు
- స్వదేశీ పరిజ్ఞానంతో తయారైన ఐఎన్ఎస్ వాగ్‌షీర్‌లో సముద్ర గర్భంలోకి

భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పశ్చిమ తీరంలో ఉన్న ఊఎన్ ఎస్ వాగ్‌షీర్ జలాంతర్గామిలో ప్రయాణించి సరికొత్త రికార్డు సృష్టించిన విషయం తెలిసిందే. ఈ ప్రయాణం అనంతరం ఆమె ఎక్స్ వేదికగా ఆసక్తికరమైన ట్వీట్ చేశారు. అందులో సముద్ర గర్భంలోకి వెళ్ళిన ఈ జలాంతర్గామిలో ప్రయాణిస్తున్న సమయంలో, భారత దేశ సముద్ర వ్యూహంలో జలాంతర్గాముల పాత్ర, వాటి కార్యాచరణ సామర్థ్యాలు, దేశ రక్షణలో అవి అందిస్తున్న సహకారం గురించి ఉన్నతాధికారులు వివరించినట్లు తెలిపారు.



6 లో

## దేశ రక్షణకు కాంగ్రెస్ భావజాలమే మార్గం



3 లో

- మత విద్వేషంతో రాజకీయాలు సమాజానికి నష్టం
- ఉపాధి హామీ పథకాన్ని కనుమరుగు చేసేందుకు బీజేపీ కుట్ర
- జనవరి 26న కాంగ్రెస్ జెండా పండుగ
- ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

## గాడ్సే సపోర్టర్స్ నుంచి నేర్చుకోవాల్సిందేమీ లేదు

- ఆర్‌ఎస్‌ఎస్‌ను కొనియాడిన వ్యాఖ్యలపై దిగ్విజయ్ యూటర్న్

వివరాలు-6లో

### జీఎస్టీ సంస్కరణలు

## విప్లవాత్మక మార్పుకు నాంది

డా. వకుళాభరణం కృష్ణమోహన్ రావుకు వెంకయ్య నాయుడు అభినందన



2 లో

### 'అసెంబ్లీ'కి హాజరుకానున్న

## గులాబి బాస్



- ప్రభుత్వ రెండేళ్ల పాలనపై బీఆర్ఎస్ నేతలతో భేటీ
- పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతలకు నీటి కేటాయింపులు తగ్గించడంపై నిలదీత
- రైతు రుణమాఫీ అమలు, హామీల అమలులో లోపాలపై గట్టిగా ప్రశ్నించే ఛాన్స్
- సీఎం నిర్ణయాలపైనే ప్రధానంగా దృష్టి సారించాలని భావిస్తున్న బీఆర్ఎస్

వివరాలు-2లో

### స్వాతంత్ర్యోద్యమంలో కాంగ్రెస్ పార్టీది

## కీలక పాత్ర

- దేశ అభివృద్ధిలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుంది
- నెహ్రూ,ఇందిరా,రాజీవ్ గాంధీ, యుపిఏ ప్రభుత్వాల సంక్షేమాలే ప్రపంచంలో భారత్ ముందంజ
- మొదటి గ్రామ సభలో మహాత్మా గాంధీ పేరు తొలగించడాన్ని నిరసిస్తూ తీర్మానం చేయాలి
- ఉపాధి హామీ పథకాన్ని దెబ్బతీసేలా చేసిన ఈ బిల్లును వెనక్కి తీసుకోవాలి
- మంత్రి పొన్నం ప్రభాకర్



2 లో

### గ్రామాలను "డిజిటల్ విలేజ్"లుగా

## తీర్చిదిద్దండి



3 లో

- ప్రజాస్వామ్యంలో గ్రామాలు బలంగా ఉంటేనే... రాష్ట్రాలు, దేశం అభివృద్ధి
- ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిలా బాధ్యతతో పని చేయండి
- ఉమ్మడి రంగారెడ్డి జిల్లా సర్పంచుల సన్మానోత్సవంలో మంత్రి శ్రీధర్ బాబు

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## అంతా ఇంతే!




ముహూర్తాలు చుసుకున్నారా సార్ !

### బీసీ సర్పంచ్‌లను బెదిరిస్తే

## ఖబర్దార్

- బీసీలపై కుట్రలు ఫలించలేదు.. సర్పంచ్ ఎన్నికల్లో బీసీలు గెలిచింది 50%
- సర్పంచ్‌లకు రూ.20 వేల గౌరవ వేతనాన్ని ఇవ్వాలి
- బీసీ రిజర్వేషన్లు పెంచిన తరువాతే ఎన్నికలు నిర్వహించాలి
- జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య



2 లో

సర్పంచులకు ఇస్తున్న గౌరవ వేతనాన్ని 6500 నుంచి 20వేల వరకు పెంచాలి..బిసి రిజర్వేషన్స్ 42 శతం పెంచిన తర్వాతే జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికలు నిర్వహించాలి.

### నేటి నుంచే అసెంబ్లీ

## సమావేశాలు



2 లో

- శాసన సభ్యుల భద్రతను కట్టుదిట్టం చేసిన పోలీస్ శాఖ
- సభ్యుల రాక పోకలపైనా భద్రత కల్పించనున్న డీజీపీ బి.శివధర్ రెడ్డి

నేటి నుంచి తెలంగాణ శీతకాల అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి, ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్, పార్టీల పరంగా శాసన సభ్యులు, శాసన మండలి సభ్యులు హాజరు కానున్నారు. దీంతో అసెంబ్లీ పరిసరాలలో పోలీసులు భద్రతను కట్టుదిట్టం చేశారు.

### ప్రభుత్వ విద్యను

## బలోపేతం చేయాలి

- కేరళ తరహాలో అక్షరాస్యతలో తెలంగాణ ముందంజలో ఉండాలి
- లక్షలాది మంది విద్యార్థులను టీచర్లు తీర్చిదిద్దాలి
- ఉపాధ్యాయులందరికీ ఉద్యమాభి వందనాలు
- మనమంతా ప్రభుత్వ విద్యాసంస్థల నుంచి చదువుకొని తిరిగి వచ్చిన వాళ్ళమే
- ప్రజల కోసం జీవించాలనే సిద్ధాంతాన్ని ఎర్రజెండా నుంచే నేర్చుకున్నా
- రాష్ట్ర యుటిఎఫ్ విద్యా సదస్సులో మంత్రి సీతక్క

తెలంగాణ రాష్ట్రం కేరళ తరహాలో అక్షరాస్యతలో ముందంజలో ఉండాలని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జనగామలో నిర్వహించిన రాష్ట్ర విద్యా సదస్సుకు మంత్రి సీతక్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు.



2 లో

# 'అసెంబ్లీ'కి హాజరుకానున్న కేసీఆర్

- ప్రభుత్వ రెండేళ్ల పాలనపై బీఆర్ఎస్ నేతలతో భేటీ
- పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతలకు నీటి కేటాయింపులు తగ్గించడంపై నిలదీత
- రైతు రుణమాఫీ అమలు, హామీల అమలులో లోపాలపై గట్టిగా ప్రశ్నించే ఛాన్స్
- సీఎం నిర్ణయాలపైనే ప్రధానంగా దృష్టి సారించాలని భావిస్తున్న బీఆర్ఎస్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ అసెంబ్లీ శీతాకాల సమావేశాలు నేటి నుంచి ప్రారంభమవుతున్న విషయం తెలిసిందే. ఈ సమావేశాలు జనవరి మొదటి వారం వరకు కొనసాగే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. ఈ సమావేశాలకు రాజకీయంగా మరింత ప్రాధాన్యం ఏర్పడటానికి కారణం బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నేటి నుంచే అసెంబ్లీ సమావేశాలకు హాజరుకానుండటమే. గత కొన్ని సమావేశాలకు ఆరోగ్య కారణాలు, ఇతర కారణాలతో దూరంగా ఉన్న కేసీఆర్ మళ్లీ సభకు రావడం రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఆయనతో పాటు బీఆర్ఎస్ నుంచి కేటీఆర్, హరీష్ రావు వంటి కీలక నేతలు కూడా సమావేశాల్లో పాల్గొననున్నారు. ఈ సమావేశాల్లో కృష్ణా, గోదావరి నదీ జలాల హక్కుల రక్షణ, పాలమూరు – రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి నీటి కేటాయింపులు తగ్గించిన అంశం, కాంగ్రెస్ ప్రభుత్వ రెండేళ్ల పాలనపై సమీక్ష, హామీల అమలులో లోపాలు, రైతు రుణమాఫీ అమలుపై బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గట్టిగా ప్రశ్నించే అవకాశముంది. ఈ నేపథ్యంలో శాసనసభ సమావేశాలు రాజకీయంగా ఉత్కంఠభరితంగా సాగే సూచనలు కనిపిస్తున్నాయి.

**అసెంబ్లీలో సాగు చర్చలపై నిలదీత** : గోదావరి, కృష్ణా జలాలపై హక్కులను పక్కరాష్ట్రానికి ధారాదత్తం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం సాగిస్తున్న అరాచకాలను నిలదీసేందుకు బీఆర్ఎస్ సమాయత్తం అవుతోంది. రెండేండ్లపాటు సమయం ఇచ్చి ఇక తప్పని పరిస్థితుల్లో కేసీఆర్ అసెంబ్లీ ముందుకు వస్తున్నారు. ఇక ఆయన ఏకంగా అసెంబ్లీకి వస్తే తమను చెడుగుడాడుకోవడం ఖాయమన్న ఆందోళన కాంగ్రెస్ నేతల్లో నెలకొన్నదని ఆ పార్టీ వర్గాలే చెప్తున్నాయి. ' త్వరలో అసెంబ్లీ సమావేశాలు నిర్వహిస్తం.. కేసీఆర్.. అసెంబ్లీకి రా' అంటూ బీరాలు పలికి మేకపోతు గాంభీర్యాన్ని చూపిన సీఎం రేవంత్‌రెడ్డి.. 24 గంటలు గడవక ముందే ' తీరా ఆయన వస్తే తట్టుకోవడం కష్టం' అని భావిస్తున్నట్లు పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతున్నట్లు సమాచారం . సీఎం రేవంత్ రెడ్డి సూచనలో భాగంగానే నేటి నుంచి 29 నుంచి అసెంబ్లీ సమావేశాలు నిర్వహిస్తున్నట్టు చెబుతున్నారు. 'గవర్నర్ ప్రసంగించాల్సి వస్తే సభలో చర్చించాల్సిన అంశాలను ప్రసంగంలో చేర్చాల్సి ఉంటుంది. జల విధానంపై చాలెంజ్ చేసినం కాబట్టి ఆ అంశాన్ని చేర్చితే బీఆర్ఎస్‌ను ఎదుర్కోవడం కష్టం.. చేర్చించకపోతే ఆ విధానం గురించి మాట్లాడలేం.. కాబట్టి ఎటు చూసినా ఇబ్బందులే ఉన్నవి కాబట్టి గవర్నర్ ప్రసంగాన్ని తప్పించాలి' అని ఎత్తుగడ వేసినట్టు కాంగ్రెస్ వర్గాలే చెవులు కొరుక్కుంటున్నాయి. కొత్త సంవత్సరంలో సభ పెట్టినా.. బడ్జెట్ సమావేశాలు నిర్వహించినా గవర్నర్ ప్రసంగం తప్పని సరి. రెండేండ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పుకోవడానికి చేసిన గొప్ప పనులు ఏమీ లేవు.. గవర్నర్ ప్రసంగంలో చెప్పుకోడానికి చేసిన పనులు సరిపోవు. అలాంటిది రెండో సారి సభలో చెప్పుకోడానికి ఏదీ లేకపోవడం నామోషీ అని భావిస్తున్న ప్రభుత్వ పెద్దలు ముందుగా కొత్త సంవత్సరంలో ప్రారంభిస్తామన్న అసెంబ్లీ సమావేశాలను ముందుకు జరిపి ఈ నెలలోనే నిర్వహించాలని నిర్ణయించినట్టు అత్యంత విశ్వసనీయంగా తెలిసింది. పాత సంవత్సరంలోనే ఏర్పాటు చేస్తే గవర్నర్ ప్రసంగం అవసరం ఉండదని, ధన్యవాద తీర్మానానికి అవకాశం ఉండదు కాబట్టి బీఆర్ఎస్‌ను మాట్లాడనీయకుండా చేయవచ్చని కుయుక్తులు పన్నినట్టు సమాచారం.

**కేసీఆర్ రాకుండడంతో సీఎం రేవంత్ అప్రమత్తం** : బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మీడియా ముందుకు వచ్చి జల విధానపరమైన అంశాలపై వాడి తగ్గకుండా మాట్లాడి కాంగ్రెస్ తీరును ఎండగట్టిన నేపథ్యంలో సీఎం రేవంత్‌రెడ్డి అప్రమత్తమైనట్టు తెలిసింది. ఇలాంటి పరిస్థితుల్లో అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగం ఉంటే అడ్డంగా బుక్కయితామని మంత్రులతో అన్నట్టు సమాచారం. సోమవారం పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మంత్రులతో సీఎం రేవంత్‌రెడ్డి ఇటీవల సమావేశమయ్యారు. ఈ సందర్భంగా గవర్నర్ ప్రసంగం, మాజీ సీఎం కేసీఆర్ హెచ్చరికలపై సుదీర్ఘంగా చర్చించినట్టు తెలిసింది. గవర్నర్ ప్రసంగంలో కృష్ణా, గోదావరి జలాల అంశాలే ప్రధానంగా ఉంటాయని, ఈ అంశాలు ఉంటే బీఆర్ఎస్‌కు ఆయుధం ఇచ్చినట్టేనని మంత్రులతో సీఎం అన్నట్టు తెలిసింది. 'సమావేశం తొలిరోజే వారు మానసికంగా మన మీద పైచేయి సాధిస్తే.. సమావేశాలు ముగిసేంత వరకు అదే దాడి కొనసాగిస్తరు' అని ఆందోళన వ్యక్తం చేసినట్టు సమాచారం. ఈ భయం నేపథ్యంలో గవర్నర్ ప్రసంగాన్ని తప్పించే అవకాశం ఉందని చెబుతున్నారు. వాస్తవానికి శీతాకాల సమావేశాలను కొత్త ఏడాది జనవరి 2 నుంచి ప్రారంభించి, ఎక్కువ రోజులు కొనసాగించకుండా 3 నుంచి 5 రోజుల్లోనే ముగించాలని రాష్ట్ర ప్రభుత్వం తొలుత భావించింది. కానీ జల హక్కుల కాలరాతపై కేసీఆర్ గళమెత్తడంతో కాంగ్రెస్ నేతల్లో గుబులు మొదలైనట్టు సమాచారం.

**న్యూ ఇయర్ వస్తే గవర్నర్ ప్రసంగం తప్పనిసరి!** : రాజ్యాంగ నియమం ప్రకారం కొత్త సంవత్సరంలో ప్రారంభమయ్యే మొదటి సమావేశాల్లో కచ్చితంగా గవర్నర్ ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించాలి. లేదా బడ్జెట్ సమావేశాల ప్రారంభం రోజునైనా ప్రసంగించాలి. జనవరి 2 నుంచి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభిస్తే.. గవర్నర్ ప్రసంగం ఉండాలి కాబట్టి, ఈ ప్రసంగాన్ని తప్పించడం కోసం సభలను నేడు డిసెంబర్ 29 నుంచే ప్రారంభించాలని నిర్ణయించినట్టు తెలిసింది. డిసెంబర్ 29 నుంచి పాత సంవత్సరంలోనే సమావేశాలు మొదలవుతాయి కాబట్టి, అవే కొత్త సంవత్సరంలో కూడా కొనసాగుతాయి. అప్పుడు ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగం పెట్టాల్సిన అవసరం లేదన్న చర్చ వచ్చినట్టు తెలిసింది. 2025, డిసెంబర్ 29న సమావేశాలు ప్రారంభించి, 2026 జనవరి 1 వరకు వాయిదా వేయాలని, తిరిగి 2 నుంచి పునఃప్రారంభించాలని నిర్ణయించినట్టు సమాచారం. సమావేశాల్లో ఒక రోజు కృష్ణా జలాలు, మరో రోజు గోదావరి జలాల మీద, ఇంకో రోజు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల మీద చర్చ పెట్టాలని నిర్ణయించినట్టు తెలిసింది. సమావేశాల్లో బీఆర్ఎస్ పార్టీ గోదావరి, కృష్ణా జలాల మీదనే చర్చకు పట్టుబడుతుందని, ప్రిపేరై రాకుంటే అభాసుపాలవుతామని మంత్రులతో సీఎం అన్నట్టు సమాచారం. జలవనరుల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వీడియోలు, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ల ద్వారా.. మిగిలిన మంత్రులు సందర్భానికి తగ్గట్టుగా బీఆర్ఎస్‌పై ఎదురు దాడి చేయాలని సూచించినట్టు తెలిసింది.

**జిల్లా ఇన్‌ఛార్జి మంత్రులకు సీఎం ర్యాంకులు** : జీహెచ్ఎంసీ వార్డుల విభజన, ప్రాదేశిక ఎన్నికల నిర్వహణపైనా సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఇటీవల చర్చ జరిగినట్టు తెలిసింది. పంచాయతీ ఎన్నికల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన జిల్లా ఇన్‌చార్జి మంత్రులకు సీఎం ర్యాంకులిచ్చినట్టు సమాచారం. ఈ ర్యాంకుల కేటాయింపులో మంత్రులు జూపల్లి కృష్ణారావు, గడ్డం వివేక్, సీతక్క, పొన్నం ప్రభాకర్ తదితరులు వెనుకబడ్డట్టు తెలిసింది. 42 శాతం బీసీ రిజర్వేషన్లపై పూర్తి స్థాయిలో చర్చించిన తర్వాతే ప్రాదేశిక ఎన్నికలకు వెళ్లాలని నిర్ణయించినట్టు సమాచారం. సర్పంచ్ ఎన్నికల్లో ఆశాజనకమైన ఫలితాలు రాని నేపథ్యంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు ఇప్పట్లో అవసరం లేదని మంత్రులకు సీఎం సూచినట్టు తెలిసింది. ప్రభుత్వపరమైన రిజర్వేషన్ల అమలు సాధ్యం కాదు కాబట్టి, ఈ గ్యాప్‌లో పార్టీపరమైన రిజర్వేషన్లు అనే ప్రతిపాదనను విస్తృత చర్చలోకి తీసుకురావాలని చెప్పినట్టు సమాచారం. రిజర్వేషన్ల అంశాన్ని మరోసారి అసెంబ్లీలో పెట్టి, అన్ని పార్టీల నాయకుల అభిప్రాయాలు తీసుకోవాలని నిర్ణయించినట్టు చెబుతున్నారు.



# స్వాతంత్ర్యోద్యమంలో కాంగ్రెస్ పార్టీది కీలక పాత్ర

- దేశ అభివృద్ధిలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుంది
- నెహ్రూ ,ఇందిరా ,రాజీవ్ గాంధీ, యుపీఏ ప్రభుత్వాల సంక్షేమాలతో ప్రపంచంలో భారత్ ముందంజ
- మొదటి గ్రామ సభలో మహాత్మా గాంధీ పేరు తొలగించడాన్ని నిరసిస్తూ తీర్మానం చేయాలి
- ఆ కాపీని ప్రధాని మోడీకి పంపించాలి.. అధికారులు సహకరించాలి
- ఉపాధి హామీ పథకాన్ని దెబ్బతీసేలా చేసిన ఈ బిల్లును వెనక్కి తీసుకోవాలి
- మంత్రి పొన్నం ప్రభాకర్

తెలంగాణ బ్యూరోప్రతినిధిః కాంగ్రెస్ పార్టీ జాతీయోద్యమంలో స్వాతంత్ర్యాన్ని సాధించడంలో కీలక పాత్ర పోషించి , దేశ అభివృద్ధి లో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుంది అని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. నెహ్రూ ,ఇందిరా గాంధీ,రాజీవ్ గాంధీ, యుపిఎ ప్రభుత్వాలు చేసిన సంక్షేమాలే ప్రపంచంలో భారత్ ముందుంది అని అన్నారు. ఆదివారం గాంధీ భవన్ లో మంత్రులు వివేక్ వెంకట్ స్వామి,అజారుద్దీన్ తో కలిసి మీడియా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. నేడు కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు. 2004 లో సోనియా గాంధీ నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఆనాడు అనేక మంది మేధావులతో సంప్రదించి గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక వ్యవస్థ పెంచడానికి మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకాన్ని తీసుకొచ్చింది. ప్రజలు తిండి లేకుండా పస్తులు ఉండే పరిస్థితి ఉండకుండా ఉపాధి హామీ పథకాన్ని తీసుకొచ్చింది. దీని ద్వారా పనిలేని రోజుల నుండి పని కల్పించి ప్రజల ఆర్థిక వ్యవస్థ రూపు మారింది. 2014 ఎన్నికల ఎజెండా లో బీజేపీ గ్రామీణ ప్రాంతాలకు మాత్రమే కాకుండా పట్టణ ప్రాంతాలకు విస్తరిస్తామని చెప్పింది. దానిని విస్తరించకుండా మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం పూర్తిగా బాధ్యత వహించే ఈ చట్టంలో రాష్ట్రాల పై భారం మోపేలా 60:40 శాతం నిధులు ఉండేలా చేస్తుంది. ఇప్పటికే రాష్ట్రాలపై తీవ్ర ఆర్థిక భారాన్ని మోపింది. మహాత్మా గాంధీ పేరు తొలగించి జీరాంజీ పేరు పెట్టారు మహాత్మా గాంధీ,నెహ్రూ ,ఇందిరా గాంధీ,రాజీవ్ గాంధీ ల పేర్లు చరిత్రలో లేకుండా చేయాలని చేస్తుంది. దానికి నిరసనగా ప్రతి గ్రామంలో గాంధీ ఫోటో లతో ప్రతి ఒక్కరు నిరసనలు తెలపాలి..

అన్ని గ్రామ సభల్లో మొదటి గ్రామ సభలో మహాత్మా గాంధీ పేరు తొలగించడాన్ని నిరసిస్తూ తీర్మానం కాపీని మోదీ కి పంపించాలి..అధికారులు సహకరించాలి. ఉపాధి హామీ పథకాన్ని దెబ్బతీసేలా చేసిన ఈ బిల్లు పై వెనక్కి తీసుకోవాలి అని మంత్రి పొన్నం డిమాండ్ చేశారు.



# బీసీ సర్పంచ్‌లను బెదిరిస్తే ఖబర్దార్

- బీసీలపై కుట్రలు ఫలించలేదు..సర్పంచ్ ఎన్నికల్లో బీసీలు గెలిచింది 50%
- సర్పంచ్‌లకు రూ.20వేల గౌరవ వేతనాన్ని ఇవ్వాలి
- బీసీ రిజర్వేషన్లు పెంచిన తరువాతే ఎన్నికలు నిర్వహించాలి
- జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య

తెలంగాణ బ్యూరోప్రతినిధిః సర్పంచులకు ఇస్తున్న గౌరవ వేతనాన్ని 6500 నుంచి 20వేల వరకు పెంచాలి..బిసి రిజర్వేషన్స్ 42 శతం పెంచిన తర్వాతే జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికలు నిర్వహించాలి

బిసి సర్పంచ్ లను బెదిరిస్తే బీసీ వ్యతిరేకుల్లారా ఖబర్దార్ అని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య హెచ్చరించారు. రిజర్వేషన్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసినప్పటికీ ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో బీసీలు 50 శాతానికి పైగా సర్పంచులు, వార్డు మెంబర్లు గెలిచి తమ సత్తా చాటారని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య అన్నారు. కామా రెడ్డి డిక్లరేషన్ ప్రకారం 42 శాతం బీసీలకు రిజర్వేషన్ ఇచ్చినట్లయితే ఇంకా 10 శాతం సీట్లు గెలుచుకునే వారని అన్నారు. శాతం రిజర్వేషన్ ప్రకటించకుండా హడావుడిగా సర్పంచ్ ఎన్నిక నిర్వహించి ఇందులో కేవలం పదిహేడు శాతం మాత్రమే రిజర్వేషన్లు కల్పించారని దీంతో ప్రజలు తిరగబడి బీసీలకు అత్యధికంగా పట్టం కట్టాలి అన్నారు. కొప్పు వసంత, కొప్పు కృష్ణ, దుద్దు నాగరాజు, సిలివేరు మాధవులు,గవ్వల భరత్ కుమార్, రాజేందర్, రాజ్ కుమార్ బాలయ్య తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వ వైఖరిని ఎండగడుతూ జరిపిన బంద్ వల్ల ప్రజల్లో చైతన్యం పెరిగిందని దాంతోటే ఎన్ని ఎన్నికల్లో సర్పంచులు గెలిచారన్నారు. అగ్రకులాల వారు వివిధ పార్టీల వారు బిసి సర్పంచ్ లను బెదిరిస్తున్నారన్న ఫిర్యాదులు వస్తున్నాయని ఖబర్దార్ బీసీ వ్యతిరేకుల్లారా ఖబర్దార్ అని ఆర్ కృష్ణయ్య హెచ్చరించారు. బిసి సర్పంచ్ లకు బిసి సంక్షేమ సంఘం అండగా ఉంటుందన్నారు. 40 సంవత్సరాల క్రితం ఒక్క బీసీ సర్పంచి లేరని ఈరోజు 50 శాతం మంది బీసీలు గెలిచారంటే అది బీసీల్లో వచ్చిన చైతన్యానికి నిదర్శనం అన్నారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తన వైఖరి మార్చుకోవాలని కృష్ణయ్య హెచ్చరించారు. జడ్పిటిసి, ఎంపిటిసి 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతనే జరపాలని కృష్ణయ్య డిమాండ్ చేశారు. కోర్టులో వీటికి సంబంధించి కోర్టులో కేసు బలంగా ఉందని బీసీల వైపే న్యాయం గెలుస్తుంది అన్నారు. జీవో నెంబర్ 9 రాజ్యాంగబద్ధంగా ఉందన్నారు అసెంబ్లీ లో చట్టం చేశారని జనాభా లెక్కలు చేసి బీసీల జనాభాను 50% గా చేశారన్నారు. సమాజంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా కోర్టులో వైఖరి కూడా మార్చుకుంటున్నాయని అన్నారు. కోర్టు తీర్పు వ్యర్తిరికంగా వస్తే రాష్ట్రం అగ్గి కుండంగా మారుతుందని కృష్ణయ్య హెచ్చరించారు. వచ్చే నెల జూన్ నుండి దేశ వ్యాప్తంగా బీసీల జనగణన జరగబోతున్నట్లు కృష్ణయ్య పేర్కొన్నారు. దేశాన్ని బీసీలకు అప్పగించిన ఘనత మోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వానిదబ్బారు. మోడీ హయాంలోనే చట్టసభల్లో రిజిస్ట్రేషన్లు వస్తాయన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. కోర్ట్ తీర్పు వచ్చేవరకు జడ్పిటిసి ఎంపీటీసీ ఎన్నికలకు వెళ్ళకూడదని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. గత నెల నిర్వహించిన బీసీ రిజర్వేషన్ల విషయంలో గత నెల నిర్వహించిన రాష్ట్ర బంద్ పీసుఫుల్ గా జరిగిందని, భవిష్యత్తులో బీసీల రిజర్వేషన్ విషయంలో బంద్ నిర్వహించే నిర్వహిస్తే అవి చాలా సీరియస్ గా ఉంటాయని కృష్ణయ్య హెచ్చరించారు. ప్రతి చోట.

ప్రతి విషయంలో కూడా బీసీలకు అన్యాయం జరిగిందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి బీసీల వైఖరి విషయంలో తన వైఖరిని మార్చుకోవాలని అన్నారు. రిజర్వేషన్ విషయంలో కోర్టులో మంచి అడ్వకేట్లను నిర్మించి వాదించాల్సిన అవసరం రాష్ట్ర ప్రభుత్వం పై ఉందన్నారు. సర్పంచులకు ఇస్తున్న గౌరవ వేతనాన్ని 6500 నుంచి 20వేల వరకు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు బీసీలకు ఎక్కడ అన్యాయం జరగబోదని కోర్టులు ఎందుకు కొట్టివేస్తాయని కృష్ణయ్య ప్రశ్నించారు. అనంతరం తెలంగాణ యువజన సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు ఎర్రోళ్ల రాఘవేందర్ మాట్లాడుతూ సర్పంచ్లతోపాటు వార్డు మెంబర్లకు కూడా గౌరవితనం పెంచాలని కోరారు ఈ సమావేశంలో కర్తాల్ నియోజకవర్గానికి చెందిన 15 మంది బిసి వార్డు సభ్యులను కృష్ణయ్య సన్మానించారు.

# జీఎస్టీ సంస్కరణలు విప్లవాత్మక మార్పుకు నాంది

డా. వకుళాభరణం కృష్ణమోహన్ రావుకు వెంకయ్య నాయుడి అభినందన



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ చైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్ రావు రచించిన జీఎస్టీపై గ్రంథాన్ని హైదరాబాద్‌లోని మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు నివాసంలో మర్యాదపూర్వకంగా అందజేశారు. ఈ సందర్భంగా డా. వకుళాభరణం కృష్ణమోహన్ రావును ఆయన అభినందించారు. జీఎస్టీ సంస్కరణలు దేశ ఆర్థిక వ్యవస్థలో మౌలికమైన, విప్లవాత్మక మార్పులకు నాంది పలికినవని వెంకయ్య నాయుడు అభిప్రాయపడ్డారు. సామాజిక న్యాయం, ఆర్థిక సమానత్వం, అభివృద్ధి అనే అంశాలను ఒకే తాటిపైకి తీసుకొచ్చి జీఎస్టీ సంస్కరణలను విశ్లేషించిన తీరు ఈ గ్రంథానికి ప్రత్యేకతగా నిలిచిందని పేర్కొన్నారు. పన్నుల వ్యవస్థలో ఏకీకరణ ద్వారా దేశవ్యాప్తంగా ఒకే మార్కెట్ ఏర్పడిన విధానం, పారదర్శకత పెరగడం, పన్ను చెల్లింపుదారులకు సౌలభ్యం కలగడం వంటి అంశాలను ఈ గ్రంథం స్పష్టంగా ప్రతిపాదించిందని తెలిపారు. కేంద్రం–రాష్ట్రాల మధ్య ఆర్థిక సమన్వయం బలోపేతం కావడంలో జీఎస్టీ పాత్రను కూడా ఈ రచన సమగ్రంగా వివరించిందని అభిప్రాయపడ్డారు. ఆర్థిక సంస్కరణలను కేవలం గణాంకాల పరంగా కాకుండా, ప్రజల జీవితాలతో అనుసంధానిస్తూ సామాజిక కోణంలో విశ్లేషించిన తీరు ప్రశంసనీయమని పేర్కొన్నారు. విద్యార్థులు, పరిశోధకులు, విధాన నిర్ణేతలు మాత్రమే కాకుండా, సాధారణ ప్రజలకు కూడా జీఎస్టీపై అవగాహన పెంపొందించడంలో ఈ గ్రంథం ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఈ గ్రంథాన్ని ఇటీవల న్యూఢిల్లీలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆవిష్కరించిన విషయం తెలిసిందే. ఆవిష్కరణ అనంతరం ఈ రచనకు లభించిన స్పందన జీఎస్టీ అంశంపై సమాజంలో ఉన్న ఆసక్తిని ప్రతిబింబిస్తోందని అభిప్రాయపడ్డారు. డా. వకుళాభరణం కృష్ణమోహన్ రావు మాట్లాడుతూ, జీఎస్టీ సంస్కరణల ఉద్దేశ్యం, అమలు విధానం, ప్రజలపై వాటి ప్రభావాన్ని సుస్పష్టంగా ప్రజల ముందుకు తీసుకెళ్లాలనే లక్ష్యంతో ఈ గ్రంథాన్ని రచించినట్లు తెలిపారు.

# నేటి నుంచే అసెంబ్లీ సమావేశాలు

- శాసన సభ్యుల భద్రతను కట్టుదిట్టం చేసిన పోలీస్ శాఖ
- సభ్యుల రాక పోకలపైనా భద్రత కల్పించనున్న డీజీపీ బి.శివధర్ రెడ్డి





తెలంగాణ బ్యూరో ప్రతినిధి : నేటి నుంచి తెలంగాణ శీతకాల అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి, ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్, పార్టీల పరంగా శాసన సభ్యులు, శాసన మండలి సభ్యులు హాజరు కానున్నారు. దీంతో అసెంబ్లీ పరిసరాలలో పోలీసులు భద్రతను కట్టుదిట్టం చేశారు. ప్రధానంగా తెలంగాణ అసెంబ్లీ శీతాకాల సమావేశాలు నేపథ్యంలో పోలీస్ శాఖ మూడంచెల భద్రతను ఏర్పాటు చేసింది. అసెంబ్లీ పరిసరాల్లో పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టింది. నిరసనలు, రాస్తారోకోలు, ధర్నాలకు అనుమతి లేదని పోలీసు శాఖ పేర్కొంది. ఈ క్రమంలో అసెంబ్లీ పరిసర ప్రాంతాలలో ట్రాఫిక్ ఆంక్షలు విధించింది. అసెంబ్లీ భద్రత విధుల్లో ముగ్గురు డీసీపీలు, 7 గురు ఏసీపీలు, 18 మంది సీఐలు, 25 మంది ఏఎస్సైలు, 220 మంది కానిస్టేబుళ్లను ఏర్పాటు చేసింది. కమాండ్ కంట్రోల్ నుంచి అనుక్షణం పర్యవేక్షణ జరుగుతుంది.

సభ్యుల శాంతి భద్రతపై ఫోకస్...

సభ్యుల శాంతిభద్రతల పరిరక్షణ, బందోబస్తు, ప్రముఖుల భద్రత, అసెంబ్లీ ముందు, వెలుపల విపక్షాల నిరసనలపై దృష్టి సారించారు. అత్యవసర పరిస్థితుల్లో సభ్యులకు సహాయం చేయాల్సి రావడం వంటి వాటిపై దృష్టి సారించారు. అసెంబ్లీ భద్రతలో సివిల్, ఆర్మ్డ్ రిజర్వ్ ,తెలంగాణ స్టేట్ స్పెషల్ పోలీస్ సిబ్బంది. హాజరవుతున్నారు. వీరు శాసనసభ సమావేశాలు జరిగేటప్పుడు సాధారణ రోజుల్లో కంటే కూడా మరింత భద్రత కల్పిస్తారు.

పోలీసుల ప్రధాన విధులు ఇలా...

బందోబస్తు విషయంలో ముఖ్యంగా అసెంబ్లీ పరిసరాల్లో, సమావేశాల సమయంలో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేయడం, శాంతిభద్రతల పరిరక్షణ ద్వారా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడటం, విపక్ష పార్టీలు చేపట్టే నిరసనలపై అప్రమత్తంగా ఉండనున్నారు. సీఎం రేవంత్, విపక్ష నేత కేసీఆర్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కు ప్రత్యేక భద్రత కల్పిస్తారు. అంతే కాకుండా మంత్రులు, ఎమ్మెల్యేలు మరియు ఇతర ముఖ్యమైన వ్యక్తులకు భద్రత కల్పించడం కీలకం కానుంది. అసెంబ్లీ సమయాల్లో ఎక్కడైనా అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటే .. అత్యవసరంగా స్పందించేందుకు డిజీపీ ఏర్పాట్లు చేయనున్నారు. ఈ విధంగా తెలంగాణ అసెంబ్లీ వద్ద పోలీసుల పాత్ర శాంతి భద్రతల పరిరక్షణపై సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే డీజీపీకి ఆదేశాలు జారీ చేశారు. ఎంఎల్ఏలు, ఎంఎల్సీ తదితర ప్రజా ప్రతినిధులకు రక్షణ కల్పించడం, మరియు చట్టాన్ని అమలు చేయడం, నిరసనపై దృష్టి సారించాలని ఆదేశించారు.





# ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలి

- కేరళ తరహాలో అక్షరాస్యతలో తెలంగాణ ముందంజలో ఉండాలి
- లక్షలాది మంది విద్యార్థులను టీచర్లు తీర్చిదిద్దాలి
- ఉపాధ్యాయులందరికీ ఉద్యమాభివందనాలు
- మనమంతా ప్రభుత్వ విద్యాసంస్థల నుంచి చదువుకొని తిరిగి వచ్చిన వాళ్ళమే
- నేను ములుగు గర్ల్స్ హాస్టల్‌లో ఉండి చదువుకున్న ఉద్యమంలో సమాజ జ్ఞానాన్ని, శ్రమను గౌరవించడం..
- ప్రజల కోసం జీవించాలనే సిద్ధాంతాన్ని ఎర్రజెండా నుంచే నేర్చుకున్నా
- రాష్ట్ర యుటిఎఫ్ విద్యా సదస్సులో మంత్రి సీతక్క



తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణ రాష్ట్రం కేరళ తరహాలో అక్షరాస్యతలో ముందంజలో ఉండాలని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జనగామలో నిర్వహించిన రాష్ట్ర విద్యా సదస్సుకు మంత్రి సీతక్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, ఎన్జీవోస్ సంఘం అధ్యక్షులు మారం జగదీష్ పాల్గొనగా, వేలాది మంది ఉపాధ్యాయులు హాజరై సదస్సును విజయవంతం చేశారు. మంత్రి సీతక్కకు ఉపాధ్యాయులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ఉపాధ్యాయులందరికీ నా ఉద్యమాభివందనాలు. మనమంతా ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుకుని తిరిగి సమాజానికి సేవ చేస్తున్నవాళ్లమే. నేను కూడా ములుగు గర్ల్స్ హాస్టల్‌లో చదువుకున్న వ్యక్తినే. ఉద్యమాల ద్వారా సమాజ జ్ఞానం, శ్రమ గౌరవం, ప్రజల కోసం జీవించాలనే సిద్ధాంతాన్ని నేర్చుకున్నాను. ప్రభుత్వ టీచర్ల కృషి వల్లే ఈ స్థాయికి చేరుకున్నాను" అని అన్నారు. ప్రభుత్వ విద్య బలోపేతంలో టిఎస్ యుటిఎఫ్ పాత్ర అభినందనీయమని పేర్కొంటూ, ప్రైవేట్ విద్యాసంస్థలకు తీసిపోని విధంగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదేనని అన్నారు. "దేశ భవిష్యత్తు తరగతి గదుల్లోనే ఉంది. లక్షలాది మంది విద్యార్థుల జీవితాలను మలిచే శక్తి టీచర్ల చేతుల్లోనే ఉంది" అని స్పష్టం చేశారు. కేరళ తరహాలో అక్షరాస్యతలో తెలంగాణను ముందంజలో నిలిపేలా అందరం కలిసి కృషి చేద్దామని పిలుపునిచ్చారు. విద్యతోనే విముక్తి సాధ్యమని, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాజ్యాంగం కల్పించిన అవకాశాల వల్లనే తాను ఈ స్థాయికి చేరుకోగలిగానని గుర్తు చేశారు. "70 ఏళ్లలో కోయ జాతికి మంత్రి పదవి రాకపోయినా, ఈరోజు నాకు ఆ అవకాశం దక్కింది. నా చదువు, చిత్తశుద్ధి, ప్రజాసేవే నన్ను ఇక్కడికి తీసుకొచ్చాయి" అని తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యలపై స్పందిస్తూ, సీఎం రేవంత్ రెడ్డి ఉపాధ్యాయ భర్తీలతో పని భారం తగ్గించారని, పెండింగ్ ప్రమోషన్లు, బదిలీలను పరిష్కరించారని తెలిపారు. పీఆర్సీ, పెండింగ్ బకాయిలు, కారుణ్య నియామకాలు, పాఠశాల సమయ సవరణ, రిటైర్మెంట్ బెనిఫిట్స్ వంటి అంశాలను సీఎం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వ విధానాలను విమర్శిస్తూ, దేశవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు మూతపడుతున్నాయని, ఉపాధి హామీ చట్టాన్ని బలహీనపరుస్తున్నారని ఆరోపించారు. ఉపాధిని హక్కుగా కాక భిక్షలా భావిస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా ప్రజలను చైతన్యం చేయాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. టీచర్లే సమాజ మార్గదర్శకులు. హక్కుల కోసం పోరాడుతూనే, ప్రభుత్వ విద్య బలోపేతం కోసం మీరు చేస్తున్న కృషి న్యాయమైనది. ప్రభుత్వ ఉపాధ్యాయులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది" అని మంత్రి సీతక్క స్పష్టం చేశారు.

# హైదరాబాద్ ప్రజల దాహార్తి తీర్చిన పీజేఆర్

- కృష్ణ, గోదావరి జలాలు తరలించడంలో ఆయన కృషి ఎనలేనిది
- పీజేఆర్‌కు మంత్రి పొన్నం నివాళి

తెలంగాణ బ్యూరోప్రతినిధిః ఖైరతాబాద్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు , ప్రజానేత పి.జనార్ధన్ రెడ్డి 18 వ వర్ధంతి సందర్భంగా పీజేఆర్ విగ్రహానికి అర్పించిన పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకట్ స్వామి, అజారుద్దీన్ , కార్పొరేటర్ విజయ రెడ్డి, ఇతర ముఖ్య నేతలు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. పీజేఆర్ 18 వ వర్ధంతి సందర్భంగా వ ఘన నివాళులు అర్పిస్తున్న. హైదరాబాద్ ప్రజల దాహార్తిని తీర్చుతూ కృష్ణ , గోదావరి జలాలు తరలించడంలో పీజేఆర్ కృషి ఎనలేనిది, హైదరాబాద్ ఇంచార్జి మంత్రి గా సమీక్షా సమావేశాల్లో , జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఆయన చేసిన సేవలు ,హైదరాబాద్ తాగునీటికి ఆయన పాత్ర ను గుర్తు చేసుకుంటాం. పోతిరెడ్డి పాడు దోపిడిని తెలంగాణ ఉద్యమకారుడిగా వ్యతిరేకించారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా కార్మిక నాయకుడిగా ఎనలేని సేవ చేశారు. నగరంలో గుడిసెలను ఏర్పాటు చేయడంలో కాకా గుడిసెల వెంకట్ స్వామి కృషి చేస్తే అనేక బస్తీలు ఏర్పాటు చేయడంలో పీజేఆర్ పాత్ర మరువలేనిది.

## హైదరాబాద్ సెంట్రల్ జిల్లా డీసీసీ అధ్యక్షుడిగా మోత రోహిత్ ప్రమాణ స్వీకారం

ఘనంగా సన్మానించిన మంత్రి వాకిటి శ్రీహరి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : హైదరాబాద్ సెంట్రల్ జిల్లా డీసీసీ అధ్యక్షుడి గా మోత రోహిత్ ఆదివారం నాడు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి పాల్గొని మంత్రి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సామాన్య కార్యకర్త ను అందలం ఎక్కిస్తుందని.. దానికి నేనే ఉదాహరణ అని అన్నారు. వీ. హెచ్ హనుమంత రావు, అనిల్ కుమార్ యాదవ్, బల్మూరి వెంకట్, శివసేనా రెడ్డి లాంటి వారందరు చిన్న కార్యకర్త స్థాయి నుండి వచ్చిన వారేనని గుర్తు చేశారు..యూత్ కాంగ్రెస్, ఎన్. ఎస్.యు.ఐ లు రెండూ జోడెద్దుల్లాగా పని చేయాలన్నారు. హైదరాబాద్ జంట నగరాల్లో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం కావడానికి మోత రోహిత్ కృషి చేయాలన్నారు మంత్రి వాకిటి శ్రీహరి. కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో, మొన్న జరిగిన పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కి అద్భుత ఫలితాలోచ్చాయాన్నారు. దీంట్లో ప్రతీ కాంగ్రెస్ కార్యకర్త కృషి ఉందని తెలిపారు. అదేవిధంగా గతంలో చంద్రబాబు హయాం లో రెండు సార్లు, వైస్ రాజశేఖర్ రెడ్డి టైం లో రెండుసార్లు, అభివృద్ధి ఏమీ చేయకపోయినా మాయ మాటలు చెప్పిన కెసిఆర్ కు రెండుసార్లు ప్రభుత్వం ఏర్పాటు చేసే అవకాశం ఈ రాష్ట్ర ప్రజలు ఇచ్చారని మళ్లీ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అవకాశం ఇస్తారన్నారు. అవకాశం వచ్చినప్పుడు ప్రతి కార్యకర్తకి పదవులు దానంతట అవే వస్తాయి అన్నారు.

బడుగు, బలహీన వర్గాల గురించి ఆలోచించే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్నఅభివృద్ధి సంక్షేమ పథకాలను అందరికి తెలిసేలా ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలన్నారు.

నూతనంగా ఎన్నికైన డిసిసి ప్రెసిడెంట్ రోహిత్ అందరినీ కలుపుకొని ముందుకు వెళ్లాలని, ప్రతి కార్యకర్త సమస్య విని వాటిని పరిష్కరించే దిశగా కృషి చేయాలని హితబోధ చేశారు. నీ వెనక మేముంటామని భరోసానిచ్చారు. డిసిసి ప్రెసిడెంట్ గా ఎన్నికైన మోత రోహిత్ కి శుభాకాంక్షలు తెలిపి, ఈ అవకాశం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మోత రోహిత్ ని శాలువాతో మంత్రి వాకిటి శ్రీహరి సత్కరించారు.




## జాతీయ ఉపాధి హామీ పథకం పేరును మార్చవద్దు

● ఆ నిర్ణయాన్నికేంద్రం వెంటనే వెనక్కి తీసుకోవాలి ● మహాత్మా గాంధీ పేరుపై ద్వేషభావంతో వ్యవహరిస్తోన్న కేంద్రం ● బలహీన వర్గాలకు లబ్ధి చేకూర్చే సంక్షేమ పథకాలపట్ల అసహనం తగదు ● కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో మంత్రి వివేక్ వెంకటస్వామి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గాంధీ భవన్‌లో ఘనంగా జరిగాయి. అనంతరం గాంధీభవన్‌లో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో తెలంగాణ కార్మిక, ఉపాధి మరియు గనుల శాఖ మంత్రి డా. జీ. వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును మార్చే కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ పేరుపై ద్వేషభావంతో వ్యవహరిస్తోందని, ముఖ్యంగా బలహీన వర్గాలకు లబ్ధి చేకూర్చే సంక్షేమ పథకాల పట్ల అసహనం చూపుతోందని మంత్రి ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకం ద్వారా ప్రధానంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల ప్రజలకు ఉపాధి భరోసా లభిస్తున్నదని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని పేర్కొన్న మంత్రి, పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు జనవరి 5వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు నిర్వహించనున్నట్లు ప్రకటించారు. కొత్త బిల్లుతో పథక వ్యయంలో సుమారు 40 శాతం భారాన్ని రాష్ట్రాలపై మోపుతూ, రాష్ట్రాలకు రావాల్సిన పన్నుల బకాయిలను సకాలంలో విడుదల చేయడంలో కేంద్రం విఫలమవుతోందని విమర్శించారు. ఈ విధానాల వల్ల రాష్ట్రాలు తీవ్రమైన ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయని అన్నారు.
ఇంకా, రాష్ట్రాల అప్పులపై ఎఫ్‌ఆర్‌బీఎం పరిమితులు విధించడం ద్వారా రాష్ట్రాల ఆర్థిక స్వేచ్ఛను కట్టడి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో ఎంఎన్‌ఆర్‌ఈజీఎస్ లబ్ధిదారులకు పథక ప్రయోజనాలు కొనసాగించడం కష్టతరమవుతుందని మంత్రి హెచ్చరించారు.
ఘనంగా కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ వేడుకలు
భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని గాంధీ భవన్‌లో ఘనంగా నిర్వహించిన వేడుకల్లో తెలంగాణ కార్మిక ఉపాధికల్పన , మరియు గనుల శాఖ మంత్రి డా. జీ. వివేక్ వెంకటస్వామి , మంత్రి అజారుద్దీన్, టీ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ జెండాను తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (పీసీసీ) అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మంత్రి మహ్మద్ అజారుద్దీన్ , పొన్నం ప్రభాకర్ తో పాటు పలువురు సీనియర్ కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ ప్రజాస్వామ్యం, సమానత్వం, సామాజిక న్యాయం అనే విలువలతో 141 సంవత్సరాలుగా దేశానికి సేవలందిస్తున్న పార్టీ కాంగ్రెస్ అని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతుందని స్పష్టం చేశారు.

## తెలంగాణకు ప్రధాని చేసిన సేవలతో బీజేపీ ట్వీట్

హరీష్ రావును విమర్శించిన బీజేపీ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణకు గత పన్నెండు సంవత్సరాలుగా ప్రధాని నరేంద్ర మోడీ ఏమీ చేయలేదని వ్యాఖ్యానించిన వారి మాటలను తిప్పికొట్టాలని తెలంగాణ బీజేపీ తీవ్రంగా స్పందించింది. ఈ మేరకు బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు ఇటీవల గెలిచిన సర్పంచ్‌లతో నిర్వహించిన సమావేశానికి సంబంధించిన వీడియోను ఎక్స్ (ట్విట్టర్) వేదికగా బీజేపీ ఆదివారం నాడు పోస్ట్ చేసింది. ఆ వీడియోలో హరీశ్‌రావు మాట్లాడుతూ, 'నేను మా సర్పంచ్‌లను కోరేది ఒక్కటే.. మీరు ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదు. 15వ ఆర్థిక సంఘం నిధుల్లో 85 శాతం ఢిల్లీ నుంచి నేరుగా మీ ఖాతాల్లో జమ అవుతాయి. ఈ డబ్బులను సీఎం రేవంత్ రెడ్డి గానీ, మంత్రులు గానీ ఆపలేరు. ఢిల్లీ నుంచి గల్లీకి డైరెక్ట్‌గా సర్పంచ్‌ల ఖాతాల్లోకి డబ్బులు వస్తాయి' అని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలను ఆధారంగా చేసుకుని తెలంగాణ బీజేపీ ట్వీట్ చేస్తూ.. 'పన్నెండు ఏండ్ల నుంచి ప్రధాని నరేంద్ర మోడీ తెలంగాణకు చేసింది ఏమి లేదు అని అన్న వారి పన్లు రాలగొట్టండి, అధికారం పోయినంక, అంధకారం నుంచి బయటికి వచ్చి తన్నీరు హరీశ్‌రావు అనిన ఈ మాట ఇన్నేండ్ల నుంచి తప్పు అన్న వాడిని, ఇక ముందు అనేవాడిని పట్టుకుని తన్నుర్రి, గ్రామీణాభివృద్ధికి గరిష్ట శాతం నిధులు కేంద్ర ప్రభుత్వమే కల్పించింది అని పదే పదే బీజేపీ నాయకులు చెప్పినా.. బీజేపీపై తప్పుడు ప్రచారం చేసి ప్రజలను మభ్య పెట్టిన కాంగ్రెస్– బీఆర్ఎస్ నాయకులకు ఆ ప్రజలే బుద్ధి చెప్తారు.' అని ట్వీట్‌లో బీజేపీ పేర్కొంది.

## ఎన్డీఏ ప్రభుత్వంలో గణనీయమైన అభివృద్ధి

● ఆపరేషన్ సింధూర్ భారతీయుల గౌరవాన్ని పెంచింది ● మహాకుంభ మేళాకు కోట్లాది మంది తరలివచ్చారు ● వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ ● మన్ కీ బాత్ కార్యక్రమం క్షుణ్ణంగా వీక్షించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచందర్ రావు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: మోడీ నాయకత్వంలో ఎన్డీఏ ప్రభుత్వం దేశాన్ని ఎంతగానో అభివృద్ధి చేస్తుందని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచందర్ రావు అన్నారు. భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు ఆదివారం హైదరాబాద్‌లోని రాష్ట్ర పార్టీ కార్యాలయంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 'మన్ కీ బాత్' 129వ ఎపిసోడ్‌ను సామూహికంగా వీక్షించి వినే కార్యక్రమంలో పాల్గొన్నారు. మన్ కీ బాత్ లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ క్షుణ్ణంగా విన్నారు. 2025 సంవత్సరం అన్ని రంగాల్లో భారత్ గణనీయమైన ప్రగతిని సాధించిన సంవత్సరంగా నిలిచిందని ప్రధాని తెలిపారు. దేశ భవిష్యత్తుకు యువతే ప్రధాన బలమని, యువశక్తితోనే వికసిత్ భారత్ లక్ష్యం సాధ్యమని పేర్కొన్నారు.'ఆపరేషన్ సిందూర్' ప్రతి భారతీయుడికి గర్వకారణంగా నిలిచిందని, నేటి భారత్ భద్రత విషయంలో ఎలాంటి రాజీ పడబోదని ప్రపంచానికి స్పష్టమైన సంకేతాన్ని ఇచ్చిందని అన్నారు. మహా కుంభమేళాకు కోట్లాదిమంది తరలివచ్చారని, ఆ సంఖ్యను చూసి ప్రపంచం ఆశ్చర్యపోయిందని ప్రధాని తెలిపారు. దేశ ప్రజలు స్వదేశీ ఉత్పత్తుల పట్ల గొప్ప ఉత్సాహాన్ని చూపిస్తున్నారని, అంతరిక్ష రంగంలో శుభాంశు శుక్లా సాధించిన విజయాలతో దేశకీర్తి మరింత పెరిగిందని కొనియాడారు. స్టార్టప్‌లు, వ్యవసాయం, ఫిట్‌నెస్ వంటి రంగాల్లో యువత వినూత్న ఆవిష్కరణలతో ముందుకు వస్తోందని, ప్రపంచవ్యాప్తంగా వస్తున్న సరికొత్త టెక్నాలజీ, ఆవిష్కరణలను అందిపుచ్చుకోవాలని సూచించారు. క్రీడల్లో కూడా ఈ ఏడాది భారత్ గణనీయమైన విజయాలు సాధించిందని తెలిపారు. నూతన సంకల్పాలు, స్పష్టమైన లక్ష్యాలతో 2026లోకి అడుగుపెడుతున్నట్లు ప్రధాని పేర్కొన్నారు. 2026 జనవరి 12న వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ రెండో ఎడిషన్ జరగనున్నదని ప్రధాని తెలిపారు. యువత తమ ఆలోచనలు, అభిప్రాయాలను ఎలా పంచుకోవాలో సూచించేందుకు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామని, ఇందులో ప్రధాన మంత్రి స్వయంగా పాల్గొననున్నట్లు వివరించారు.

# దేశ రక్షణకు కాంగ్రెస్ భావజాలమే మార్గం

● మత విద్వేషంతో రాజకీయాలు సమాజానికి నష్టం ● ఉపాధి హామీ పథకాన్ని కనుమరుగు చేసేందుకు బీజేపీ కుట్ర ● జనవరి 26న కాంగ్రెస్ జెండా పండుగ ● ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : దేశ రక్షణకు కాంగ్రెస్ భావజాలం ఒక్కటే మార్గం, కాంగ్రెస్ భావజాలం బతికి ఉంటేనే దేశ రక్షణ సాధ్యమవుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. అఖిల భారత కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఆయన ఆదివారం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ దేశ సంపద, వనరులు దోపిడీకి గురవుతుంటే స్వాతంత్రం తీసుకువచ్చి ప్రజలు స్వేచ్ఛగా బతికేందుకు రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యానికి ఎదురొడ్డి నిలిచిన కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించిన చారిత్రాత్మకమైన రోజు డిసెంబర్ 28 అని డిప్యూటీ సీఎం వివరించారు.
ఈ దేశంలో కొన్ని శతాబ్దాలుగా మతాలు, కులాలు ఎలాంటి భేదం లేకుండా కలిసి జీవనం సాగిస్తున్నాయి కొందరు రాజకీయ లబ్ధి కోసం కులాలు మతాల మధ్య విభేదాలు సృష్టిస్తున్నారు, విభేదాలు సృష్టించి రాజకీయ లబ్ధి పొందవచ్చు కానీ అది సమాజానికి తీరని నష్టం చేకూరుస్తుందని డిప్యూటీ సీఎం ఆవేదన వ్యక్తం చేశారు.
మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకానికి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తూట్లు పొడిచి, పేదలకు తీవ్ర అన్యాయం చేస్తుందని ఇది సరైన విధానం కాదని హెచ్చరించారు. ఈ దేశ సంపద, వనరులు కార్పొరేట్ వ్యవస్థలకు వ్యక్తులకు పంచడానికి కాదని అన్నారు. గొప్ప ఆశయంతో ఉపాధి హామీ పథకానికి లక్ష కోట్ల బడ్జెట్ ను కాంగ్రెస్ ప్రభుత్వంలో కేటాయిస్తే ఆ పథకాన్ని కనుమరుగు చేసే కుట్ర జరుగుతుంది అన్నారు. దేశానికి స్వాతంత్రం తెచ్చిన మహాత్మా గాంధీని ప్రపంచమంతా జాతిపితగా కొలుస్తుంటే స్వాతంత్రం వచ్చి ఆరు నెలలు తిరగకముందే ఆర్ఎస్ఎస్ భావజాలం కలిగిన వ్యక్తులు ఆయనను భౌతికంగా నిర్మూలించారు కానీ ఆయన ఆలోచనను నిర్మూలించలేరని డిప్యూటీ సీఎం అన్నారు. ఉపాధి హామీ పథకం నుంచి మహాత్మా గాంధీ పేరును తొలగించడం, ఈ పథకాన్ని నిర్మూలించేందుకు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కుట్రను ఎండగట్టేందుకు ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, దేశ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, సోనియా గాంధీ ఇచ్చిన పిలుపుమేరకు పేదల కోసం కాంగ్రెస్ పార్టీ గ్రామ గ్రామాన పోరాటం ఉధృతం చేస్తుందని డిప్యూటీ సీఎం వివరించారు.
ఈ దేశానికి, రాష్ట్రానికి సమాజంలోని అన్ని వర్గాలకు కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వాలు ఇటువంటి కార్యక్రమాలు చేశాయో వివరించేందుకు జనవరి 26న రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున కాంగ్రెస్ జెండా పండుగ నిర్వహించాలని డిప్యూటీ సీఎం కాంగ్రెస్ కార్యకర్తలకు, నాయకులకు పిలుపునిచ్చారు. ఆరోజు ప్రతి ఇంటిపైన కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి, కాంగ్రెస్ పార్టీ భావజాలాన్ని వివరిస్తూ కరపత్రాలు పంచాలని, కండువాలు ధరించాలని డిప్యూటీ సీఎం తెలిపారు.
అత్యంత ప్రజాస్వామ్య పునాదులపై, ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ భారతదేశము ఎదగడానికి కారణమైన అఖిలభారత కాంగ్రెస్ పార్టీ పుట్టినరోజు ఈరోజు అని తెలిపారు. ఆనాటి నుంచి ఈరోజు వరకు పరిపాలనే కాకుండా సామాజిక మార్పునకు కూడా కాంగ్రెస్ పార్టీ పునాదులు వేసింది, అసమానతలు తొలగించి లౌకికవాదం, మహిళా సాధికరత, అంటరానితనం నిర్మూలన, ప్రతి పౌరునికి ఓటు హక్కు, తన ప్రభుత్వాన్ని తనే ఎన్నుకునే అవకాశాలను కల్పించింది కాంగ్రెస్ పార్టీ అలాంటి గొప్ప పార్టీ పుట్టినరోజు ఈరోజు అని డిప్యూటీ సీఎం వివరించారు. దేశం స్వాతంత్రం సాధించిన సమయంలో ఆహారం దొరకక ఇబ్బందులు పడుతున్న పరిస్థితి కనీసం గుండుసూది కూడా ఉత్పత్తి చేయలేని పరిస్థితి ఆ పరిస్థితి నుంచి బయటికి వచ్చి హరిత విప్లవం, శ్వేత విప్లవం ద్వారా పంచవర్ష ప్రణాళికలతో దేశానికి కాదు ప్రపంచానికి ఆహార ధాన్యాలు సరఫరా చేసే పరిస్థితి ఈరోజు వచ్చింది అంటే అది కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమైందని డిప్యూటీ సి ఎం అన్నారు. పేదవాడు ఆత్మగౌరవంతో బతికేందుకు 20 సూత్రాల కార్యక్రమం, జమిందార్లు, జాకిర్దారులు, పెత్తందార్ల చేతుల్లో భూములు పెట్టుకుని పేదలకు నరకయాతన చూపిస్తుంటే భూ సంస్కరణల ద్వారా లక్షలాది ఎకరాలను పేదలకు పంచిన ఘనత కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమైందని అన్నారు.
పెట్టుబడిదారుల చేతుల్లో ఉన్న ఆర్థిక వ్యవస్థను బ్యాంకులు జాతీయం చేసి సామాన్యుడు కూడా బ్యాంకు లోన్ తీసుకునే అవకాశం కలిగిందంటే అది కాంగ్రెస్ పార్టీ ద్వారానే అని డిప్యూటీ సీఎం అన్నారు. పాలనలో ఏం జరుగుతుందో తెలుసుకునేందుకు ఆర్టిఐ చట్టం, విద్య ద్వారానే సమాజం అభివృద్ధి సాధ్యమని యుజిసి ఏర్పాటు చేయడం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమైందని అన్నారు.
నవోదయ విద్యాలయాలు, సైంటిఫిక్ టెంపర్ మెంట్ ఈ దేశంలో నిలబడేందుకు సైన్స్ మరియు టెక్నాలజీ ముందు భాగంలో ఉండాలని నెహ్రూ కాలం నుంచి రాజీవ్ గాంధీ వరకు అనేక వ్యవస్థలను ఈ దేశంలో ఏర్పాటు చేశారు అంటే అది కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమైందని అన్నారు. అభివృద్ధి చెందిన అమెరికా వంటి దేశాలతో పోటీపడి ఎందుకు ఐఐటీలు, ఐఐఎంలు కాంగ్రెస్ పాలనలోనే స్థాపించబడ్డాయి,



అమెరికాలోని ప్రముఖ టెక్ కంపెనీల సీఈవోలుగా భారతీయులు రాణిస్తున్నారు అంటే ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వాలు తీసుకువచ్చిన ఐఐఎం వంటి మేనేజ్మెంట్ సంస్థలే కారణమని తెలిపారు. పుట్టిన ప్రతి బిడ్డకు చదువుకునే హక్కు, ప్రతి పౌరునికి ఆహారం అందించే నైతిక హక్కు వంటి చట్టాలు కాంగ్రెస్ పాలనలోనే వచ్చాయి అన్నారు. కూలి రేట్లు పెంచాలని ఈ దేశంలో దశాబ్దాలుగా ఉద్యమాలు, రక్తపాతం జరుగుతుంటే ఒక చుక్క రక్తపు బొట్టు కింద పడకుండా మహాత్మా గాంధీ ఉపాధి పథకాన్ని ప్రతి గ్రామంలో తీసుకువచ్చి కనీస వేతనం 100 నుంచి 150 రూపాయల వరకు ఉండాలని చట్టం తీసుకువచ్చింది కాంగ్రెస్ పార్టీని అని డిప్యూటీ సీఎం అన్నారు. అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా భారతదేశ నిలబడడానికి అవసరమైన రాజ్యాంగాన్ని అందించింది కాంగ్రెస్ ప్రభుత్వమే, పాకిస్తాన్ మయన్మార్ వంటి దేశాల్లో పరిపాలనను ఆర్మీ చేతిలోకి తీసుకోవడం, ప్రధానులు హత్యకు గురి కావడం వంటి సంఘటనలు జరుగుతుంటే మనదేశంలో మాత్రం ఎన్నికల తర్వాత ఎవరు గెలిస్తే వారు ఎటువంటి వివాదం లేకుండా అధికారం మార్పిడి జరుగుతుందంటే అందుకు కారణం కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని డిప్యూటీ సీఎం తెలిపారు. ఓటు హక్కును రక్షించుకోవడం మనందరి బాధ్యత భారతజాతి ఔన్నత్యం కోసం కాంగ్రెస్ జెండా రెపరెపలాడాలని ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కంకణ బద్ధులై పని చేయాలని డిప్యూటీ సీఎం పిలుపునిచ్చారు. దశాబ్దాలుగా తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం జరుగుతుంటే పార్లమెంట్లో బలం లేకపోయినా ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ దేనిని డిప్యూటీ సీఎం తెలిపారు. మహిళా సాధికారత, బలహీన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలన్న తలంపు, ఎస్సీ ఎస్టీలకు సబ్ ప్లాన్ ద్వారా నిధుల కేటాయింపు, ఒకరిని మరొకరు ప్రేమించుకుని అసమానతలు లేకుండా ఎదగాలనేది కాంగ్రెస్ పార్టీ మూల సిద్ధాంతమని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ దేశ సమగ్రత, సమైక్యత కోసం గాంధీ, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ తమ జీవితాన్ని అంకితం చేశారని డిప్యూటీ సీఎం తెలిపారు.

# రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే

● స్పష్టం చేసిన మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ● కాంగ్రెస్, బీజేపీ నుండి వంద మంది బీఆర్ఎస్‌లో చేరిక ● కండువా కప్పి ఆహ్వానించిన తలసాని



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : మూడు సంవత్సరాల తర్వాత రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది కేసీఆర్ నాయకత్వంలోని బి ఆర్ ఎస్ పార్టీ ప్రభుత్వమేనని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ స్పష్టం చేశారు. ఆదివారం సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలోని రాంగోపాల్ పేట డివిజన్ నల్లగుట్టలో మనోహర్ యాదవ్, అతని అనుచరులు సుమారు 100 మంది ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ లో చేరారు. వారికి ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కండువాలు కప్పి బి ఆర్ ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. ముందుగా ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కు డప్పు చప్పుళ్ళు, బాణసంచాతో ఘన స్వాగతం పలికారు. స్థానికంగా బి ఆర్ ఎస్ పార్టీ పతాకాన్ని ఆయన ఆవిష్కరించి పావురాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10 సంవత్సరాల కేసీఆర్ ప్రభుత్వం లో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసి తెలంగాణ ను దేశానికే ఆదర్శంగా నిలిపారని పేర్కొన్నారు.
కానీ మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రెండేళ్లు అవుతున్నా హామీలను అమలు చేయకుండా అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని ధ్వజమెత్తారు. హామీల అమలు గురించి ప్రశ్నిస్తే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బూతులు మాట్లాడుతున్నాడని మండిపడ్డారు. రాష్ట్ర ముఖ్యమంత్రి అనే సోయి లేకుండా బజారు బాష మాట్లాడుతున్నారని అన్నారు. ప్రజలు ఆ బాష ను అసహించుకుంటున్నారని చెప్పారు. ముఖ్యమంత్రి స్థానంలో కూర్చొని బూతులతో సమాజానికి ఏం సందేశం ఇస్తున్నారని ప్రశ్నించారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వం రంజాన్ తోఫా, క్రిస్మస్ గిఫ్ట్ ల క్రింద నూతన దుస్తులు, ప్రభుత్వం ఆధ్వర్యంలో ఇఫ్తార్, క్రిస్మస్ విందులు ఏర్పాటు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అవేమి చేయడం లేదని విమర్శించారు. మహిళలకు 2500 రూపాయలు, వికలాంగులకు 6 వేల రూపాయల పెన్షన్, కల్యాణ లక్ష్మీ, షాదీముబారక్ లబ్ధిదారులకు తులం బంగారం ఇస్తామని నేటి వరకు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలో 50 సంవత్సరాలలో జరగని అభివృద్ధి తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత, తాను ఎమ్మెల్యే గా ఎన్నికైన తర్వాత ఎంతో అభివృద్ధి జరిగిందని చెప్పారు. ఇక్కడి నుండి ఎమ్మెల్యే గా గెలిచి ముఖ్యమంత్రి గా పని చేసిన మర్రి చెన్నారెడ్డి హయాంలో కూడా అభివృద్ధి జరగలేదని చెప్పారు. కోట్లాది రూపాయల వ్యయంతో రోడ్ల అభివృద్ధి, డ్రైనేజీ, స్ట్రామ్ వాటర్ లైన్ ల ఏర్పాటు, త్రాగునీటి సమస్య పరిష్కారం వంటివి అనేకం చేయడం, జరిగిందని, కండ్ల ముందు కనిపిస్తున్నాయని వివరించారు. ఎవరికి ఏ కష్టమొచ్చినా, అవసరమొచ్చినా శ్రీనన్న ఉన్నాడనే నమ్మకం, భరోసా ను నియోజకవర్గ ప్రజలకు కల్పించానని అన్నారు. ఎప్పటికి నియోజకవర్గ ప్రజలకు, పార్టీ సభ్యులకు అండగా ఉంటానని ప్రకటించారు. ప్రజలకు సేవ చేయాలనే తలంపుతో బి ఆర్ ఎస్ పార్టీ లో చేరిన మనోహర్ యాదవ్, అతని అనుచరులకు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అభినందనలు తెలిపారు. మనోహర్ యాదవ్ తో పాటు అరుణ్, శ్రవణ్, రత్నాకర్, రాజేష్ తదితరులు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ లు అత్తిలి అరుణ గౌడ్, అత్తిలి మల్లిఖార్జున్ గౌడ్, కిరణ్మయి, డివిజన్ బి ఆర్ ఎస్ అధ్యక్షులు అత్తిలి శ్రీనివాస్ గౌడ్, ఆకుల హరికృష్ణ, నాయకులు తలసాని స్కైలాబ్ యాదవ్, కిషోర్, కోటేశ్వర్ గౌడ్, సతీష్, ఆంజనేయులు, గణేష్, నాగులు, శ్రీహరి, మల్లేష్, మిట్టు, అరుణ్ భట్ తదితరులు ఉన్నారు.

# పేదల సంక్షేమానికి పీజేఆర్ కృషి చిరస్మరణీయం

● హైదరాబాద్ నగరాభివృద్ధిలోనూ కీలక పాత్ర ● పీజేఆర్ 18వ వర్ధంతి సభలో మాజీ మంత్రి కేటీఆర్ ● పీజేఆర్ విగ్రహానికి ఘనంగా నివాళులర్పించిన బీఆర్ఎస్ నేతలు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : హైదరాబాద్ మహానగర రాజకీయాల్లో గత యాభై ఏళ్లుగా చెరగని ముద్ర వేసిన ధీశాలి, నిఖార్సైన మాస్ లీడర్ పి. జనార్ధన్ రెడ్డి (పీజేఆర్) అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కొనియాడారు. ఖైరతాబాద్ చౌరస్తాలో పీజేఆర్ 18వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, నాడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉంటూనే, ప్రజల ప్రయోజనాల కోసం సొంత ప్రభుత్వాన్ని నిలదీసిన ధైర్యశాలి పీజేఆర్ అని గుర్తుచేశారు. ముఖ్యంగా "కృష్ణా జలాలు తెచ్చి హైదరాబాద్ దాహార్తి తీర్చాలనే నినాదంతో ఆయన చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత కేసీఆర్ గారి నాయకత్వంలో జరిగిన అద్భుత అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలను చూసి ఉంటే, పీజేఆర్ గుండె ఆనందంతో పులకించిపోయేదని కేటీఆర్ భావోద్వేగంగా వ్యాఖ్యానించారు. హైదరాబాద్ నగరాభివృద్ధిపై పీజేఆర్ గారికి ఉన్న విజన్ ను బీఆర్ఎస్ ప్రభుత్వం నిజం చేసిందని పేర్కొన్నారు. భవిష్యత్ తరాల నాయకులు ఏ పార్టీకి చెందిన వారైనా, ప్రజా సేవలో పీజేఆర్ చూపిన నిబద్ధతను మరియు శ్రద్ధను స్ఫూర్తిగా తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజా సేవలోనే కన్నుమూసే అరుదైన భాగ్యం పీజేఆర్ గారికి దక్కిందని ఆయన అన్నారు. పీజేఆర్ ఆశయాలను ఆయన సుపుత్రుడు, మాజీ శాసనసభ్యుడు విష్ణువర్ధన్ రెడ్డి సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్తున్నారని కేటీఆర్ ప్రశంసించారు. ఒకవైపు జూబ్లీహిల్స్ పెద్దమ్మ దేవాలయాన్ని పీజేఆర్ ఆలోచనలకు అనుగుణంగా, భక్తుల మనోభావాలను గౌరవిస్తూ అభివృద్ధి చేయడంతో పాటు, మరోవైపు హైదరాబాద్ నగర ప్రజల సంక్షేమంలో విష్ణు తనదైన పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. ఏ తండ్రికైనా తన సంతానం ఇచ్చే గొప్ప ట్రిబ్యూట్ వారి ఆశయాలను కొనసాగించడమేనని, ఆ విషయంలో విష్ణువర్ధన్ రెడ్డి సఫలమయ్యారని కేటీఆర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి మల్లారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్యేలు ముఠా గోపాల్, బండారు లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్, కార్పొరేటర్లు మరియు పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొని జననేతకు నీరాజనాలు అర్పించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసింది

● ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు ఆందోళన కలిగిస్తుంది ● ప్రభుత్వం ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటుంది ● అసెంబ్లీలో అధికారపక్షం సమాధానం చెప్పాలి ● ఆరు గ్యారెంటీలను అమలు చేయడం లేదు ● బీజేఎల్పీ నాయకుడు ఏలేటి మహేశ్వర్ రెడ్డి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ప్రారంభం కానున్న తెలంగాణ రాష్ట్ర శాసనసభ శీతాకాల సమావేశాల నేపథ్యంలో, రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపై భారతీయ జనతా పార్టీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తోంది. బిజెపి తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో ఆదివారం బిజెపి నాయకుడు ఏలేటి మహేశ్వర్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో మాన్సూన్ సమావేశాలను కేవలం ఒకే ఒక్క రోజుకు పరిమితం చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వానిదే. ప్రజాస్వామ్యంలో శాసనసభ అనేది ప్రజల సమస్యలపై విస్తృతంగా చర్చించాల్సిన అత్యంత కీలక వేదిక. కనీసం పార్లమెంట్ విధివిధానాల ప్రకారం కూడా సభ అనేక రోజుల పాటు కొనసాగాలని, రేవంత్ రెడ్డి ప్రభుత్వం శాసనసభ వ్యవస్థనే దారుణంగా మార్చుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పుడు శీతాకాల సమావేశాల విషయంలో కూడా ప్రభుత్వం స్పష్టత ఇవ్వడం లేదు. సమావేశాలు ఎన్ని రోజులు జరుగుతాయన్న విషయంపై ఇప్పటివరకు క్లారిటీ లేదన్నారు. బీఏసీలో మాట్లాడిన తర్వాత నిర్ణయిస్తామని చెప్పడం ప్రజాస్వామ్యాన్ని హాస్యాస్పదంగా మార్చడమే. గతంలో బీజేపీ కనీసం 20 రోజుల సమావేశాలు నిర్వహించాలని డిమాండ్ చేసినా, ఒక్కరోజుతోనే మాన్సూన్ సమావేశాలను ముగించారు. ఇప్పుడు కూడా రెండు మూడు రోజుల్లోనే సమావేశాలను ముగించే ప్రయత్నం జరుగుతోందన్న అనుమానాలు ఉన్నాయన్నారు. రాష్ట్రంలో చర్చించాల్సిన సమస్యలు అనేకం ఉన్నాయి. రైతు సమస్యలు తీవ్రమైన స్థాయిలో ఉన్నాయి. రైతుల ఆత్మహత్యలు కొనసాగుతున్నాయి. రూ.15,000 పెట్టుబడి సాయం ఇస్తామని చెప్పి రూ.12,000కే పరిమితం చేశారు. అది కూడా ఒకే సీజన్‌కు మాత్రమే. మరో సీజన్‌కు సంబంధించిన డబ్బులు ఇప్పటివరకు రైతుల ఖాతాల్లో జమ కాలేదు. రుణమాఫీ పూర్తిగా అమలు కాలేదు. వరదల వల్ల పంట నష్టం జరిగినా సరైన పరిహారం అందలేదన్నారు. శాసనసభ సాక్షిగా ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పిస్తామని ప్రకటించిన ముఖ్యమంత్రి ఇప్పటివరకు ఒక్క బిల్లును కూడా ఆమోదింపజేయలేదనీ, కాంగ్రెస్ ఇచ్చిన 40 హామీలను నమ్మి ప్రజలు ఓటు వేశారు. కానీ వాటి అమలుపై ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. యువతకు ఉద్యోగాలు లేవు. జాబ్ క్యాలెండర్ లేదు. నెలకు రూ.4,000 నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పినా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మహిళలకు నెలకు రూ.2,500, పెళ్లైన ఆడబిడ్డలకు బంగారం వంటి హామీలు అమలుకాలేదన్నారు. సాగునీటి సమస్యలు తీవ్రంగా ఉన్నాయి. ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు గడిచినా కృష్ణా, గోదావరి బేసిన్లపై అసెంబ్లీలో సమగ్ర చర్చకు ముందుకు రాలేదు. మైనర్ ఇరిగేషన్ వ్యవస్థ పూర్తిగా నిర్లక్ష్యానికి గురైంది. చెరువులు, కుంటలు పాడైపోయాయి. పంపిణీ వ్యవస్థ అభివృద్ధి చేయకపోవడంతో అందుబాటులో ఉన్న సాగునీరు కూడా రైతులకు ఉపయోగపడటం లేదు. మహిళలు, విద్య, పంచాయతీరాజ్, ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఇచ్చిన హామీల్లో ఒక్కటి కూడా అమలుకాలేదు. బీసీలకు ఇచ్చిన డిక్లరేషన్‌ను ప్రభుత్వం పూర్తిగా విస్మరించింది. కనీసం నెల రోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించి ఈ అంశాలపై చర్చించే దమ్ము ప్రభుత్వానికి ఉందా .. అనేది సమాధానం చెప్పాలన్నారు. గృహ నిర్మాణ శాఖలో ఇళ్ల హామీలు అమలు కాలేదు. సామాజిక పెన్షన్లు సక్రమంగా ఇవ్వడం లేదు. రెవెన్యూ శాఖలో భూ సమస్యలు తీవ్రమయ్యాయి. ధరణిలో లక్షల కోట్ల కుంభకోణం ఉందని ఆరోపించిన ప్రభుత్వం, ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఇప్పుడు 'భూభారతి' పేరుతో పాత అక్రమాలపై విచారణ చేయకుండా సెటిల్మెంట్లకే ప్రాధాన్యం ఇస్తోందన్నారు. వైద్య, ఆరోగ్య శాఖ పరిస్థితి అత్యంత దయనీయంగా మారింది. అనేక నియోజకవర్గాల్లో ప్రభుత్వ ఆసుపత్రులే లేవు. ఉన్న చోట్ల మందుల కొరత తీవ్రంగా ఉంది. బీపీ, షుగర్ వంటి సాధారణ మందులు కూడా అందుబాటులో లేవన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి పూర్తిగా అస్తవ్యస్తమైంది. అప్పులు విపరీతంగా పెరిగాయి. అయినప్పటికీ ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడానికి ప్రభుత్వానికి ఎలాంటి స్పష్టమైన ప్రణాళిక లేదు. ప్రజల ప్రాథమిక అవసరాలను విస్మరించి, ఫుట్‌బాల్ టోర్నమెంట్ల పేరుతో వందల కోట్ల ప్రజాధనాన్ని వృథా చేయడం ఏ విధమైన న్యాయమో ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశా.

## తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ ఉపాధ్యక్షునిగా సురేష్

వార్షిక సర్వసభ్య సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నిక

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ (టీఓఏ) ఉపాధ్యక్షునిగా పెరిక సురేష్ ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. హైదరాబాద్ బోట్ క్లబ్‌లో ఎస్.ఆర్. ప్రేమ్‌రాజ్ అధ్యక్షతన జరిగిన వార్షిక సర్వసభ్య సమా వేశంలో సురేష్ కుమార్ – వైస్ ప్రెసిడెంట్గా, విజేందర్ సింగ్ – జాయింట్ సెక్రటరీగా, సురేందర్ జోసెఫ్ – ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా సమావేశం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో క్రీడలను మెరుగుపరచడం, అథ్లెట్ల సంక్షేమం కోసం అసోసియేషన్ చేపట్టే కృషిని మరింత బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు. ఒలింపిక్ స్ఫూర్తిని ప్రోత్సహించడం, రాష్ట్రం జాతీయ, అంతర్జాతీయ వేదికల్లో మెరుగైన ప్రదర్శన కనబర్చేలా కృషి చేస్తామని సురేష్ నిబద్ధతను వ్యక్తం చేశారు.

## సిగాచీ పరిశ్రమ సీఈవో అరెస్ట్ .. ఘటన జరిగిన ఆర్నెళ్లకు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర చరిత్రలోనే అత్యంత ఘోరమైన పారిశ్రామిక ప్రమాదాలలో ఒకటిగా నిలిచిన సంగారెడ్డి జిల్లా పాశమైలారంలోని సిగాచీ పరిశ్రమ పేలుడు ఘటనలో కీలక పరిణామం చోటు చేసుకుంది. సిగాచీ పరిశ్రమ సీఈవో అమిత్ రాజ్ సిన్హాను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్?కు తరలించారు. జూన్ 30న పాశమైలారం ప్లాంట్ లో జరిగిన అగ్నిప్రమాదంలో 54 మంది కార్మికులు దుర్మరణం చెందారు. కార్మికుల మృతితో సిగాచీ పరిశ్రమ యాజమాన్యంపై కేసు నమోదు అయింది. దాదాపు ఆరు నెలలుగా దర్యాప్తు జరుగుతున్న ఈ కేసులో ఎట్టకేలకు యాజమాన్యంపై చర్యలు మొదలయ్యాయి. ఈ క్రమంలో శనివారం రాత్రి గుట్టుచప్పుడు కాకుండా సిగాచీ సీఈవోను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు సమాచారం. కాగా, సిగాచీ యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగానే ఈ ప్రమాదం సంభవించిందని ప్రభుత్వం నియమించిన సాంకేతిక నిపుణుల కమిటీ ఇటీవల నివేదికలో పేర్కొంది. అయితే ఈ కేసులో బాధ్యులను గుర్తించకపోవడం పట్ల గత నెలలో తెలంగాణ పోలీసుల తీరుపై హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇప్పటికీ బాధ్యులను గుర్తించకపోవడం ఏంటని మండిపడింది. దీనిపై ఏఏజీ నివేదిక సమర్పించాలని, తదుపరి విచారణలో దర్యాప్తు అధికారి కోర్టు ఎదుట హాజరు కావాలని కోర్టు ఆదేశించింది. మరో వైపు తమకు న్యాయం చేయాలని బాధిత కుటుంబాలు ఇప్పటికే పోరాటం చేస్తూనే ఉన్నాయి. ప్రభుత్వం ప్రకటించిన పరిహారం తమకు అందలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

'సూర్య' సాహిత్య సాంస్కృతిక వేదిక

# అక్షరం

4 సోమవారం 29 డిసెంబర్ 2025

suryaeditpage@gmail.com

## జ్ఞాపకాల వర్షం..!



నువ్వు లేని ఈ ఉదయం
ఇంకా నాకు అలవాటు కాలేదమ్మ,
ఇప్పుడు వంటింట్లో వెలుగు ఉన్నా
నీ పలుకుల సంగీతం మాత్రం లేదమ్మ..!
చిన్నప్పుడు నన్ను ఎలా పిలిచావో
అదే పిలుపు ఇంటి గోడల్లో మార్మోగుతోంది,
నువ్వు ప్రేమగా తడిమిన ముఖం,
నీ మమతల స్పర్శకోసం ఎదురుచూస్తోంది..!
ఎలా ఉన్నావురా? ఏం తిన్నావురా?
అని అడిగే నీ చల్లని మాటలు..!
పండగకి ఇంటికి వచ్చినపుడు
చిక్కిపోయావనే నీ బాధాతప్త చూపులు..!
ఇప్పుడు నా గుండెను తడి చేస్తున్నాయి..!!
చిన్నప్పుడు స్కూలుకు వెళ్లే ముందు
నీ చిరునవ్వు ఓ దీవెనగా అందేది,
ఈ దుఃఖపు నిశిలో కాంతిని పంచి
అదేఇప్పుడు నాకు దారి చూపుతోంది..!
అనారోగ్యం వేటాడిన వార్ధక్యానికి
నువ్వు శాశ్వతంగా మౌనమయ్యావు,
నీ చితి అగ్నికి ఆహుతై
వెచ్చని ఒడిలా నేలపై పరుచుకుంది,
కాడెత్తిపోసినపుడు నన్ను అక్కున చేర్చుకుంది..
ఇప్పుడు అదే నేల రోజులు గడుస్తూంటే
నీ జ్ఞాపకాల వర్షమై
కురిసినన్నుఓదార్చుతోంది..!
అమ్మా
నన్ను వదిలి నువ్వు వెళ్లలేదని నాకు తెలుసు,
నా శ్వాసలో నువ్వు ఎప్పుడూ లాలిపాటవే..!

**డా. వాసాల వరప్రసాద్, 9490189847,**

## శుభఆకాంక్షలు



ఈ నూతన వత్సరానికి
అక్షరాలను పేర్చితేనో..
లక్షణాలను కూర్చితేనో..
చేతికి బంధనాలు దాల్చితేనో..
కొత్తదనం వస్తుందనీ
కొత్తవెలుగు ఉదయిస్తుందనీ
నేనమ్మను కాక నమ్మను
కొత్త సీసాలో పాత సారాను
పోసుకునీ
సంబరాలను అంబరంగా
జరిపేసుకునీ
క్యాలెండర్లో తారీఖును
చింపేసుకునీ
మొఖానికి నవ్వుల్ని
రుద్దేసుకునే
అదే నూతనత్వం అంటే
నేనమ్మను కాక నమ్మను
జారిపోతున్న కాలాన్నీ
కూలిపోతున్న దూలాన్నీ
వెతుకుతున్న కళ్లనూ..
ఆలోచిస్తున్న మెదళ్లనూ..
ఎవరాపగలరు చెప్పండి..!
కాలం మిగిల్చిన గాయాల్ని
వేలం గెల్చిన మానాల్ని
కోపం కూల్చిన ప్రాణాల్ని
ఏ దుఃఖపు త్రాసులో
కొలుసుకోవాలో చెప్పండి..!
వెలవెల బోతున్న బ్రతుకును
తెరమరుగవుతున్న మెతుకును
చిరుగులకు వేస్తున్న అతుకును
మాటల మనసు చితుకునూ..
ఎవరో ఒకరు ఆపాలి..!
కల్మషాలను కడిగేసుకొని
కళ్లల్లో కాంతులు పోగేసుకుని
గతాన్ని నెమరేసుకొని
బాధల్లో తడుస్తున్న
వర్తమానాన్ని ఆరేసుకునీ
భవిష్యత్తును ఆహ్వానిద్దాం..!
సమతను పెంచి
మమతను పంచి
ఈ నూతన వత్సరాన
కొత్తగా.. కొంగ్రొత్తగా..
ఉషస్సులా..తపస్సులా..
అభ్యుదయం వైపు
శుభఆకాంక్షలతో
అడుగులు వేద్దాం..!

**డా.కటుకోఝ్వల రమేష్, 9949083327**

## సృష్టి కర్తలు



శరీర అందాన్ని చూసి మురియకు
మనసును ప్రక్షాళన చేయడం మరువకు
సాటి వారిని వింతగా చూడకు
నీ నడతలో హద్దును దాటి చనకు
గర్వముతో నోట మాటలు జారకు
ఆ తరువాత లోకులచే బేజారవకు
సంపదలే పెంపుదలగా భావించకు
పెరుగుట విరుగుట ధ్యాసను కోల్పోకు
భహుళ అంతస్తుల కని కృంగకు
నీకు నీవే చులకనకు గురికాకు
వెన్నెల అమావాస్య బకే రక్తపు బిడ్డలు
కష్టసుఖాలే మనిషి మనుగడకు పునాదులు
తీపి చేదుల పండగ సంధడిని గురుతెరుగు
ఉప్పు కారం ప్రాణికోటి జీవన పరుగు
నలుపు తెలుపు సృష్టి కలయిక వెలుగు
ప్రకృతి వికృతుల నిజరూప మెరుగు
నింగి నేల జీవజాలపు సాక్షులు
అమ్మ నాన్నలే ప్రత్యక్ష దైవాలు
తళుకు బెళుకులు క్షణ బొంగురాలు
ఆలు మగలే సృష్టి కర్తలు

**నమిలకొండ నాగేశ్వర్ రావు.మేడ్చల్ 8688553470**

## పుస్తకాల తోటలో (71)

**డా: అమ్మిన @ 77298 83223**



భారత సైన్యంలో సివిల్ వైద్య రంగంలో సుదీర్ఘ సేవలు అందించిన కందర్ప మూర్తి గా అందరూ పిలిచే కందర్ప వెంకట సత్యనారాయణ మూర్తి గారు తెలుగు సాహిత్యం మీద గల మమకారంతో ప్రత్యేక గుర్తింపు గల బాలసాహిత్యం ద్వారా భావి పౌరులకు చక్కని సందేశాత్మక రచనలు అందించాలని లక్ష్యంతో పిల్లల కోసం రచనలు చేయడం ప్రారంభించారు, బాలసాహిత్యం వ్రాయాలంటే ముందు పిల్లల మనస్తత్వాలు అభిరుచులు తెలియాల్సిన అవసరాన్ని గుర్తించారు ఆయన. నేటి కాలపు పిల్లలు ఏమి చదువుతారు తెలుసుకొని వాటినే కథల ద్వారా అందించాలని గమనించి ఆచరించిన అసలైన ఆధునిక తెలుగు బాలసాహితీ మూర్తి కందర్ప మూర్తి, వీరు వ్రాసిన అనేక బాలల కథలలో మేలైన వాటిని ఎంపిక చేసుకొని 37 కథలను ఏర్చి కూర్చి సరస్వతీ పుత్రుడు పేరున ప్రచురించారు. ఇందులోని ప్రతి కథ ఏదో ఒక సందేశాన్ని చెప్పకనే చెబుతుంది కదలని వ్రాసి చదివించినట్టు కాక మన ముందు కూర్చుని చెబుతున్నట్టుగా ఉన్నాయి, నిజంగా పిల్లలకు ఇలా చెప్పే కథ లంటేనే ఇష్టం, ఇక కథలు అన్ని అతి సాధారణమైన విషయాలని వస్తువులుగా తీసుకొని వ్రాసిన చివరిలో ఏదో ఒక మెరుపులాంటి ముగింపు ఇచ్చి కథకు నిండుదనాన్ని తీసుకువచ్చిన రచయిత కృషి అభినందనీయం ఆచరణీయం.

డబ్బులు చెట్టు అనే కథలో పిల్లల అమాయకత్వాన్ని చూపిస్తూనే... చివర్లో చక్కని ముగింపుతో ఆలోచింపజేస్తారు, నాని అనే 8 ఏళ్ల కుర్రాడు బడిలో స్నేహితుడు డబ్బులు భూమిలో పాతితే మొక్కలు వచ్చి చెట్టై డబ్బులు కాస్తాయని చెప్పడం అది నిజమే అని అమ్మ పోపుల డబ్బాలో రూపాయి నాణెం రహస్యంగా తీసి ఇంటి పెరట్లో ఒక మూల నాటడం, అది మొక్కగా మొలిచి చెట్టుగా ఎదగటం దాన్ని నాని అపురూపంగా పెంచడం చివరికి అది కాయలు కాయడం దానికి కారణం వాళ్ళ తాతయ్య వివరించటం తదితర ఆసక్తికరమైన విషయాలతో ఈ కథ ఉంటుంది, ఇంతకీ నాని నాటిన డబ్బులు చెట్టు ఏ డబ్బులు కాసింది తెలియాలి అంటే పుస్తకంలోని కథ విధిగా చదవాలి మరి, వృద్ధులను అనాధ శరణాలయాల్లో ఉంచడం పట్ల పిల్లలు ఎంతగా ఫీల్ అవుతున్నారో కళ్ళకు కట్టినట్టు చెప్పిన కథ అనుబంధం పల్లవి వాళ్ళ నాన్నమ్మను వృద్ధాశ్రమం నుంచి ఎలా తిరిగి ఇంటికి రప్పించిందో అనే ఇతివృత్తంతో ఈ కథ సాగుతుంది,

ఎప్పుడు చదువు బడి మాత్రమే కాదు అప్పుడప్పుడు ఆటవిడుపు పిల్లలకు ఇష్టమైన అభిరుచులను ప్రోత్సహిస్తున్నప్పుడే పిల్లలంతా ఆనందంగా బడి చదువులు చదువుకుని తమకు ఇష్టమైన రంగాల్లో ప్రతిభ చాటుకుంటారు, అనే నిండు నిజాన్ని రచయిత విహారయాత్రలో వినోదం కథ ద్వారా చక్కగా చెప్పారు, అమిత అనే అమ్మాయి తనకు ఇష్టమైన ఫోటోగ్రఫీతో తాను చేసిన అరకు యాత్రలో ఎలా ప్రతిభ చాటిందో ఈ కథ చదివితే తెలుస్తుంది,

అందరూ చదువుకుని డాక్టర్లు, లాయర్లు, ఇంజనీర్లు, అయిపోతే మరి మన దేశాన్ని రక్షించేది ఎవరు? అనే ఆలోచనను విద్యార్థులకు కలిగిస్తూ.. ప్రసాద్ అనే పేద విద్యార్థి తీసుకున్న నిర్ణయం అందరికీ ఆదర్శనీయం అనే భావన కలిగిస్తుంది ఉన్నత ఆశయం కథ,

ఇలా విద్యార్థుల భావి జీవితాలకు ఎంతగానో పని చేసే మంచి మంచి కథలు ఎన్నో ఈ సంపుటిలో మనం చదవవచ్చు, ముందుచూపు, పట్టుదల, మానవత్వం, అదృష్ట చక్రం, అమాయకుడు, తదితర కథలు ఈ కోవకు చెందుతాయి. తపస్వి మనోహరం పబ్లికేషన్ వెలువరించిన ఈ పుస్తకంలోని కథలన్నీ సరళ వాక్య నిర్మాణంతో తక్కువనిడివితో చూడగానే చదవాలి అనిపించే శైలితో చక్కగా ఉన్నాయి. ఆబాల గోపాలం అయిన బాల సాహితీ అభిమానులు అందరూ ఈ సరస్వతీ పుత్రుడిని సొంతం చేసుకోవాల్సిన అవసరం ఉంది.

సరస్వతీ పుత్రుడు (బాలల కథా సంపుటి), పేజీలు: 100, వెల: 150/- రూ, ప్రతులకు: - కందర్పమూర్తి, సెల్:83745 40331.

# మథురా పట్టణం మీద దండెత్తి కృష్ణుడి చేత ఓడిన జరాసంధుడు

## శ్రీ మహాభాగవత కథ-66





**వనం జ్వాలా నరసింహారావు**
**80081 37012**

**కంll చదివెడిది భాగవతమిది,**
**చదివించును కృష్ణు, దమృతఝరి పోతనయున్**
**చదివినను ముక్తి కలుగును,**
**చదివెద నిర్విఘ్నరీతి 'జ్వాలా' మతినై**

మథురకు చేరుకున్న ఉద్ధవుడు వ్రేపల్లె సంగతులన్నీ కృష్ణుడికి వివరించాడు. అటు పిమ్మట ఉద్ధవుడితో కలిసి శ్రీకృష్ణమూర్తి తనను కలవాలనుకున్న కుబ్జ ఇంటికి వెళ్లాడు. ఆ లతాంగి మన్మథుడిని కూడా మోహాపెట్టేవిధంగా అలంకరించుకుని వున్నది. కృష్ణుడు వచ్చాడనే సంతోషంతో ఆయన్ను తగివిధంగా మర్యాదచేసిందామె. ఆమె మనస్సు ఉత్సాహంతో ఉవ్విళ్ళూరింది. పుండరీకాక్షుడైన శ్రీకృష్ణమూర్తిని కలయకోరింది. మద్యపానం చేసి ఉత్సాహం హెచ్చుకాగా కృష్ణుడిని సమీపించింది. కృష్ణుడు కూడా సరసపు చూపులతో ఆమెను చూసి, కుబ్జ హృదయాన్ని కదిలించాడు. పద్మాల లాంటి తన చేతులతో ఆమెను దగ్గరకు తీసుకున్నాడు. శ్రీకృష్ణుడు సర్వ విధాగా ఆమె మనస్సు కరిగించి రమించాడు. కుబ్జ తన మదన తాపాన్ని పోగొట్టుకుంది.

దివ్యమునులకైనా దుర్లభమైన శ్రీకృష్ణమూర్తిని మనువు తాను చందనం ఇచ్చిన ఫల విశేషం వల్ల పొందగలిగింది. మేలైన మోక్ష పదవి కావాలని కృష్ణుడిని అడగకుండా, కొన్నాళ్లు తన ఇంట్లోనే వుండి, మన్మథ క్రీడలో ఆనందింప చేయమని ప్రార్థించింది. ఆమె కోరుకున్న వరాన్ని ఇచ్చాడు కృష్ణుడు. ఉద్ధవుడితో కలిసి ఆమె ఇంటి నుండి బయటకొచ్చాడు కృష్ణుడు.

ఆ తరువాత శ్రీకృష్ణుడు, ఉద్ధవ, బలరామ సహితంగా అక్రూరుడి ఇంటికి వెళ్లాడు. ఆయన రాకతో తన గృహం పావనమైందని, తన మోహాన్ని పోగొట్టి, బంధాలను తొలగించి తనను రక్షించమని అన్నాడు అక్రూరుడు. ఆయన కోరినట్లే అతడికి సంసార సంబంధమైన మోహాన్ని తొలగేలా చేశాడు కృష్ణుడు. అక్రూరుడిని హస్తినాపురానికి పంపదలచి వచ్చానని చెప్పాడు కృష్ణుడు. హస్తినకు వెళ్లి తనకు ఇష్టులైన కుంతీదేవిని, ఆమె పుత్రులైన ధర్మరాజాదులను, చూసి ఆదరించి రావాలని అన్నాడు అక్రూరుడితో కృష్ణుడు. ఇలా చెప్పి ఉద్ధవుడితో, బలరాముడితో కలిసి తన ఇంటికి పోయాడు కృష్ణుడు.

అక్రూరుడు వెంటనే బయల్దేరి హస్తినాపురానికి వెళ్లాడు. అక్కడ ధృతరాష్ట్రుడిని, పాండవులను, కుంతీదేవిని, ఇతర బంధువులను కలిశాడు. వారు అతడికి తగు మర్యాదచేశారు. కొన్ని దినాహస్తినలోనే వుండిపోయాడు. ఒకనాడు కుంతీదేవి, అక్రూరుడిని, హస్తినకు పంపేటప్పుడు ఏమని చెప్పి మథురలోని తమ బంధువుఅతడిని హస్తినకు పంపారని ప్రశ్నించింది. వారంతా సుఖమేనా అని అడిగింది. తాము ఇక్కడ కుత్సిత బుద్ధి కల కౌరవుల మధ్యన తోడేళ్ల గుంపులో ఆడ లేడి లాగా చిక్కుకుని ఉన్నామని అన్నది. దుర్యోధనుడు తన కొడుకుల విషయంలో చేసిన దుర్మార్గాలను వివరించింది. తన కొడుకులకు భూమండలంలో న్యాయంగా రావాల్సిన భాగాన్ని శ్రీకృష్ణుడు ఇప్పిస్తాడా? అని కూడా అడిగింది. ఇలా అంటూ తన మనస్సులో శ్రీకృష్ణుడిని ధ్యానించి మొక్కి స్తోత్రం చేసింది. ఆమెను తన ప్రియ వచనాలతో దుఃఖోపశమనం చేశాడు అక్రూరుడు.

కుంతీదేవి దగ్గర సెలబు తీసుకుని ధృతరాష్ట్రుడి వద్దకు పోయి, ఆయనతో తన అభిప్రాయాలను పంచుకున్నాడు. పాండురాజు కుమారులనూ, ఆయన కుమారులనూ, సమానంగా చూడాలని అన్నాడు. రకరకాల హితభోదచేశాడు. మంద బుద్ధితో మెలగ వద్దని సలహా ఇచ్చాడు. విచక్షణతో కళ్ళుతెరిచి పాండవులకు భూభాగాన్ని సందేహించకుండా, న్యాయంగా పంచి ఇవ్వమని చెప్పాడు.

జవాబుగా, ధృతరాష్ట్రుడు, తొత కృష్ణుడికి నమస్కారాచెప్పాడు. ఈశ్వరాజ్ఞను ఎవరూ తప్పించలేరన్నాడు. మానవుడు ఎంత తెలివికలవాడైనా దైవయత్నాన్ని తప్పించలేడన్నాడు. కృష్ణుడి మనస్సులో ఎలా వుంటే అలాగే జరుగుతుందని అన్నాడు. ఆయన మాటఅర్థం చేసుకున్న అక్రూరుడు 'నీ ఇష్టం వచ్చినట్లు ప్రవర్తించు' అని పలికి, తిరిగి మథురకు వచ్చి హస్తిన వృత్తాంతమంతా బలరామకృష్ణులకు వివరించాడు.

ఇదిలా వుండగా కంసుడి భార్యలైన ఆస్తి, ప్రాప్తి భర్త మరణించినందున దుఃఖిస్తూ తండ్రి జరాసంధుడి దగ్గరికి వచ్చారు. వచ్చి, కృష్ణుడి వల్ల తమకు వైధవ్యం వచ్చిందని చెప్పడంతో జరాసంధుడికి కోపం వచ్చింది. యదువంశాన్ని దహించివేస్తానని అంటూ యుద్ధానికి సిద్ధమయ్యాడు. యుద్ధభేరి మోగించి మథురమీదికి 23 అక్షౌహిణుల సైన్యంతో దండయాత్రకు వెళ్లాడు. మథురా పట్టణం సమీపానికి వచ్చి, పట్టణం చుట్టూ సేనను నింపి, మొత్తం పట్టణాన్ని ముట్టడించాడు జరాసంధుడు. వాడి మదం అణచి భూభారాన్ని తగ్గించాలని నిశ్చయించాడు కృష్ణుడు. ప్రస్తుతానికి వాడిని చంపకుండా, వాడి సకల సైన్యాన్ని చంపి, భూభారం తగ్గాక అప్పుడు వాడిని చంపవచ్చని ఆలోచన చేశాడు. ఇలా అనుకుని బలరామకృష్ణుయుద్ధానికి బయల్దేరారు.

శ్రీకృష్ణుడు పాంచజన్యం అనే తన శంఖాన్ని శత్రువుభయపడేట్లుగా పూరించాడు. దాంతో యుద్ధ భూమిలో వున్న జరాసంధుడి సైన్యం దిగాపడ్డది. గొల్లవాడికి యుద్ధం వద్దని, మరలి పొమ్మని జరాసంధుడు కృష్ణుడికి చెప్పాడు. తన బాణాలకు తట్టుకోలేడని అన్నాడు. జరాసంధుడికి, కృష్ణుడికి కాసేపు మాటల యుద్ధం జరిగింది. తన సేనా సమూహంతో జరాసంధుడు బలరామకృష్ణులను చుట్టుముట్టాడు. అప్పుడు కృష్ణజరాసంధ సేనభీకరంగా పోరాడాయి. జరాసంధుడి సైన్యం నాశనం కాసాగింది. బలరాముడు ముందుకు లంఘించి జరాసంధుడిని సంహరించాలనే ఉద్దేశంతో బంధించి పట్టుకున్నాడు. వీడివల్ల ఇంకా భవిష్యత్తులో కొంత పని వున్నదని, ప్రస్తుతానికి వదిలిపెట్టమని శ్రీకృష్ణుడు అన్నకు చెప్పాడు. మళ్లీ సైన్యాన్ని సమకూర్చుకుని యుద్ధానికి రమ్మని, ప్రస్తుతానికి ప్రాణాలతో విడిచి పెట్టుతున్నామని జరాసంధుడికి చెప్పాడు కృష్ణుడు. అని పలికి విడిచి పెట్టాడు. జరాసంధుడు మరలిపోయాడు. యుద్ధం ముగిసి బలరామకృష్ణుమథురా పట్టణం ప్రవేశించారు.

**(బమ్మెర పోతన శ్రీమహాభాగవతం, రామకృష్ణ మఠం ప్రచురణ ఆధారంగా)**

# జ్ఞాన కవాటాల్ని తెరిచే 'బిగ్ బ్యాంగ్'

'బిగ్ బ్యాంగ్ థీయరీ' విశ్వం ఆవిర్భవానికి సంబంధించిన ఎన్నో సందేహాలను నివృత్తి చేస్తూ, విశ్వం పుట్టుకపై ఒక కనీస అవగాహనను మన ముందు ఉంచుతుంది. అలాంటిదే ఈ రాకెట్ యుగంలో నిత్యం జరుగుతున్న ఎన్నో శాస్త్రీయ పరిశోధనల పరంపర, వాటి ఫలితాలు, వైఫల్యాలు, ఆయా రంగాలలో కృషి సల్పిన శాస్త్రవేత్తలు, ప్రభావితం చేసిన కొంత మంది మహనీయుల కృషిని మన కళ్ళ ముందు విప్పుతుంది ఈ "బిగ్ బ్యాంగ్". వంర్ధమాన కవి, రచయిత ఫిజిక్స్ అరుణ్ కుమార్ తన సాహిత్యాన్ని రెండు పాయలుగా చేసి హేతుబద్ధ కవిత్వం తోనూ, అలాగే విజ్ఞాన పరమైన వ్యాసాలతో, వర్తమాన సాహిత్య ప్రపంచానికి సుపరిచితులు. సమకాలీన విషయాలు, అందులో దాగివున్న తార్కికతపై తనదైన 'ఫిజిక్స్' శైలిలో స్పందిస్తూ రాసిన వ్యాసాలు వివిధ వార్తాపత్రికలలో వచ్చిన ఎడిటోరియల్స్ సంగ్రహణమే ఈ 'బిగ్ బ్యాంగ్'. ఈ వ్యాసాలు గత రెండు సంవత్సరాల కాలం పరిధిలోనే వచ్చినప్పటికీ, వాటి వెనుక రెండు దశాబ్దాల అనుభవాన్ని జోడిరచి శాస్త్రీయబద్ధంగా రాయడం రచయిత అరుణ్ కుమార్ సునిశిత దృష్టికి అద్దం పడుతుంది. ఈ వ్యాసాల సంపుటి వర్తమానంలోనే మనం మరచిపోతున్న అనేక మంది మేధావుల్నీ, వారి అవిష్కరణలు, ఆలోచనా విధానం తదితర విషయాలు నిరంతరం గుర్తుండేలా, వర్తమాన, భవిష్యత్ తరాలకు దిక్సూచిగా ఉండాలనే తపనే ఈ 'బిగ్ బ్యాంగ్'. అరుణ్ కుమార్ రాసిన అనేక వ్యాసాల లోంచి ఏరి కోరి అచ్చేయించిన ఈ సంపుటిలో "నా మతం సైన్స్. నేను దాన్ని ఆరాధిస్తాను" అన్న భారతరత్న సి.వి రామన్ యొక్క 'రామన్ ఎఫెక్ట్'.., అలాగే గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ సంఖ్య 1729ను గౌరవ సూచకంగా ప్రతి పేజీ హెడర్లో '1729', 'రామన్ ఎఫెక్ట్'ను ఉంచడం అరుణ్ కుమార్కు విజ్ఞాన శాస్త్రం పట్ల తనకున్న నిబద్ధతకు ఇది ఒక చిన్న ఉదాహరణ మాత్రమే. సంపుటిలో ఉన్న 47 వ్యాసాలలో ఒక దానితో ఒకటి తక్కువ, ఎక్కువ చేసి చూడడం సైన్స్ పట్ల మన కున్న జ్ఞానాన్ని బేరీజు వేసుకోవడమే అవుతుంది. శాస్త్ర, సాంకేతిక రంగాలలో దినదిన అభివృద్ధి చెందుతున్న దేశంలో, తెలిసీ తెలియని అవగాహనతో పరిశోధన రంగంపై మక్కువ పెంచుకోవాలనుకొంటున్న వారి జ్ఞాన కవాటాల్ని ఈ సంపుటి తెరుస్తుందనడంలో అతిశయోక్తి లేదు.

భారతదేశం గర్వించదగ్గ గణిత మేధావి శ్రీనివాస రామానుజం గురించి ప్రస్తుత తరంలో కాస్తో కూస్తో చదువుకున్న వాళ్ళకు తెలిసేఉంటుంది. అయితే ఈ తెలవడం, యావత్ ప్రపంచం రామానుజాన్ని గుర్తించాకే మన దేశం గుర్తించింది అనే విషయాన్ని 'విశ్వమంతా గణితమ(మా)యం' అనే వ్యాసంలో తెలిపి, రాబర్ట్ కనిగల్ 1991లో రచించిన శ్రీనివాస రామానుజన్ జీవిత చరిత్ర " " ఆధారంగా 2015లో బ్రిటిష్ దర్శ కుడు మాధ్యూ బ్రౌన్ సినిమా తీసారంటే, మనదేశంలో మేధావుల, విద్యావేత్తల, శాస్త్రవేత్తల పట్ల ఉన్న వైఖ రిలో మార్పు రావలసిన అవసరాన్ని తెలి యజేస్తూ, రామానుజన్కు భారతరత్న ప్రకటించాలని అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. "ఉదయాకాశంలోని వెలుగుల్లో చెట్లు ఎంత అందంగా కనబడతాయో మీరు ఎప్పుడైనా గమనించారా? నాకు వీటిని చూస్తూ ఉంటే స్పటిక నిర్మాణం గురించిన ఆలోచనలు వస్తుంటాయి. అందుకే విజ్ఞానం అత్యుత్తమైన, సృజనాత్మక కళారూపం" అంటూ విజ్ఞాన శాస్త్ర సారాంశం, ప్రయోగశాల పరికరాలతో వికసించదు. నిరంతర పరిశ్రమ స్వతంత్రంగా ఆలోచించే ప్రవృత్తి ఇవే విజ్ఞాన శాస్త్రాన్ని మదించి వేస్తాయన్న సి.వి రామన్ మాటలను 'విశ్వ మానవాళి సంక్షేమం సైన్స్'లో ఉటంకిస్తూ ఆసియా ఖండంలోనే ఫిజిక్స్ విభాగంలో తొలి నోబెల్ సాధించి, భారతీయ మేధాశక్తిని ప్రపంచానికి చాటిన భారత రత్న సి.వి రామన్ గురించిన విషయాలు తెలియజేస్తూ, శాస్త్ర సాంకేతిక రంగాలలో మరిన్ని పరిశోధనలను ప్రోత్సాహిస్తూ, ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యతో పాటు, మానవీయ విలువలను కూడా విద్యార్థుల్లో పెంపొందించే విద్యావిధానం ఆవశ్యకతను సూచించారు. పుస్తకాలే మన నేస్తాలని, చెట్లు మనకు ప్రాణ వాయువును అందించినట్లే, మంచి పుస్తకాలు మంచి అలోచనలను పెంపొందిస్తాయని, పుస్తకాల విశిష్టతను తెలియజేస్తూ, టాల్స్టాయ్, భగవద్గీత లాంటి రచనల నుండి స్ఫూర్తి పొందిన మహాత్మ గాంధీజీ ఆత్మకథ 'ది స్టోరీ ఆఫ్ మై ఎక్స్పెరిమెంట్స్ విత్ ట్రూత్' పుస్తకం ప్రపంచంలో ఎంతో మందికి మార్గదర్శకంగా నిలిచిందని చెబుతారు. పేపర్బాయ్ నుండి భారత రాష్ట్రపతిగా ఎదిగిన డా. అబ్దుల్ కలాం రచనలు నేటి తరం చదవాల్సిన పుస్తకాలని, జీవిత పాఠాలను నేర్పిన పుస్తకాలే మన నేస్తాలని రచయిత చెబుతారు.

"ప్రజలు నైతికంగా, సాంఘికంగా మార్చడం విద్య యొక్క ఉద్దేశ్యం అన్న డా.బి.ఆర్. అంబేద్కర్ స్ఫూర్తితో "చదువుల తల్లి- తెలంగాణ" అంటూ, అందరికీ విద్య, ఉద్యోగావకాశాలు కల్పించే ఉద్దేశంతో, "యంగ్ ఇండియా" పేరు తో సమీకృత పాఠశాలలను ప్రారంభిస్తూ, మౌలిక వసతుల కల్పనపై నిధులు కేటాయించిన తెలంగాణ ముఖ్యమంత్రి విధానాన్ని స్వాగతిస్తూ విద్యారంగం అభివృద్ధి కోసం పలు సూచనలు అంబేద్కర్ స్ఫూర్తితో.. వ్యాసంలో తెలియజేశారు. 'చిరునవ్వు చిందిస్తూ..స్ఫూర్తి జ్వాలను రగిలిస్తూ..' అనే వ్యాసం ద్వారా కేవలం ఎనిమిది రోజులు రోదసియాత్రకు బయలుదేరి, సాంకేతిక సమస్యలతో అనూహ్య పరిణామాల మధ్య 288 రోజులు రోదసిలో ఉండిపోయిన సునీతా విలియమ్స్ మరియు బుచ్ విల్మోర్ల ధైర్య సాహసాలను తెలియజేస్తూ, తిరిగి సముద్రంలో సాఫ్ట్ ల్యాండింగ్ అనంతరం చిరునవ్వులు చిందిస్తూ క్యాప్సూల్ నుండి బయటకు వచ్చిన విధానం భావి, భవిష్యత్ తరాలకు అంతులేని ఆత్మవిశ్వాసాన్ని అందించాయని చెబుతారు.

2025 జనవరి 28న శ్రీహరికోటలోని షార్ నుంచి జి.ఎస్.ఎల్.వి- ఎఫ్15 వాహక నౌక ద్వారా ఇస్రో చేసిన వందో ప్రయోగం అనంతరం "".. అంటూ ఇస్రో సోషల్ మీడియాలో పంచుకున్న విజయానందాన్ని వివరిస్తారు. భారతదేశంలో అంచెలంచెలుగా ఎదిగిన ఇస్రో పరిణామక్రమాన్ని ఈ 'ఇస్రో విన్నింగ్ సెంచరీ' వ్యాసం ద్వారా మనకు అవగతం అవుతుంది. సైకిల్పై, ఎద్దుల బండ్లపై రాకెట్ల విడిభాగాలను మోసుకెళ్ళిన స్థాయి నుండి ఒకే ప్రయోగంలో ఎంద ఉపగ్రహాలను అంతరిక్షంలోకి పంపించే స్థాయికి ఎదిగిన విధానాన్ని 'ఎలా మొదలుపెట్టాం అని కాదు..! ఎంతలా ఎదిగాం అనేదే నేటి మ్యాటర్' అంటాడు రచయిత అరుణ్ కుమార్.

23 ఆగష్టు 2023 జాతీయ యొదటి అంతరిక్ష దినోత్సవం సందర్భంగా 'భారత్ గఘ'న్ పతాక' శీర్షికతో రాసిన వ్యాసంలో, 2022 ఆగష్టు 23వ తేది సా 6.04నిలకు చంద్రయాన్-3 మిషన్ ద్వారా యావత్ ప్రపంచం ఆసక్తితో చూస్తుండగానే విక్రమ్ ల్యాండర్ చంద్రుడి దక్షిణ ధృవానికి సమీపంలో సాఫ్ట్ ల్యాండింగ్ అయిన సందర్భాన్ని మళ్ళీ కళ్ళ ముందుంచారు. ఆ విజయానికి గుర్తుగా ఆగష్టు 23 జాతీయ అంతరిక్ష దినోత్సవంగా కేంద్రం గుర్తించింది. ఈ సుదీర్ఘమైన వ్యాసంలో ఇస్రో యొక్క అంతరిక్ష ప్రయోగాల పరంపరను చక్కగా విశ్లేషించారు. భారతదేశం ప్రపంచ విజ్ఞానానికి గణితం, వైద్యశాస్త్రం, ఖగోళశాస్త్రం అందించిన విధానాన్ని, భారతీయ ఖగోళ శాస్త్రవేత్తలైన ఆర్యభట్ట, బ్రహ్మగుప్త, మహావీర, వరాహమీర, భాస్కర తదితర విశిష్ట ప్రజ్ఞావంతుల గురించి తెలియజేస్తుంది. ఆధునిక శాస్త్రవేత్తలైన విక్రమ్ సారాభాయ్, సతీష్ ధావన్, అబ్దుల్ కలామ్, మాధవన్ నాయర్ తదితరుల ప్రస్థావన తెలియజేస్తుంది. మరో వ్యాసం 'ఆర్యభట్ట 50'లో భారతదేశ తొలి ఉపగ్రహం 'ఆర్యభట్ట' 1975 ఏప్రిల్ 19న ప్రయోగించి 50 వసంతాలు పూర్తిచేసుకున్న సందర్భంగా, శాస్త్ర, సాంకేతిక రంగాలలో ఆనాటి భారతదేశ పరిస్థితిని, అప్పటి నుండి దేశం ఎదిగిన తీరు, ప్రస్తుత స్థితి, భవిష్యత్ ప్రణాళిక లాంటి విషయాలు తెలియపరిచారు.

ఈ వ్యాసాల సంపుటిలో కొన్ని సామాజిక కోణాలను రచయిత తడిమారు. హిందూ ముస్లింల ఐక్యతను కాంక్షిస్తూ 'పచ్చడి ఖుర్మాపాయసం'లో రోజు తేడాలోనే వచ్చిన ఉగాది, రంజాన్ పండుగల విశిష్టలను చెబుతూ, ఉగాది పచ్చడి, హలీమ్లు ప్రాశస్త్యంను తెలియజెప్పారు. 'మనందరిలో ఓ సచిన్ వుంటాడు' అంటూ ఆత్మవిశ్వాసంమే విజయానికి మూలం అంటూ, ప్రముఖ క్రికెటర్ సచిన్ టెండుల్కర్ జీవితాన్ని ప్రేరణగా చెబుతాడు. సుదీర్ఘ విరామం తర్వాత ఢిల్లీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన భారతీయ జనతా పార్టీ విజయాన్ని ' ఢిల్లీలో నూతన శకం ఆరంభం' అంటూ స్వాగతిస్తారు. బీసీల ఐక్యత, వివేకనంద స్వప్నం, 2025వ సంవత్సరాన్ని స్వాగతిస్తూ 'నవోదయం వైపుగా 2025' లాంటి వ్యాసాలు ఆలోచనలు రేకెత్తిస్తాయి. 'జర్నీని ప్రేమిద్దాం'లో ట్రాఫిక్ నియమాల ఆవశ్యకతపై తగు చూచనలు విలువైనవిగా ఉంటాయి. 'కేసీఆర్.. ఉద్యమ పతాక', 'నేటి తెలంగాణ రాజకీయ ముఖచిత్రం', 'రాహుల్ గాంధీ చేతిలో రాజ్యాంగం' లాంటి వ్యాసాలు వర్తమాన రాజకీయ పరిణామాలను విశదపరుస్తాయి.

మరికొన్ని వ్యాసాలు, అన్నింటినీ కలగలిపి వడకాస్తే తార్కిక బద్దమైన విజ్ఞానం మిగిలుతుంది. నేటి తరానికి తెలియని ఎన్నో విషయాలు, బహుశా స్కూల్లో కూడా బోధించని మరెన్నో ంశాలు ఈ పుస్తకంలో సంగ్రహించబడ్డాయి.పాఠశాల స్థాయి నుండి విలువైన పుస్తకంగా విద్యార్థులు ఉంచుకోదగిన పుస్తకం 'బిగ్ బ్యాంగ్'.పుస్తకాలు అవసరమైన వాళ్ళు 9394749536కు సంప్రదించండి.



వినోద్ కుత్తుం - 9634314502

# మౌనంలో దాచిన కన్నీటి కథలు 'దాస్తాన్'



మన జీవితంలో ప్రతి రోజు కొత్త అనుభవాలు, కొత్త మనుషులను పరిచయం చేస్తుంటుంది. సాహిత్యం అయితే మనం చూడని లోకాల్ని, అనుభవించని వేదనల్ని మన కళ్ల ముందుకు తెస్తుంది. నస్రీన్ ఖాన్ రచించిన దాస్తాన్ ముస్లిం మహిళల జీవితాలను సున్నితంగా ఆవిష్కరించిన కథల సంకలనం. ప్రతి కథలో భావోద్వేగాల లోతు, కుటుంబసామాజిక ఒత్తిళ్లు స్పష్టంగా కనిపిస్తాయి. ముఖ్యంగా మహిళా పాఠకులు తమ భయాలు, ధైర్యం, ఆశలను ఈ కథల్లో తమనే చూసుకున్నట్టు అనుభూతి చెందుతారు. ఈ సంకలనంలో మొత్తం 10 కథలు ఉన్నాయి. ఈ కథలు నిశ్శబ్దంలో దాగిన స్త్రీల జీవనసత్యాలను కళ్లకు కట్టినట్టుగా చూపిస్తాయి. చూపిస్తాయి."అర్ధపురుష్" కథ స్త్రీ జీవితం మోస్తున్న కుటుంబ బాధ్యతలను, సమాజం విధించే అంచనాలను సున్నితంగా ఆవిష్కరిస్తుంది. ఇంటిని నిలబెట్టే ప్రధాన శక్తి స్త్రీ అయినా, ఆమె శ్రమకు దక్కే గుర్తింపు ఎప్పుడూ తక్కువగానే ఉంటుంది. కుటుంబ అవసరాల కోసం తన కోరికలను వెనక్కి నెట్టుకుంటూ జీవించే స్త్రీ స్థితి కథలో స్పష్టంగా కనిపిస్తుంది.

జాన్ టీ, సోఫియా, మంటాజ్ వంటి పాత్రల ద్వారా స్త్రీలు ఎదుర్కొనే భావోద్వేగ, శారీరక, సామాజిక ఒత్తిళ్లు వాస్తవికంగా ప్రతిబింబించాయి. కుటుంబానికి పురుషుడే ఆధారం అన్న మూసబద్ధమైన భావనను ప్రశ్నిస్తూ, స్త్రీ కూడా సమాన భాగస్వామి అని కథ స్పష్టం చేస్తుంది. ఇది స్త్రీల కనిపించని శ్రమకు, మౌన త్యాగాలకు సాహిత్య రూపం ఇచ్చిన సామాజిక చైతన్య కథ.

"నయాదౌర్" కథ ఒక మహిళ అంతరంగ యాత్ర. ప్రేమతో మొదలైన సబా జీవితం, కాలక్రమేణా భర్త జునైద్ని నియంత్రణలో తన స్వరాన్ని కోల్పోతూ మౌనంగా మారుతుంది. ఇంటిని నిలబెట్టే బాధ్యత మోస్తూనే, తన అభిరుచులు, కోరికలు నెమ్మదిగా కరిగిపోవడం కథలో సున్నితంగా ఆవిష్కృతమవుతుంది. భర్త, భార్య సంబంధాల్లో అధికారం ఎలా ఒకరి చేతిలో కేంద్రీకృతమవుతుందో, ఆ మౌనం ఎలా స్త్రీని లోపలినుంచి గాయపరుస్తుందో రచయిత్రి సహజంగా చూపిస్తారు. చివర్లో సబా తీసుకునే నిర్ణయం కేవలం వ్యక్తిగత విముక్తి కాదు, మహిళ స్వీయగౌరవానికి ప్రతీకగా నిలుస్తుంది. ఇది మౌనం నుంచి ధైర్యానికి దారి తీసిన ఒక స్త్రీ కథ.

"పంచీ ఔర్ పింజ్రా" కథ ఒక స్త్రీ మౌనంలో దాగిన వేదనను, కుటుంబసమాజం పేరుతో ఆమెపై కట్టిన సంకెళ్లను హృదయాన్ని తాకేలా ఆవిష్కరిస్తుంది. షెహనా తన జీవితంలో ఎదుర్కొనే అత్తింటి కుట్రలు, కుటుంబ ఒత్తిళ్లు, తండ్రి తీసుకున్న తప్పు నిర్ణయాల మధ్య నలిగిపోతున్నా, ఆమె మౌనం బలహీనతగా కాకుండా ఒక రకమైన బలంగా రూపుదిద్దుకుంటుంది. ఈ కథలో సంభాషణలకన్నా నిశ్శబ్దాలే ఎక్కువగా మాట్లాడతాయి. ప్రతి నిశ్శబ్దం ఒక ఆర్తనాదంగా, ఒక ప్రశ్నలా పాఠకుడిని వెంటాడుతుంది. స్త్రీకి కుటుంబం కల్పించే భద్రతే కొన్నిసార్లు ఆమెకు పంజరంగా మారుతుందన్న వాస్తవాన్ని రచయిత్రి సహజంగా చూపిస్తారు. "పంచీ ఔర్ పింజ్రా" స్త్రీ మౌనానికి లోతైన అర్థాన్ని ఇచ్చే, మానవ సంబం ధాలపై ఆలోచింపజేసే సామాజిక చైతన్య కథ.ధూప్ చావ్" కథ ఒక చిన్నారి హృదయంలోని వెలుగును, జీవితపు నీడలను అత్యంత సున్నితంగా ఆవిష్కరిస్తుంది. ఆకలి, పేదరికం, అమ్మ ఆందోళనలు ఈ అన్నింటి మధ్య పెరుగుతున్న చిన్నారి మనసు ఎప్పటికీ పూర్తిగా చీకట్లో మునగదు. ఆ అమాయకత్వంలోనే ఒక మౌనమైన బాధ, ప్రేమను కోల్పోతామన్న భయం దాగి ఉంటుంది."తిన్నాను" అన్న చిన్నారి అబద్ధం ఆకలికన్నా పెద్ద కథను చెబుతుంది. పాఠశాలకు వెళ్లే దారి, రెండు జడలు, చిన్న చిన్న ఆశలు ఇవి అన్నీ కలిసి జీవితంలోని ధూప్చావ్లను కవితలా చిత్రిస్తాయి. రచయిత్రి ఎక్కడా అతిశయానికి పోకుండా, సాధారణ దృశ్యాల ద్వారానే లోతైన భావోద్వేగాన్ని పండిస్తారు. "ధూప్ చావ్" చిన్నారి ప్రపంచంలోని అమాయకత్వం, బాధ, ఆశలను ఒకే ఫ్రేమ్లో నిలబెట్టిన హృదయస్పర్శిత కథ.

"పాన్" కథ చిన్న వయసు స్నేహాల సున్నితత్వాన్ని, అనుమానాలు, భయాలు ఎలా ఆ హృదయాలను గాయపరుస్తా యో ఎంతో సహజంగా చూపిస్తుంది. పిల్లల ప్రపంచంలో ప్రేమ, స్నేహం ఎంత నిర్మలంగా ఉంటాయో, పెద్దల మాటలు, అపోహలు ఆ నిర్మలత్వాన్ని ఎలా కలుషితం చేస్తాయో ఈ కథలో స్పష్టంగా కనిపిస్తుంది. సమ్రీన్, రమ్య, రిజ్వానా, అబ్బాస్, సమీనా వంటి పాత్రల ద్వారా స్కూల్ జీవితం, బెంచ్ల మధ్య పుట్టే స్నేహాలు, చిన్న చిన్న అపార్థాలు జీవంతో నిలుస్తాయి. పిల్లలు ఎదుర్కొనే సమస్యలు, భయాలు, పరిరక్షణ భావం కథను మరింత నమ్మదగినదిగా మారుస్తాయి. చివరికి సమస్యల పరిష్కారం, భయాల నుంచి విముక్తి మానవ సంబంధాల లోతును గుర్తు చేస్తాయి. "పాన్" పిల్లల అమాయక ప్రపంచాన్ని, మానవ సంబంధాల సున్నితత్వాన్ని మృదువుగా తాకే కథ.

"భరోసా" కథ వృద్ధాప్యపు నిశ్శబ్ద వేదనను, తల్లిదండ్రుల అసహాయతను హృదయాన్ని తాకే రీతిలో ఆవిష్కరిస్తుంది. పిల్లల జీవితాల్లో తాము నెమ్మదిగా పక్కకు నెట్టబడుతు న్నామన్న భావన, ప్రేమ కోరుకోలేని సంకోచం ఈ అంతరంగ సంఘర్షణ కథంతా మౌనంగా ప్రవ హిస్తు ంది. ఆరోగ్యం క్షీణిస్తుంటే పెరుగుతున్న భయాలు, భారంగా మారకూడదన్న తపన, కొంచెం సమయం, ఒక మాట, ఒక స్పర్శ కోసం ఎదురుచూడటం ఇవి అన్నీ చాలా సహజంగా చిత్రించబడ్డాయి. కూతురు పాత్రలో కనిపించే బాధ్యత, ప్రేమ, అలసట కథకు కేంద్ర బిందువుగా నిలుస్తాయి. కొడుకుల నిర్లక్ష్యం, అత్తింటి చల్లని వాతావ రణం వృద్ధుల ఒంటరితనాన్ని మరింత స్పష్టంగా అనుభూతి చెందజే స్తాయి. "భరోసా" ప్రేమంటే మాటలే కాదు ఉనికి, సమయం, తోడుం డటం అని గుర్తు చేసే సున్నితమైన భావోద్వేగాలతో నిండిన కథ.

"దిశ మార్చుకున్న గాలి" కథ ఆడపిల్లలు ఎదుర్కొనే దుఃఖాలు, కట్నం అనే మృగం సృష్టించే హింస, కుటుంబాల్లో పేరుకుపోయిన పితృస్వామ్యపు చీకట్లను గట్టిగా ప్రశ్నిస్తుంది. జైనబ్ జీవితంలో చోటుచేసుకునే అవమానాలు, శారీరక, మానసిక హింస ఆమెను నలిపినా, ఆమె లోపల దాగిన ధైర్యం కథకు ప్రాణంగా మారుతుంది. మూడు నెలల గర్భంతోనే బాధను భరిస్తూ, తన బిడ్డను ప్రేమతో కాపాడుకునే జైనబ్ పోరాటం హృదయాన్ని కదిలిస్తుంది. ముంతాజ్ పాత్ర ద్వారా సమాజం పేరుతో స్త్రీపై మోపే పరువు, భయం, అత్తింటి నియమాల బంధనాలు స్పష్టంగా ప్రతిఫలిస్తాయి. బాధతో నిండిన కథనం మధ్యలోనూ, చివర్లో కనిపించే ఆశ, మారుతున్న కాలపు సంకేతం కథకు వెలుగునిస్తుంది. "దిశ మార్చుకున్న గాలి" ఆడపిల్లల బలం, స్వీయగౌరవం, మార్పు సాధ్యమనే నమ్మకాన్ని నూర్పించే సామాజిక చైతన్య కథ.

దాస్తాన్ స్త్రీల జీవితాలను కన్నీటి కథలుగా కాక, ఆలోచింపజేసే మానవీయ అనుభూతులుగా ఆవిష్కరిస్తుంది. కుటుంబం, సంప్రదాయం, మతం పేరుతో స్త్రీపై మోపబడే బాధ్యతలు ఆమె వ్యక్తిత్వాన్ని ఎలా సంకుచితం చేస్తాయో నస్రీన్ ఖాన్ సున్నితమైన భాషతోనే కానీ గాఢమైన బలంతో ఈ జీవితసత్యాలను ఆవిష్కరిస్తారు. ఇంటిని నిలబెట్టే శక్తి స్త్రీ అయినా, ఆ శక్తికి సమాజం ఇచ్చే గుర్తింపు దక్కకపోవడమే ఈ కథల అంతర్లీన ప్రశ్న. మౌనంగా భరించడమే స్త్రీ విధి కాదని, స్వీయగౌరవమే మార్పుకు తొలి అడుగు అన్న సందేశాన్ని నిశ్శబ్దమైన భాషలో లోతుగా ఆవిష్కరించే సంకలనం దాస్తాన్. చక్కటి కథల సంపుటిని అందించిన నస్రీన్ ఖాన్ కు అభినందనలు.

ఈ పుస్తకం కావలసినవారు 970597222, 984988773 నంబర్ను సంప్రదించగలరు. అన్ని ప్రముఖ బుక్షాప్లలో లభించును. వెల: 200/-

**పుస్తక సమీక్షకులు: గాజోజి శ్రీనివాస్ 9948483560 .**

**పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ : suryaeditpage@gmail.com**

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# బిజినెస్

## రిలయన్స్ ఫౌండేషన్ స్కాలర్‌షిప్స్




ఉన్నత విద్య అభ్యసించే విద్యార్థుల కోసం రిలయన్స్ ఫౌండేషన్ ఏటా స్కాలర్‌షిప్స్ ఇస్తోంది. మెరిట్-కమ్-మీన్స్ ప్రమాణాల ఆధారంగా రిలయన్స్ ఫౌండేషన్ అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థులకు రూ.2 లక్షలు, పీజీ విద్యార్థులకు రూ.6 లక్షల స్కాలర్‌షిప్‌ను ఇవ్వనుంది. తాజాగా 2025-26లో రిలయన్స్ ఫౌండేషన్ స్కాలర్‌షిప్‌నకు ఎంపికైనవిద్యార్థుల పేర్లు ఇవాళ ప్రకటించింది. రిలయన్స్ వ్యవస్థాపకుడు ధీరూభాయ్ అంబానీ 93వ జయంతి (డిసెంబరు 27న) సందర్భంగా రిలయన్స్ ఫౌండేషన్ అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్ స్కాలర్‌షిప్ ప్రోగ్రామ్ ఫలితాలు (2025-26) విడుదలయ్యాయి. 5000 మంది యూజీ, వంద మంది పీజీల విద్యార్థులు ఈ స్కాలర్‌షిప్ ప్రోగ్రామ్‌కు ఎంపికయ్యారు. దీంతో ఇప్పటి వరకు రిలయన్స్ ఫౌండేషన్ స్కాలర్‌షిప్ ప్రోగ్రామ్ కు ఎంపికైన వారి సంఖ్య 33,471కు చేరింది.

**1,25,000 మందిలో 5100 మంది ఎంపిక**

15,544 విద్యా సంస్థల్లో చదువుతున్న 1,25,000 విద్యార్థులు ఈ పరీక్షకు దరఖాస్తు చేయగా 5100 మంది స్టూడెంట్స్ స్కాలర్‌షిప్స్‌కు ఎంపిక చేసింది. ఈ విద్యా సంవత్సరంలో ఎంపికైన స్కాలర్లు 28 రాష్ట్రాలు, 4 కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన వారు ఉన్నారు. 5000 అండర్ గ్రాడ్యుయేట్ స్కాలర్లలో 48 శాతం అమ్మాయిలు కాగా, 52 శాతం పురుషులు ఉన్నారు. 146 మంది దివ్యాంగులు ఈ స్కాలర్‌షిప్‌నకు ఎంపికయ్యారు. రిలయన్స్ ఫౌండేషన్ స్కాలర్‌షిప్‌లు 2025-26 ఫలితాలను వెబ్‌సైట్‌లో చేసుకోవచ్చు.

"భారతదేశ యువత (విద్యార్థులు) అద్భుతమైన కృషి, ప్రతిభను కనబర్చారు. మా స్కాలర్‌షిప్‌లు వారి విద్యా ప్రయాణాన్ని వేగవంతం చేయడానికి ఆర్థిక గ్రాంట్లను అందిస్తాయి. అలాగే విద్యార్థులకు మా గైడెన్స్ తప్పకుండా ఉంటుంది. మా రిలయన్స్ ఫౌండేషన్ స్కాలర్లు వారు ఎంచుకున్న విభాగాలలో మంచి పరిణతి, విశ్వాసాన్ని ప్రదర్శిస్తారు. అద్భుతమైన వృత్తిపరమైన లక్ష్యాలను చేరుకుంటారు. వారి ప్రయాణంలో మద్దతుగా ఉండడం మా అదృష్టం. 5,100 మంది అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్ స్కాలర్లకు కొత్త బృందాన్ని స్వాగతిస్తున్నాం. రిలయన్స్ ఫౌండేషన్ అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్ స్కాలర్‌షిప్‌ల ద్వారా విద్యార్థులు తమ సామర్థ్యాన్ని ఉపయోగించి భారతదేశ అభివృద్ధిలో ప్రముఖ పాత్ర పోషించేందుకు వారిని ప్రోత్సహిస్తున్నాం" అని రిలయన్స్ ఫౌండేషన్ ప్రతినిధి ఒకరు తెలిపారు.

**పేద కుటుంబాల విద్యార్థులే అధికం**

ఈ ఏడాది 83 శాతం మంది స్కాలర్లు వార్షిక ఆదాయం రూ.2.5 లక్షల కంటే తక్కువ కలిగిన కుటుంబాల నుంచి వచ్చినవారే. 97 శాతం అండర్ గ్రాడ్యుయేట్ స్కాలర్లు ప్రవేశ పరీక్షలో 90శాతానికి పైగా మార్కులు తెచ్చుకున్నవారే ఉన్నారు. అత్యంత పోటీ ఉన్న ఈ స్కాలర్‌షిప్ ప్రోగ్రామ్‌కు 5100 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. ఎంపికైనవారికి కోర్సు పూర్తయ్యేంత వరకు ఆర్థిక ప్రోత్సాహం అందుతుంది. అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థులకు రూ. 2 లక్షలు, పీజీ విద్యార్థులకు రూ. 6 లక్షల స్కాలర్‌షిప్ లభించనుంది. ఈ డబ్బు వారి చదువు కోసం ఉపయోగపడనుంది. స్కాలర్‌షిప్‌ను ట్యూషన్ లేదా హాస్టల్ ఫీజు, ల్యాప్‌టాప్, అకడమిక్ బుక్స్, కోర్సుల కోసం ఉపయోగించుకోవచ్చు. వీరికి రిలయన్స్ ఫౌండేషన్ నుంచి కెరీర్ పరమైన సహకారాలు అందుతుంది. ఏటా కొంత మొత్తాన్ని విద్యార్థి బ్యాంకు ఖాతాలో జమ చేస్తుంది. నగదు ప్రోత్సాహంతోపాటు సాఫ్ట్ స్కిల్స్ శిక్షణ, వర్క్ షాప్స్, అలుమ్ని నెట్ వర్క్‌తో అనుసంధానం మొదలైనవన్నీ అదనంగా అందుతాయి. ఇతర స్కాలర్‌షిప్‌లు పొందుతున్నవారు దీనికి ఎంపికైనా ఫర్వాలేదు. వారికి ఈ స్కాలర్‌షిప్ కూడా అందుతుంది. రాబోయే పదేళ్లలో 50,000 మంది విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను అందించాలని రిలయన్స్ ఫౌండేషన్ 2022లో లక్ష్యాన్ని పెట్టుకుంది. ధీరూభాయ్ అంబానీ 90వ జయంతి సందర్భంగా అప్పట్లో నీతా అంబానీ ఈ ప్రతిజ్ఞ చేశారు. ఈ విద్యా కార్యక్రమం యువత ప్రతిభను వెలికితీయడంలో, వారిని అగ్రగాములుగా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తోంది. ఈ క్రమంలో అప్పటి నుంచి ఏటా 5100 మంది యూజీ, పీజీ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను ఇస్తోంది.

## విజయ్ సేల్స్‌లో 'ఆపిల్ డేస్'



ఆపిల్ షాపింగ్ బోనంజా డిసెంబర్ 28, 2025 నుండి జనవరి 04, 2026 వరకు అందుబాటులో ఉంటుంది. తాజా ఐఫోన్ ఎయిర్, ఐఫోన్ 17 ప్రో %డ% 17 ప్రో మాక్స్ సిరీస్, ఐఫోన్ 17, మ్యాక్‌బుక్‌లు, ఐప్యాడ్లు మరియు ఆపిల్ వాచీలపై అద్భుతమైన ఆఫర్లను పొందండి. ఐఫోన్ 16, ఐఫోన్ 16ఈ, ఐఫోన్ 15 మోడళ్లపై భారీ డిస్కౌంట్లు . అద్భుతమైన ధర రూ. 90,990 వద్ద తాజా ఐఫోన్ ఎయిర్ పొందండి. ఈ ధరలో ఐసీఐసీఐ మరియు ఇతర ఎంపిక చేసిన బ్యాంక్ కార్డులపై రూ. 4,000 వరకు తక్షణ తగ్గింపు ఉంటుంది. ఐఫోన్ 17 ప్రారంభ ధర రూ. 82,900. ఐఫోన్ 17 కొనుగోలుపై ఫ్లాట్ %×% 3,000 విలువైన MyVS రివార్డ్ లాయల్టీ పాయింట్ల ప్రయోజనాన్ని పొందండి. అదనంగా, విజయ్ సేల్స్ స్టోర్లలో, ఐసిఐసిఐ మరియు ఇతర ఎంపిక చేసిన బ్యాంక్ కార్డులపై రూ. 4,000 వరకు తక్షణ తగ్గింపును పొందవచ్చు. ఐఫోన్ 17 ప్రో ప్రారంభ ధర రూ. 121,490 కాగా, ఐఫోన్ 17 ప్రో మాక్స్ ప్రారంభ ధర రూ. 134,490. ఈ ధరల్లో ఐసిఐసిఐ మరియు ఇతర ఎంపిక చేసిన బ్యాంక్ కార్డులపై రూ. 4,000 వరకు తక్షణ తగ్గింపు ఉంటుంది. ఐఫోన్ 16 ధర రూ. 57,990 కాగా, ఐఫోన్ 16 ప్లస్ ధర రూ. 64,490. రూ. 46, 990 ప్రారంభ ధరతో ఐఫోన్ 16E లభిస్తుంది. ఈ ధరలలో ఐసిఐసిఐ మరియు ఇతర ఎంపిక చేసిన బ్యాంక్ కార్డులపై రూ. 5,000 వరకు తక్షణ తగ్గింపు ఉంటుంది.

## ఏకీకృత టారిఫ్ పునరుద్ధరించిన పి ఎన్ జి ఆర్ బి



డిసెంబర్, 2025: పెట్రోలియం మరియు సహజ వాయువు నియంత్రణ బోర్డు ఏకీకృత టారిఫ్‌ను సవరించిన నేపథ్యంలో, థింక్ గ్యాస్ నెల్లూరు, తిరుపతి-చిత్తూరు మరియు వైఎస్ఆర్ కడప-అన్నమయ్య-శ్రీ సత్యసాయి-అనంతపురం జిల్లాలలో పిన్ జి ధరలను తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. దీనితో ఈ ప్రాంతంలోని కుటుంబాలకు స్వచ్ఛమైన వంట మరింత సరసమైనదిగా మారింది. సవరించిన ధరలు 2026 జనవరి 1 నుండి అమల్లోకి వస్తాయి. సవరించిన ధరల వల్ల గృహ ఖర్చులలో ఆదా పెరుగుతుంది మరియు రోజువారీ వంటకు మరింత ఆర్థికంగా మద్దతు లభిస్తుంది. ఈ పరిణామంపై థింక్ గ్యాస్ చీఫ్ మార్కెటింగ్ & కమర్షియల్ ఆఫీసర్ వినుకుమార్ బాలకృష్ణన్ మాట్లాడుతూ, "పెట్రోలియం మరియు సహజ వాయువు నియంత్రణ బోర్డు ఏకీకృత టారిఫ్‌ను సవరించడం వల్ల మేము మెరుగైన ధరలను వినియోగదారులకు అందించగలుగుతున్నాము. ఇది గృహాలు వంట ఖర్చులను మరింత సమర్థవంతంగా నిర్వహించుకోవడానికి సహాయపడుతుంది మరియు మెరుగైన ఇంధన ఆర్థిక వ్యవస్థతో CNG వినియోగదారులకు మద్దతు ఇస్తుంది." అన్నారు.

## ఆర్ఎస్‌బి రిటైల్ ఇండియాకు ఐపీఓ కోసం సెబీ ఆమోదం




ప్రీమియం, మిడ్-ప్రీమియం మరియు వాల్యూ కస్టమర్ విభాగాలకు జాతి దుస్తులు, రోజువారీ సాధారణ దుస్తులు మరియు ఫార్మల్ దుస్తులను అందించే ప్రముఖ మల్టీ-ఫార్మాట్ దుస్తుల రిటైలర్ అయిన ఆర్ఎస్‌బి రిటైల్ ఇండియా లిమిటెడ్, ఇనీషియల్ పబ్లిక్ ఆఫరింగ్ (ఐపీఓ) ద్వారా నిధులను సమీకరించడానికి సెబీ నుండి అనుమతి పొందింది. ఈ విషయాన్ని మూలధన మార్కెట్ల నియంత్రణ సంస్థ మంగళవారం వెల్లడించింది. డ్రాఫ్ట్ రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్ ప్రకారం, హైదరాబాద్‌కు చెందిన ఈ కంపెనీ ప్రతిపాదిత ఐపీఓలో రూ. 500 కోట్ల వరకు ఈక్విటీ షేర్ల కొత్త ఇష్యూ మరియు విక్రయించే వాటాదారుల ద్వారా 2.98 కోట్ల ఈక్విటీ షేర్ల వరకు ఆఫర్ ఫర్ సేల్ OFS) ఉంటాయి. ఆర్ఎస్‌బి రిటైల్ కొత్త ఇష్యూ ద్వారా వచ్చే నికర ఆదాయంలో రూ. 275 కోట్లను కంపెనీ తీసుకున్న కొన్ని రుణ సౌకర్యాల తిరిగి చెల్లింపు/ముందస్తు చెల్లింపు కోసంబీ రూ. 118 కోట్లను ఆర్. ఎస్. బ్రదర్స్ మరియు సౌత్ ఇండియా షాపింగ్ మాల్ ఫార్మాట్ల కింద కొత్త స్టోర్లను ఏర్పాటు చేయడానికిబీ మరియు మిగిలిన మొత్తాన్ని సాధారణ కార్పొరేట్ అవసరాల కోసం ఉపయోగించాలని ప్రతిపాదించింది. మోతీలాల్ ఓస్వాల్ ఇన్వెస్ట్‌మెంట్ అడ్వైజర్స్ లిమిటెడ్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ మరియు ఐఐఎఫ్ఎల్ క్యాపిటల్ సర్వీసెస్ లిమిటెడ్ ఈ ఇష్యూకు బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నాయి.

## నేడు తెలుగు రాష్ట్రాల్లో పెట్రోల్, డీజిల్ ధరలు

పెట్రోల్, డీజిల్ ధరలు గత కొంతకాలంగా స్థిరంగా కొనసాగుతున్నాయి. అయితే రీసెంట్‌గా దేశవ్యాప్తంగా లీటర్ పెట్రోల్, డీజిల్ ఎక్సైజ్ డ్యూటీని రూ.2 పెంచుతూ కేంద్ర ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. దీంతో వాహనదారులు ఆందోళనకు గురి అయ్యారు. కానీ, పెరిగిన



పెట్రోల్, డీజిల్ ధరలపై కేంద్ర ప్రభుత్వం క్లారిటీ ఇచ్చింది. పెరిగిన ధరల ప్రభావం ప్రజలపై ఉండదని స్పష్టం చేసింది. ఎక్సైజ్ సుంకాన్ని ఆయిల్ కంపెనీలే భరిస్తాయని పేర్కొంది. దీంతో వాహనదారులు ఊపిరిపీల్చుకున్నారు. అయితే ప్రతి నెల ఒకటో తారీకున అయిన వీటి ధరల్లో మార్పులు జరుగుతాయి ఏమో అని వాహనదారులు ఎంతో ఆశపడ్డారు. కానీ, ఈ నెలలో కూడా ధరల్లో ఎలాంటి మార్పులు జరగకపోవడంతో వారికి నిరాశే మిగిలింది. ఈ నేపథ్యంలో ఈరోజు పెట్రోల్, డీజిల్ ధరలు ఎలా ఉన్నాయో ఇప్పుడు తెలుసుకుందాం..

## గణనీయంగా తగ్గిన క్రెడిట్ కార్డుల ఖర్చులు

ఈ ఏడాది నవంబర్ నెలకు సంబంధించి క్రెడిట్ కార్డుల ఖర్చులు గణనీయంగా తగ్గాయి.



అంతకుముందు సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో వస్తు, సేవల పన్ను(జీఎస్టీ) రేట్ల తగ్గింపు, పండగ సీజన్ డిమాండ్ కారణంగా రెండు నెలల్లోనూ రూ.రెండు లక్షల కోట్ల క్రెడిట్ కార్డు వ్యయం నమోదైంది. మొత్తం క్రెడిట్ కార్డు ఖర్చులు నెలవారీగా రూ.2540 కోట్లు తగ్గి రూ.1.88 లక్షల కోట్లకు చేరుకున్నాయి. అయితే.. గతేడాదితో పోలిస్తే 11.5 శాతం పెరగడం విశేషం. అన్ని ప్రధాన కార్డ్ జారీదారులు నెలవారీగా ఖర్చుల్లో తగ్గుదల చూశాయి. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ క్రెడిట్ కార్డుల వ్యయం 10 శాతం, యాక్సిస్ బ్యాంక్(15.9 శాతం), ఐసీఐసీఐ బ్యాంక్(15.8 శాతం), స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(15.2 శాతం) తగ్గినట్టు పేర్కొన్నాయి. కానీ, ఫెడరల్ బ్యాంక్ నవంబర్‌లో నెలవారీగా క్రెడిట్ కార్డుల వ్యయం 8శాతం పెరిగి రూ.41 కోట్లకు చేరుకున్నాయి. సాధారణంగా పండగ సీజన్‌లో బ్యాంకులు, ఇతర ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లు అందించే వివిధ ఆఫర్లు, డిస్కౌంట్లు, క్యాష్‌బ్యాక్‌ల కారణంగా క్రెడిట్ కార్డ్ వ్యయం గరిష్ట స్థాయికి చేరుకుంటాయి. ఆ తర్వాతి నెలలో ఈ ఆఫర్లు లేకపోవడం మూలంగా క్రెడిట్ కార్డు వ్యయంలో క్షీణత కనిపిస్తుందని పరిశ్రమ వర్గాలు పేర్కొంటున్నాయి.

## ఎల్ ఐ సీ న్యూ జీవన్ శాంతి ప్లాన్ - జీవితాంతం గ్యారెంటీడ్ పెన్షన్

ఉద్యోగం, లేదా ఇతర పనులు, వ్యాపారాలు చేసుకునే వారు తమ ఆదాయంలోని కొంత మొత్తాన్ని పొదుపు చేయాలని భావిస్తుంటారు. నేడు చేసే సేవింగ్స్ భవిష్యత్ ఆర్థిక కష్టాలను దూరం చేస్తుంది. రిటైర్మెంట్ తర్వాత స్థిరమైన ఆదాయం కావాలని చాలా మంది కోరుకుంటారు. మార్కెట్ రిస్క్ లేకుండా, జీవితాంతం గ్యారెంటీడ్ పెన్షన్ అందించే ప్లాన్‌లలో భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్ఐసీ) అందిస్తున్న న్యూ జీవన్ శాంతి ప్లాన్ ముందువరుసలో ఉంది. ఇది ఒక సింగిల్ ప్రీమియం డిఫర్డ్ యాన్యుటీ ప్లాన్. ఒక్కసారి లంప్‌సమ్ మొత్తం చెల్లించి, ఎంచుకున్న డిఫర్మెంట్ పీరియడ్ తర్వాత జీవితకాలం పెన్షన్ పొందవచ్చు. రూ. 100000 పెన్షన్ పొందే అవకాశం కూడా ఉంది. న్యూ జీవన్ శాంతి పథకం ఒక యాన్యుటీ ప్లాన్. దానిని తీసుకునే సమయంలో మీ పెన్షన్‌ను సెట్ చేసుకోవచ్చు. ఆ తర్వాత మీరు జీవితాంతం అదే నెలవారీ పెన్షన్‌ను పొందుతారు. %ూ×జ% న్యూ జీవన్ శాంతి ప్లాన్ లాక్-ఇన్ వ్యవధి ఐదు సంవత్సరాలు. అంటే మీ ఏకమొత్తం పెట్టుబడి తర్వాత, ఆ మొత్తం ఐదు సంవత్సరాల పాటు లాక్ ఇన్ అవుతుంది. దీని తరువాత, మీ పెట్టుబడి ఆధారంగా మీకు నెలవారీ పెన్షన్ లభిస్తుంది. ఈ ఎల్ఐసీ పథకంలో కనీస పెట్టుబడి రూ.1.5 లక్షలు. కానీ ఎంతైనా పెట్టుబడి పెట్టొచ్చు. మీరు ఎంత ఎక్కువ పెట్టుబడి పెడితే, మీ పెన్షన్ అంత ఎక్కువగా అందుకోవచ్చు.

ఈ ఎల్ ఐసి ప్లాన్ రెండు ఆప్షన్స్ లో అందుబాటులో ఉంది. సింగిల్ లైఫ్ కోసం డిఫర్డ్ యాన్యుటీ, జాయింట్ లైఫ్ కోసం డిఫర్డ్ యాన్యుటీ.. భార్యాభర్తలు లేదా ఇద్దరు వ్యక్తులకు పెన్షన్ (ఒకరు మరణించినా మిగతావారికి కొనసాగుతుంది). పాలసీదారుడు జీవితాంతం పెన్షన్ పొందుతూనే ఉంటాడు. అయితే, పాలసీదారుడు ఏదైనా కారణం వల్ల మరణించి, సింగిల్ లైఫ్ ప్లాన్ కోసం వాయిదా యాన్యుటీని కలిగి ఉంటే, అతని ఖాతాలో జమ చేసిన డబ్బు పత్రాలలో పేర్కొన్న నామినీకి అందిస్తారు. అయితే, ఉమ్మడి లైఫ్ ప్లాన్ కోసం వాయిదా యాన్యుటీని ఎంచుకున్న పాలసీదారులలో ఒకరు మరణిస్తే, పెన్షన్ సౌకర్యం మరొకరికి వస్తుంది. అయితే, ఇద్దరు వ్యక్తులు మరణించినట్లయితే, మొత్తం డబ్బు నామినీకి అందిస్తారు.

**వయోపరిమితి, ఇతర ప్రయోజనాలు**

ఈ ఎల్ ఐసి పాలసీ తీసుకోవడానికి వయోపరిమితి 30 నుంచి 79 సంవత్సరాలు. ఈ పథకంలో రిస్క్ కవర్ లేనప్పటికీ, అనేక ప్రయోజనాలు ఉన్నాయి. ఉదాహరణకు, ఎల్ ఐసి ఈ పెన్షన్ ప్లాన్ తీసుకున్న తర్వాత, మీరు ఎప్పుడైనా దానిని సరెండర్ చేయవచ్చు. దీనితో




పాటు, ఒకసారి పెట్టుబడి పెట్టిన తర్వాత, మీరు కోరుకున్న కాలపరిమితిలో పెన్షన్ పొందవచ్చు. అంటే మీరు కోరుకుంటే, మీరు ప్రతి నెలా మీ పెన్షన్ తీసుకోవచ్చు, మీరు కోరుకుంటే, మీరు దానిని మూడు నెలల్లో లేదా ఆరు నెలల్లో లేదా సంవత్సరానికి ఒకేసారి తీసుకోవచ్చు.

**1 లక్ష వార్షిక పెన్షన్**

%ూ×జ% న్యూ జీవన్ శాంతి ప్లాన్‌ను పరిశీలిస్తే, 55 ఏళ్ల వ్యక్తి ఈ ప్లాన్‌ను కొనుగోలు చేసేటప్పుడు రూ. 11 లక్షలు డిపాజిట్ చేసి, దానిని ఐదు సంవత్సరాలు కలిగి ఉంటే, ఈ ఏకమొత్తం పెట్టుబడి ద్వారా రూ. 1,01,880 కంటే ఎక్కువ వార్షిక పెన్షన్ పొందవచ్చు. ఆరు నెలల పెన్షన్ రూ. 49,911, నెలవారీ పెన్షన్ రూ. 8,149. కనీసం రూ.1.5 లక్షల పెట్టుబడితో కూడా, మీరు రూ.1,000 గ్యారంటీ పెన్షన్ పొందవచ్చు.

# డిఫెన్స్ ఉత్పత్తుల తయారీకి అదానీ రెడీ

**ఏకంగా రూ.1.8 లక్షల పెట్టుబడులు!-స్వదేశీ సామర్థ్యాలను బలోపేతం చేసేందుకు కృషి -శిక్షణ మౌలిక వసతుల కల్పనపై పెట్టుబడులు**

రక్షణ రంగ ఉత్పత్తుల తయారీపై వచ్చే సంవత్సరం (2026లో) రూ.1.8 లక్షల కోట్లను పెట్టుబడి పెట్టాలని అదానీ గ్రూప్ యోచిస్తోంది. ప్రత్యేకించి మానవ రహిత ఆయుధాలు (డ్రోన్లు), అత్యాధునిక గైడెడ్ ఆయుధాల (క్షిపణులు) తయారీ విభాగాల్లో భారతదేశ స్వదేశీ సామర్థ్యాలను బలోపేతం చేయాలని కంపెనీ భావిస్తున్నట్లు తెలుస్తోంది. రక్షణ రంగ సంబంధిత సెన్సర్లు, ఎలక్ట్రానిక్స్, ఏఐ ఆధారిత కార్యకలాపాలు, ఆయుధ వ్యవస్థల నిర్వహణ, మరమ్మతులు - పునరుద్ధరణ, శిక్షణ మౌలిక వసతుల కల్పనపై పెట్టుబడులు పెట్టాలని అదానీ గ్రూప్ భావిస్తోంది. తద్వారా భారతదేశ భవిష్యత్ రక్షణ రంగ సామర్థ్యాలను మెరుగుపర్చడంలో కీలక పాత్ర పోషించాలనే లక్ష్యాన్ని పెట్టుకున్నామని ఆ కంపెనీ అధికార వర్గాలు తెలిపాయి. భారత వాయుసేన, నౌకాదళం, ఆర్మీలు వినియోగించే మానవ రహిత ఆయుధ వ్యవస్థల్లో సెన్సర్లు, సాఫ్ట్‌వేర్, భద్రతా నెట్‌వర్క్‌లను వినియోగిస్తుంటారు. వీటితో ముడిపడిన సేవలపైనా ఇక తమ ఫోకస్ ఉంటుందని అదానీ గ్రూప్ అంటోంది.

**'ఆపరేషన్ సిందూర్ వేళ ఆర్డర్లు'**

2025లో 'ఆపరేషన్ సిందూర్' వేళ చాలా రకాల సైనిక హార్డ్‌వేర్లను 'అదానీ డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్' నుంచి భారత రక్షణ శాఖ కొనుగోలు చేసిందని అదానీ గ్రూప్ గుర్తు చేసింది. ఆ టైంలో 450 కేజీల పేలుడు సామగ్రిని మోసుకెళ్లగల 'దృష్టి 10 స్టార్‌లైనర్' డ్రోన్లను భారత నేవీ, ఆర్మీ తమ నుంచి కొన్నాయని కంపెనీ తెలిపింది. 36 గంటల పాటు గగనతలంలోనే ఉంటూ నిఘా, పర్యవేక్షణ విధులను నిర్వర్తించే సామర్థ్యం ఈ డ్రోన్లకు ఉందని పేర్కొంది. శత్రు డ్రోన్లను దూరం నుంచే గుర్తించి కూల్చేయగల అగ్నిక సూసైడ్ డ్రోన్లను తాము తయారుచేశామని, వాటితో ఇప్పటికే భారత త్రివిధ దళాలు ప్రయోగ పరీక్షలు నిర్వహించాయని అదానీ గ్రూప్ వెల్లడించింది. భుజాలపై నుంచి మిస్సైళ్లను ప్రయోగించేందుకు దోహదపడే తమ 'ఆర్కా మ్యాన్‌ప్యాడ్ల' టెస్టింగ్ సైతం త్రివిధ దళాల్లో విజయవంతంగా పూర్తయిందని, నిర్ణీత గడువులోగా మోహరింపే తరువాయి అని తెలిపింది.

**'అవాక్స్ తయారీలో ఏకైక ప్రైవేటు కంపెనీ మాదే'**

శత్రుదేశాల గగనతల దాడులను ముందస్తుగా గుర్తించేందుకు 'ఎయిర్‌బార్న్ వార్నింగ్ అండ్ కంట్రోల్ సిస్టమ్'(అవాక్స్) దోహదపడుతుంది. ఈ అధునాతన వ్యవస్థల తయారీ విభాగంలోకి అడుగుపెట్టిన ఏకైక ప్రైవేటురంగ కంపెనీ తమదేనని అదానీ గ్రూప్ తెలిపింది. తమకు చెందిన 'ఎయిర్ వర్క్స్' కంపెనీ, ఇండేమర్ కంపెనీలను ఏకీకృతం చేయడం ద్వారా దేశంలోనే అతిపెద్ద విమానాల నిర్వహణ, మరమ్మతులు- పునరుద్ధరణ పనుల విభాగాన్ని అందుబాటులోకి తెచ్చామని పేర్కొంది. హైదరాబాద్, నార్నౌల్(హరియాణా), భివానీ(హరియాణా), గురుగ్రామ్‌లలో కేంద్రాలను కలిగిన ఎఫ్ఎస్‌టీసీ కంపెనీని కొనడం వల్ల తమ విమాన పైలట్, ఇంజినీరింగ్ శిక్షణా సామర్థ్యాలు పెరిగాయని అదానీ గ్రూప్ వెల్లడించింది.

**జలాంతర్గాముల సేవల విభాగంలోనూ అదానీ డిఫెన్స్**

డిజిటల్ ట్విన్స్ ప్రాతిపదికన విమానాల నిర్వహణ, మాడ్యులర్ డిజైన్ చేయడం




తమకు కలిసొచ్చిందని అదానీ గ్రూప్ తెలిపింది. విమానాల మరమ్మతులకు భారత్‌లో తయారైన పరికరాల వినియోగాన్ని పెంచామని పేర్కొంది. శత్రు డ్రోన్లను కూల్చేయగల మానవ రహిత ఆయుధ వ్యవస్థలతో పాటు జలాంతర్గాములతో ముడిపడిన సేవల విభాగంలోనూ అదానీ డిఫెన్స్ పనిచేస్తోందని తెలిపింది. భూమిపైన, గగనతలంలో, సముద్ర జలాల్లో వినియోగించే ఆయుధ వ్యవస్థల అనుబంధ సేవల్లో కంపెనీని వేగంగా విస్తరిస్తున్నట్లు వెల్లడించింది.

**శరద్ పవార్ నాకు గురువు లాంటి వారు : గౌతమ్ అదానీ**

ఎన్‌సీపీ(ఎస్‌పీ) చీఫ్ శరద్ పవార్ తన గురువు లాంటి వారని అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీ అన్నారు. ఇక ఇదే సమయంలో గౌతమ్ అదానీ తన పెద్దన్న లాంటి వాడని శరద్ పవార్ కుమార్తె సుప్రియా సూలే వ్యాఖ్యానించారు. ఆదివారం మహారాష్ట్రలోని బారామతిలో శరత్‌చంద్ర పవార్ సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ ఇన్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా గౌతమ్ అదానీ హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన ప్రసంగిస్తూ, శరద్ పవార్ నాయకత్వ పటిమను కొనియాడారు. ఆయన వల్లే బారామతిలో ఇంత పురోగతి జరిగిందన్నారు. గతంలో కేంద్ర మంత్రి హోదాలో దేశంలో వ్యవసాయ విప్లవానికి బాటలు వేసిన ఘనత కూడా పవార్‌కే దక్కుతుందని పేర్కొన్నారు. ఆయన తనకు గురు సమానులు అని తెలిపారు. అనంతరం శరద్ పవార్ కుమార్తె సుప్రియా సూలే ప్రసంగిస్తూ, అదానీ తనకు పెద్దన్న లాంటి వారని చెప్పుకొచ్చారు.

## ఓలా ఎలక్ట్రిక్ వాహనాల సరఫరా విస్తరణ




ఓలా ఎలక్ట్రిక్, 4680 భారత్ సెల్‌తో నడిచే ఎస్ 1 ప్రో (5.2 కిలోవాట్-గంటలు) వాహనాల సరఫరాను తెలంగాణ,తమిళనాడు, కేరళ, కర్ణాటక రాష్ట్రాల్లో విస్తరిస్తున్నట్లు ప్రకటించింది. ఈ క్రమంలో కోయంబత్తూరు, కొచ్చి, హైదరాబాద్ నగరాల్లో డెలివరీలను నిన్న ఆదివారం రోజు ప్రారంభించగా, బెంగళూరులో ఇప్పటికే కొనసాగుతున్న సరఫరా విస్తరణను మరింత వేగవంతం చేస్తున్నట్లు తెలిపింది. ఈ సందర్భంగా ఓలా ఎలక్ట్రిక్ ప్రతినిధి మాట్లాడుతూ """భారత్‌లోనే తయారైన, ప్రపంచ స్థాయి విద్యుత్ వాహన సాంకేతికతను పెద్ద ఎత్తున అందించాలన్న మా లక్ష్యం %ూ%1 ప్రోంకు లభిస్తున్న ఆదరణ ద్వారా స్పష్టమవుతోంది. మా స్వంత 4680 భారత్ సెల్‌తో నడిచే వాహనాలను వినియోగదారులు స్వీకరిస్తుండటంతో సరఫరా వేగంగా పెరుగుతోంది. అనేక రాష్ట్రాల్లో డెలివరీలు విస్తరించడంతో, త్వరలోనే ఈ వాహనాలను దేశవ్యాప్తంగా ప్రతి ప్రాంతానికి చేరవేయడానికి మేము సిద్ధమవుతున్నాం" అని తెలిపారు.

## దూసుకుపోతున్న పసిడి, వెండి!



ఈ మధ్య కాలంలో బంగారం, వెండి ధరలు రోజూ ఓ కొత్త ఆల్ టైమ్ గరిష్ఠాన్ని నమోదు చేస్తున్నాయి. శనివారం కూడా ధరలు కొత్త పుంతలు తొక్కాయి. వరుసగా 6వ రోజూ ర్యాలీని కొనసాగించాయి. ఈ నెలలో బంగారం ధరలు ఏకంగా 7 శాతం మేర పెరిగ్గా, వెండి ధర రూ.2.5 లక్షల మార్కును దాటింది. ఇక గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, ఆదివారం ఉదయం 6.30 గంటల సమయంలో దేశంలో 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర రూ.1,41,220గా ఉంది. 22 క్యారెట్ 10 గ్రాముల వెండి ధర రూ.1,29,450 వద్ద తచ్చాడుతోంది. ఇక కిలో వెండి ధర నిన్నటితో పోలిస్తే దాదాపు రూ.11 వేల మేర పెరిగి రూ.2,51,000కి చేరుకుంది (

## ఆధార్ - పాన్ ఇంకా లింక్ చేయలేదా? ఇబ్బందులు తప్పవు




సాధారణంగా పాన్ కార్డు అత్యంత ముఖ్యమైన గుర్తింపు కార్డుల్లో ఒకటి. అనేక ఆర్థిక అవసరాలకు పాన్ కార్డు తప్పనిసరి కూడా. బ్యాంకు ఖాతా మొదలుకొని ఎక్కువ మొత్తం నగదు బదిలీ చేసేందుకు, ఆదాయ పన్ను దాఖ చేసేందుకు, లోన్ కోసమైనా అన్ని దశల్లో చాలా ముఖ్యమైంది. అయితే, దేశంలో నకిలీ పాన్ కార్డులను కట్టడి చేసేందుకు కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు(సీబీడీటీ) పాన్ కార్డును ఆధార్ కార్డుతో అనుసంధానం చేయడాన్ని తప్పనిసరి చేసింది. ఆదాయపు పన్ను చట్టం ప్రకారం ఆధార్‌తో పాన్ కార్డును ఖచ్చితంగా లింక్ చేయాలి. ఈ నేపథ్యంలో గతంలో పాన్ కార్డు తీసుకున్న వారు ఆధార్‌తో అనుసంధానం చేయడానికి ఈ ఏడాది డిసెంబర్ 31 వరకు గడువు విధించారు. ఆ తేదీలోపు లింక్ ప్రక్రియను పూర్తి చేయకపోతే 2026 జనవరి 1 నుంచి పాన్ కార్డు పనిచేయబోదని, ఫలితంగా ఆర్థిక పరమైన పన్నుల్లో సమస్యలు ఉత్పన్నమవుతాయని సీబీడీటీ స్పష్టం చేసింది. 2024, అక్టోబర్ 1కు ముందు ఆధార్ ఐడీ ద్వారా పాన్ కార్డు తీసుకున్న వారు పాన్-ఆధార్ అనుసంధానం ప్రక్రియను డిసెంబర్ 31 కంటే ముందుగా పూర్తిచేయాలి. మిగిలిన వారికి 2023లోనే గడువు ముగిసింది. అవి పనిచేయడం లేదు. వాటి కోసం రూ.1,000 జరిమానాతో ఆధార్‌తో లింక్ చేసుకోవచ్చు.

**లింక్ చేయకపోతే ఏం జరుగుతుంది?**

డిసెంబర్ 31 గడువులోపు పాన్-ఆధార్ అనుసంధానం చేయడంలో విఫలమైతే.. జనవరి 1 నుంచి పాన్ పనిచేయదు. ఫలితంగా పన్ను రిటర్నుల కోసం దాఖలు చేయడం కుదరదు, వాపస్, ఇతర ఆర్థిక కార్యకలాపాలలో ఇబ్బందులు ఏర్పడతాయి. బ్యాంక్ లావాదేవీలు, మ్యూచువల్ ఫండ్స్ వంటి పెట్టుబడులపై అధిక టీడీఎస్ వర్తిస్తుంది. బ్యాంకులు, పోస్టాఫీసుల్లో రూ.50వేలు.. అంతకంటే ఎక్కువ విలువైన నగదు బదిలీ చేయడం వీలవదు. డీమ్యాట్ అకౌంట్ ఓపెన్ చేసేందుకు కేవైసీ ప్రక్రియను పూర్తిచేయడం కుదరదు. బ్యాంకులు లోన్లు ఇవ్వడానికి కూడా నిరాకరిస్తాయి. ప్రస్తుత ఆర్‌బీఐ మార్గదర్శకాల ప్రకారం, ఇన్-యాక్టివ్ పాన్ ద్వారా ఆర్‌బీఐ బాండ్లలో పెట్టుబడి పెట్టడానికి అనుమతి ఉండదు.

**అనుసంధానం ఎలా?**

ఆదాయపు పన్ను శాఖ పాన్‌ను ఆధార్‌తో లింక్ చేయడానికి సులభమైన ఆన్‌లైన్ పద్ధతిని అందిస్తోంది. ఆదాయపు పన్ను అధికారిక పోర్టల్‌లో పాన్‌ను ఆధార్‌తో లింక్ చేయడానికి వెబ్‌సైట్ ఓపెన్ చేయాలి. హోమ్ పేజీలో 'క్విక్ లింక్స్' కింద 'లింక్ ఆధార్'పై క్లిక్ చేయాలి.

పాన్, ఆధార్ నంబర్లను ఆధార్‌లో ఉన్న విధంగానే పేరును ఎంటర్ చేయాలి. తర్వాత 'వ్యాలిడేట్'పై క్లిక్ చేయాలి. ఆధార్-రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌కు వచ్చిన ఓటీపీ నంబర్‌ను ఎంటర్ చేయాలి. గతంలో ముగిసిన గడువు తేదీల తర్వాత లింక్ ప్రక్రియ చేస్తుంటే, ఈ-పే ట్యాక్స్ ద్వారా రూ. 1,000 జరిమానా చెల్లించాల్సి ఉంటుంది.అనంతరం కన్ఫర్మేషన్ మెసేజ్ కనిపిస్తుంది. పోర్టల్‌లో స్టేటస్ అప్‌డేట్ అవడానికి సాధారణంగా 3%-%5 పని దినాలు పడుతుంది. ఆ తర్వాత, విజయవంతంగా పాన్, ఆధార్ అనుసంధానం జరిగిందని నిర్ధారణ కోసం పోర్టల్‌లో పాన్-ఆధార్ లింక్ స్టేటస్‌ను తనిఖీ చేసుకోవచ్చు.

**స్టేటస్ అప్‌డేట్ కోసం**

ఈ ప్రక్రియను పూర్తి చేసిన తర్వాత.. స్టేటస్ చెక్ చేసుకునే అవకాశం కూడా ఉంటుంది. దీనికోసం ఆదాయపు పన్ను అధికారిక వెబ్‌సైట్‌లో 'లింక్ ఆధార్ స్టేటస్'పై క్లిక్ చేయాలి. అనంతరం పాన్, ఆధార్ వివరాలను ఎంటర్ చేసి 'లింక్ ఆధార్ స్టేటస్'ను క్లిక్ చేయాలి. అనుసంధానం పూర్తయి ఉంటే, లింక్ అయినట్లు మెసేజ్ కనిపిస్తుంది. లేకుంటే మీ రిక్వెస్ట్ వ్యాలిడేషన్ కోసం పంపినట్లు చూపిస్తుంది.

## మరోసారి తెరపైకి వారానికి 70 గంటల పని..



దేశీయ ఐటీ దిగ్గజ కంపెనీల్లో ఒకటైన ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుల్లో ఒకరైన ఎన్ఆర్ నారాయణ మూర్తి కొద్ది నెలల క్రితం వారానికి 70 గంటల పాటు ఉద్యోగులు పని చేయాలని సూచించిన సంగతి తెలిసిందే. ఉద్యోగులు ఎక్కువ గంటలు పని చేసినప్పుడే చైనా, జపాన్, అమెరికా వంటి దేశాలతో భారత్ పోటీ పడగలదని ఆయన సూచించారు. అప్పుడు ఆయన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. చాలా మంది ఎక్కువ పని గంటలను తోసిపుచ్చారు. అయితే, తాజాగా ఇన్ఫోసిస్ సంస్థ సహ వ్యవస్థాపకుల్లో మరొకరైన ఎస్‌డీ శిబులాల్ 70 గంటల పని విషయంపై మాట్లాడారు. శిబులాల్ మాత్రం ప్రతి వారం ఎక్కువ గంట లు పనిలో ఉండడం కన్నా చేసే పనిపై శ్రద్ధ పెట్టడం చాలా ముఖ్యమని ఆయన తెలిపారు .ఎక్కువ సమయం పని చేయడం కన్నా ఆ పనిలో నాణ్యత చాలా ప్రధానమని ఇన్ఫోసిస్ కో ఫౌండర్ ఎస్‌డీ శిబులాల్ తెలిపారు. ఇటీవలే ముంబైలో ఐఐఎంయూఎన్ నిర్వహించిన ఓ ప్రజా బహిరంగ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా 70 గంటల పని దినాలపై అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానం ఇచ్చారు. ' ప్రస్తుతం నేను ఇక్కడ కూర్చుని ఉన్నా. ఇక్కడే ఉండాలి తప్ప పరధ్యానంగా ఉండకూడదు. నా మొబైల్ ఫోన్‌లో నన్ను నేను పరధ్యానంలో ఉంచలేను. నేను మరో ఇతర ఆలోచనల తోనూ పరధ్యానంలో ఉండను. నా మైండ్‌లో ఉంది ఒకటే. ఎక్కువ సమయం గడిపే కన్నా పనిలో నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలి. ' అని ఆయన వెల్లడించారు. గతంలో 2014 వరకు మూడేళ్ల సమయం ఇన్ఫోసిస్ కంపెనీ సీఈఓగా ఎస్‌డీ శిబులాల్ పని చేశారు. సమయ పాలనలో ఎవరి వ్యక్తిగత అభిప్రాయాలు, ప్రాధాన్యాలు వారికి ఉంటాయని ఆయన తెలిపారు. వ్యక్తిగత, వృత్తిగత, ప్రజా జీవితం మధ్య సమయాన్ని కేటియించేందుకు ప్రతి ఒక్కరికీ అవకాశం ఉంటుందన్నారు. వారి వారి అవసరాల మేరకు ప్రాధాన్యతలు మారతాయని తెలిపారు. అయితే కేటాయించుకున్న సమయంలో మాత్రం అక్కడే 100 శాతం జీవించాలని సూచించారు. గతంలో వారినికి 70 గంటలు పని చేయాలని ఇన్ఫోసిస్ కో ఫౌండర్ ఆన్ఆర్ నారాయణ మూర్తి సూచించారు, ఆ తర్వాత 90 గంటలు పని చేయాలని ఎల్ అండ్ టీ ఛైర్మన్ ఎస్ఎన్ సుబ్రహ్మణ్యన్ సలహా ఇచ్చారు. వీరి ఆలోచనలను చాలా మంది వ్యతిరేకించారు. తాజాగా ఇన్ఫోసిస్ లోనే మరో వ్యవస్థపక సభ్యులు శిబులాల్ సైతం వారి వ్యాఖ్యలను వ్యతిరేకించారు.

## అగ్నిప్రమాదం దురదృష్టకరం: సిగాచి ఇండస్ట్రీస్



దురదృష్టకరమైన అగ్నిప్రమాద ఘటనకు సంబంధించి, మా మేనేజింగ్ డైరెక్టర్ %డ% సీఈఓ, అమిత్ రాజ్ సిన్హా మరియు ఇతరులపై బీఎన్ఎస్ (భారతీయ న్యాయ సంహిత)లోని కొన్ని నిబంధనల కింద పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారని మేము వాటాదారులందరికీ తెలియజేయాలను కుంటున్నాము. ప్రక్రియ ప్రకారం, ఆయనను సంబంధిత కోర్టు ముందు హాజరుపరచగా, న్యాయస్థానం ఆయనకు జ్యుడీషియల్ కస్టడీ విధించింది. మేము న్యాయ ప్రక్రియకు పూర్తిగా సహకరిస్తున్నాము, అదే సమయంలో చట్టం ప్రకారం మా హక్కులు గౌరవించబడేలా చూసుకుంటున్నాము. ఈ విషయం న్యాయస్థానం పరిధిలో ఉన్నందున, న్యాయ సలహాలకు లోబడి, కేసులో ఏదైనా ముఖ్యమైన పరిణామాలు చోటుచేసుకున్నప్పుడు సంబంధిత పక్షాలందరికీ తెలియజేస్తాము. ఈ దురదృష్టకర సంఘటనలో మరణించిన వారి కుటుంబాలకు, గాయపడిన వారికి మరియు ప్రభావితమైన ప్రతి ఒక్కరికీ మా అచంచలమైన మద్దతును మరోసారి తెలియజేస్తున్నాము. అదేవిధంగా, మా బాధ్యతలన్నింటినీ నెరవేర్చాలనే మా నిబద్ధత స్థిరంగా ఉంది.

# తక్కువ ధరకే విమాన ప్రయాణం

కేరళకు చెందిన ప్రసిద్ధ 'అల్ హింద్ ' గ్రూప్ ఇప్పుడు విమానయాన రంగంలోకి అడుగుపెడుతోంది. కేంద్ర పౌర విమానయాన మంత్రిత్వ శాఖ నుంచి 'నో అబ్జెక్షన్ సర్టిఫికేట్' పొందిన తర్వాత, ఈ సంస్థ అల్ హింద్ ఎయిర్ పేరుతో తన సర్వీసులను ప్రారంభించనుంది.ఈ కొత్త ఎయిర్‌లైన్ వెనుక ఉన్న వ్యక్తి, అతని నేపథ్యం, అల్ హింద్ గ్రూప్ ప్రస్థానానికి సంబంధించిన ఆసక్తికరమైన విషయాలను ఇక్కడ తెలుసుకుందాం. ఎవరీ మొహమ్మద్ హారిస్ టి? అల్ హింద్ ఎయిర్‌కు ప్రమోటర్‌గా వ్యవహరిస్తున్న మొహమ్మద్ హారిస్ టి, అల్ హింద్ గ్రూప్ ఆఫ్ కంపెనీల వ్యవస్థాపకుడు, ఛైర్మన్. ట్రావెల్ అండ్ టూరిజం రంగంలో ఆయనకు మూడు దశాబ్దాలకు పైగా అపారమైన అనుభవం ఉంది. ప్రారంభంలో ఏటగొఇఆర్ 72-600 మోడల్ విమానాలను ఈ ఎయిర్‌లైన్ వినియోగించనుంది. ఈ ఎయిర్‌లైన్ ప్రధాన కార్యాలయం కొచ్చిలో ఉండనుంది. కేరళలోని విమానాశ్రయాలను అనుసంధానిస్తూ దేశీయ విమాన సర్వీసులపై ఇది దృష్టి సారిస్తుంది. సరసమైన ధరలలో, నమ్మకమైన విమాన ప్రయాణాన్ని అందించడమే లక్ష్యంగా ఈ ఏడాది చివరలో కార్యకలాపాలు ప్రారంభించవచ్చని భావిస్తున్నారు.




# యువశక్తే మన బలం

● 'ఆపరేషన్ సిందూర్' ప్రతి భారతీయుడికి గర్వకారణం ● మహా కుంభమేళాను చూసి ఆశ్చర్యపోయిన ప్రపంచం
● 'దేశ భద్రత విషయంలో రాజీ పడేది లేదు ● మన్‌కీ బా త్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ



న్యూఢిల్లీ ఈ ఏడాది భారత్ ఎన్నో ఘన విజయాలు సాధించిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ముఖ్యంగా 'ఆపరేషన్ సిందూర్' ప్రతి భారతీయుడికి గర్వకారణంగా నిలిచిందని, నేటి భారత్ తన భద్రత విషయంలో రాజీ పడబోదని ప్రపంచానికి స్పష్టం చేసిందని ఆయన పేర్కొన్నారు. ఆదివారం ప్రసారమైన 'మన్ కీ బాత్' 129వ కార్యక్రమంలో భాగంగా దేశ ప్రజలను ఉద్దేశించి ప్రధాని మోదీ ఉద్వేగభరితంగా మాట్లాడారు.

దేశ ప్రజలు స్వదేశీ ఉత్పత్తుల పట్ల కూడా గొప్ప ఉత్సాహాన్ని చూపించారని చెప్పారు. అంతరిక్షయానంతో శుభాంశు శుక్లా దేశకీర్తిని మరింత పెంచారని కొనియాడారు. యువశక్తే భారత ప్రధాన బలమని స్టార్టప్, అగ్రికల్చర్, ఫిట్నెస్ అంశాల్లో యువత ఆవిష్కరణలు బాగున్నాయని ప్రధాని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా వస్తున్న సరికొత్త టెక్నాలజీ, ఆవిష్కరణలను అందిపుచ్చుకోవాలని మోదీ సూచించారు. క్రీడల్లో భారత్ ఈ ఏడాది మంచి విజయాలు సాధించినట్టు తెలిపారు. నూతన సంకల్పం, లక్ష్యాలతో 2026లోకి వెళ్తున్నట్లు ప్రధాని మోదీ చెప్పారు.

ఆపరేషన్ సిందూర్, దేశభక్తికి ప్రతీక : దేశ భద్రత గురించి ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. "ఏప్రిల్ 22న పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. దీనికి దీటుగా మే 7న పాకిస్థాన్లోని ఉగ్రవాద స్థావరాలపై భారత్ 'ఆపరేషన్ సిందూర్' పేరుతో కచ్చితమైన దాడులు చేసింది. మే 10న పాకిస్థాన్తో సైనిక ఘర్షణ ముగిసింది. ఆ సమయంలో దేశంలోని నలుమూలల నుంచి 'మా భారతి' పట్ల ప్రేమ, భక్తి వెల్లువెత్తింది. ప్రజలు తమదైన రీతిలో సైనికులకు కృతజ్ఞతలు తెలిపారు. భారత్ తన భద్రత విషయంలో రాజీపడదని ప్రపంచానికి చాటిచెప్పాం" అని మోదీ వివరించారు.

ప్రపంచాన్ని అబ్బురపరిచిన కుంభమేళా : దేశ సంస్కృతి, సంప్రదాయాల గురించి ప్రధాని ప్రస్తావించారు. "ఈ ఏడాది ప్రారంభంలో ప్రయాగ్రాజ్లో జరిగిన మహా కుంభమేళా ఒక అద్భుతం. అక్కడికి తరలివచ్చిన కోట్లాదిమంది భక్తులను చూసి ప్రపంచం ఆశ్చర్యపోయింది. మన విశ్వాసం, సంస్కృతి, వారసత్వానికి ఇది నిదర్శనం. అలాగే సంవత్సరం చివరలో అయోధ్య రామాలయంలో జరిగిన 'ధ్వజారోహణ' కార్యక్రమం ప్రతి భారతీయుడిలో గర్వాన్ని నింపింది. 'వందేమాతరం' గీతం 150 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజలు చూపించిన ఉత్సాహం అద్భుతం" అని ఆయన కొనియాడారు.

క్రీడల్లో స్వర్ణయుగం, అమ్మాయిల జోరు : 2025లో క్రీడల్లో భారత్ సాధించిన విజయాలను మోదీ గుర్తుచేశారు. "మన పురుషుల క్రికెట్ జట్టు ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీని కైవసం చేసుకుంది. మహిళా క్రికెట్ జట్టు తొలిసారిగా ప్రపంచ కప్పు గెలిచి చరిత్ర సృష్టించింది. మన అమ్మాయిలు మహిళల బ్లైండ్ టీ20 వరల్డ్ కప్లోనూ విజయం సాధించారు. ఆసియా కప్ టి20లో మన జెండా రెపరెపలాడింది. పారా అథ్లెట్లు ప్రపంచ ఛాంపియన్షిప్లో పతకాల పంట పండించారు" అని చెప్పారు.

అంతరిక్షంలోనూ మన ముద్ర : విజ్ఞాన శాస్త్రం, టెక్నాలజీలో భారత్ దూసుకుపోతోందని ప్రధాని అన్నారు. "అంతరిక్షయానంతో శుభాంశు శుక్లా దేశకీర్తిని మరింత పెంచారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి చేరుకున్న మొదటి భారతీయుడిగా ఆయన నిలిచారు. ప్రపంచవ్యాప్తంగా వస్తున్న సరికొత్త టెక్నాలజీ, ఆవిష్కరణలను మన యువత అందిపుచ్చుకుంటోంది" అని ప్రధాని మెచ్చుకున్నారు.

స్వదేశీ నినాదం, యువశక్తి : దేశ ప్రజలు 'స్వదేశీ' ఉత్పత్తుల పట్ల గొప్ప ఉత్సాహాన్ని చూపించారని మోదీ చెప్పారు. "భారతీయుల చెమట, మన మట్టి వాసన ఉన్న వస్తువులనే ప్రజలు కొనుగోలు చేస్తున్నారు. యువశక్తే భారత ప్రధాన బలం స్టార్టప్, అగ్రికల్చర్, ఫిట్నెస్ అంశాల్లో యువత ఆవిష్కరణలు చాలా బాగున్నాయి. ప్రపంచం భారత్ వైపు ఎంతో ఆశతో చూస్తోందంటే దానికి కారణం మన యువతే" అని మోదీ స్పష్టం చేశారు.

పర్యావరణం – భవిష్యత్తు : పర్యావరణ పరిరక్షణలోనూ మనం ముందున్నామని ప్రధాని తెలిపారు. "దేశంలో చీతాల సంఖ్య 2025 నాటికి 30కి పైగా పెరగడం సంతోషకరమైన విషయం. ఈ ఏడాది కొన్ని చోట్ల ప్రకృతి వైపరీత్యాలను కూడా ఎదుర్కోవాల్సి వచ్చింది. అయినా మనం ధైర్యంగా నిలబడ్డాం. 2025 మనకు మరింత ఆత్మవిశ్వాసాన్ని ఇచ్చింది. ఇప్పుడు నూతన సంకల్పం, కొత్త లక్ష్యాలతో 2026లోకి అడుగుపెడుతున్నాం" అని ప్రధాని మోదీ అన్నారు.

# కాంగ్రెస్ భారతదేశ ఆత్మకు గొంతుక

● 140వ వ్యవస్థాపక దినోత్సవం జరుపుకుంటున్న కాంగ్రెస్ ● పార్టీని ఉద్దేశిస్తూ రాహుల్ గాంధీ పోస్టు



న్యూఢిల్లీ : కాంగ్రెస్ కేవలం ఓ రాజకీయ పార్టీ కాదని, దేశ ఆత్మ తాలుక గొంతుకని ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. ద్వేషం, అన్యాయం, నియంతృత్వానికి వ్యతిరేకంగా సత్యం, ధైర్యం, రాజ్యాంగ రక్షణ కోసం తాము మరింత బలంగా పోరాడాలని నిశ్చయించుకున్నామని అన్నారు. దిల్లీలోని ఇందిరాభవన్లోని ఏఐసీసీ ప్రధాన కార్యాలయంలో జరిగిన కాంగ్రెస్ 140వ వ్యవస్థాపక దినోత్సవ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు.

"ఈ రోజు భారత జాతీయ కాంగ్రెస్ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ప్రతి కాంగ్రెస్ సభ్యునికి హృదయపూర్వక శుభాకాంక్షలు. ప్రతి బలహీనుడు, ప్రతి అణగారిన వ్యక్తి, ప్రతి శ్రమజీవికి కాంగ్రెస్ అండగా నిలుస్తుంది. దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిపెట్టిన, రాజ్యాంగానికి పునాది వేసిన, ప్రజాస్వామ్యం, లౌకికవాదం, సామాజిక న్యాయం, సమానత్వపు విలువలను బలోపేతం చేసిన చారిత్రాత్మక వారసత్వానికి, గొప్ప త్యాగాలకు మేము నివాళులర్పిస్తున్నాం" అని రాహుల్ ఎక్స్లో ఓ పోస్ట్ పెట్టారు.

దిగ్విజయ్ వ్యాఖ్యలకు శశిథరూర్ మద్దతు : మరోవైపు బీజేపీ, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్లకు ఉన్న సంస్థాగత బలాన్ని కొనియాడుతూ, కాంగ్రెస్ శక్తిమంతం కావాల్సి ఉందంటూ ఆ పార్టీ సీనియర్ నేత దిగ్విజయ్ సింగ్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. అంతలోనే దిగ్విజయ్ వ్యాఖ్యలకు ఆ పార్టీకి చెందిన మరో సీనియర్ నేత శశిథరూర్ మద్దతు తెలిపారు. దిల్లీలోని ఇందిరా భవన్లోని ఏఐసీసీ ప్రధాన కార్యాలయంలో జరిగిన కాంగ్రెస్ 140వ వ్యవస్థాపక దినోత్సవ కార్యక్రమంలో శశిథరూర్, దిగ్విజయ్ సింగ్ పక్క పక్కనే కూర్చొన్నారు. ఈ క్రమంలో విలేకరులు అడిగిన ప్రశ్నకు ఈ విధంగా శశిథరూర్ సమాధానమిచ్చారు.

కాంగ్రెస్ బలోపేతం కావాలి : శశిథరూర్ "మా సంస్థ (కాంగ్రెస్) బలోపేతం చేయాలి. ఇందులో ఎలాంటి సందేహం లేదు. నేను, దిగ్విజయ్ ఒకరితో ఒకరం మాట్లాడుకుంటాం. మేము స్నేహితులం. ఇది కాంగ్రెస్ 140వ వ్యవస్థాపక దినోత్సవం. మన విశేషమైన చరిత్రను, దేశానికి పార్టీ చేసిన సేవలను మనం గుర్తుచేసుకునే రోజు" అని శశిథరూర్ వ్యాఖ్యానించారు.

"బ్రిటిష్ పాలన నుంచి విముక్తి కోసం స్వాతంత్ర్య పోరాటానికి నాయకత్వం వహించిన భారత జాతీయ కాంగ్రెస్ స్థాపించి 140 సంవత్సరాలు పూర్తైంది. 1885 ఐఎన్సీ మొదటి సమావేశం నుంచి ఈ పార్టీ దేశ ప్రజాస్వామ్య ప్రయాణంలో, రాజకీయ పరిణామంలో ఒక మూలస్తంభంగా నిలిచింది. ఈ సందర్భంగా ఈ రోజు ఇందిరాభవన్లో స్నేహపూర్వక వాతావరణంలో వేడుకలు జరిగాయి" అని ఎక్స్లో శశిథరూర్ పోస్ట్ చేశారు.

అసలేంటి వివాదం?

శనివారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి చెందిన పాత ఫొటోను దిగ్విజయ్ సింగ్ సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఆరెఎస్ఎస్లో సామాన్య కార్యకర్త నుంచి ప్రధానిగా మోదీ ఎదిగిన విధానాన్ని ఆయన ప్రశంసించారు. ఇది బీజేపీ, ఆర్ఎస్ఎస్కు ఉన్న సంస్థాగతమైన శక్తి అని కొనియాడారు. దీంతో వివాదం చెలరేగింది. హస్తం పార్టీ నేతలు ఆయనపై మండిపడ్డారు. అయితే ఈ విషయంపై దిగ్విజయ్ ఆదివారం యూటర్న్ తీసుకున్నారు. శనివారం నాటి తన వ్యాఖ్యలపై స్పందించమని విలేకరులు అడిగినప్పుడు, ప్రతి సంస్థకు బలోపేతం అవసరమని అన్నారు.

"50 సంవత్సరాలుగా నేను కాంగ్రెస్ పార్టీతో ఉన్నాను. నేను అసెంబ్లీలో, పార్లమెంటు, పార్టీలో ఈ మతతత్వ శక్తులకు వ్యతిరేకంగా పోరాడాను. నాకు ఆర్ఎస్ఎస్, బీజేపీ సిద్ధాంతంతో ప్రాథమిక విభేదాలు ఉన్నాయి. నేను ఆ సిద్ధాంతాలకు వ్యతిరేకం. ఆర్ఎస్ఎస్, బీజేపీకి వ్యతిరేకంగా పోరాడాను. పోరాడుతూనే ఉంటాను" అని దిగ్విజయ్ సింగ్ తెలిపారు.

'ఆ పోస్టును బీజేపీ వక్రీకరిస్తోంది' :ఇదిలా ఉండగా, కాంగ్రెస్ నాయకురాలు సుప్రియా శ్రీనాతే ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. దిగ్విజయ్ పోస్ట్ ఉద్దేశాన్ని బీజేపీ వక్రీకరిస్తోందని తాను భావిస్తున్నానని అన్నారు. ద్వేషాన్ని వ్యాప్తి చేసే, మహాత్మా గాంధీని చంపిన గాడ్సే నుంచి ప్రేరణ పొందే సంఘ్ నుంచి తాము ఏమీ నేర్చుకోవాల్సిన అవసరం లేదన్నారు. బ్రిటిష్ పాలకుల అన్యాయం, దోపిడీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ స్వాతంత్ర్య పోరాటం చేసిందని గుర్తు చేశారు. స్వాతంత్ర్య పోరాటాన్ని ఒక ప్రజా ఉద్యమంగా మార్చిందని తెలిపారు. తాము ఎవరి నుంచీ ఏమీ నేర్చుకోవాల్సిన అవసరం లేదని, బదులుగా ఇతరులు తమ నుంచి నేర్చుకోవాలని ఎద్దేవా చేశారు. మరోవైపు, తమ పార్టీ మూలాలు చాలా బలంగా ఉన్నాయని, వాటిని ఎప్పటికీ తుడిచిపెట్టలేరని కాంగ్రెస్ నేత రాజీవ్ శుక్లా అభిప్రాయపడ్డారు.

# గాడ్సే సపోర్టర్స్ నుంచి నేర్చుకోవాల్సిందేమీ లేదు

ఆర్ఎస్ఎస్‌ను కొనియాడిన వ్యాఖ్యలపై దిగ్విజయ్ యూటర్న్



న్యూఢిల్లీ : ఆర్ఎస్ఎస్, జన సంఘ్, బీజేపీలను కొనియాడుతూ శనివారం ఉదయం చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ సీనియర్ నేత దిగ్విజయ్ సింగ్ యూటర్న్ తీసుకున్నారు. ప్రతీ సంస్థ క్రమశిక్షణాయుతంగా బలోపేతం కావాలనే కోణంలోనే తాను ఆ కామెంట్స్ చేశానని ఆయన ఆదివారం స్పష్టం చేశారు. నాథూరామ్ గాడ్సే మద్దతుదారుల నుంచి నేర్చుకోవాల్సింది ఏమీ లేదని దిగ్విజయ్ తేల్చిచెప్పారు. గత 50 ఏళ్లుగా కాంగ్రెస్లో ఉంటూ మతతత్వ శక్తులపై పోరాడుతున్న తాను, ఇకపైనా ఆర్ఎస్ఎస్ సైద్ధాంతిక భావజాలాన్ని వ్యతిరేకించి తీరుతానని వెల్లడించారు.

ఆర్ఎస్ఎస్, జన సంఘ్ల బలమైన వ్యవస్థాగత నిర్మాణాన్ని మాత్రమే తాను ప్రశంసించానని ఆయన పేర్కొన్నారు. సైద్ధాంతికపరంగా సదా బీజేపీ, ఆర్ఎస్ఎస్లకు వ్యతిరేకంగానే నిలబడతానన్నారు. ఆర్ఎస్ఎస్ను దిగ్విజయ్ సింగ్ కొనియాడటంపై కాంగ్రెస్ నేతల్లో భిన్న, విభిన్న అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ఈనేపథ్యంలో తాజాగా ఆదివారం ఆయన తన వ్యాఖ్యలపై వివరణ ఇచ్చారు. 'ఆర్ఎస్ఎస్లో క్రమశిక్షణకు ఉండే ప్రాముఖ్యత గురించి ఏమంటారు?' అని విలేకరులు ప్రశ్నించగా, 'నాథూరాం గాడ్సే లాంటి హంతకుల నుంచి నేర్చుకోవాల్సిన అవసరం లేదు' అని దిగ్విజయ్ బదులిచ్చారు.

గాంధీజీ కాంగ్రెస్కు, గాడ్సే ఆర్ఎస్ఎస్ ఏం నేర్పగలదు ? : పవన్ ఖేడా దిగ్విజయ్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ మీడియా, ప్రచార విభాగం ఛైర్మన్ పవన్ ఖేడా ఆదివారం ఘాటుగా స్పందించారు. ఆయన కూడా ఆర్ఎస్ఎస్కు, నాథూరాం గాడ్సేతో లింకు పెడుతూ మాట్లాడారు. గాంధీజీ స్థాపించిన కాంగ్రెస్కు, గాడ్సే భావజాలంతో ఏర్పడిన ఆర్ఎస్ఎస్ ఏం నేర్పగలదు అని పవన్ ఖేడా ప్రశ్నించారు. ఆర్ఎస్ఎస్ నుంచి నేర్చుకోదగిన అంశమేదీ లేదన్నారు.

**దిగ్విజయ్ వ్యాఖ్యల్లో తప్పేమీ లేదు– కాంగ్రెస్ వ్యవస్థాగత బలోపేతం అత్యవసరం :** థరూర్ దిగ్విజయ్ వ్యాఖ్యలకు కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ మద్దతు ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాగత బలోపేతాన్ని ఆశిస్తూ దిగ్విజయ్ చేసిన వ్యాఖ్యల్లో తప్పేమీ లేదన్నారు. వాస్తవానికి కాంగ్రెస్ను వ్యవస్థాగతంగా బలోపేతం చేయాల్సిన అత్యవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ 140వ వ్యవస్థాపక దినోత్సవానికి థరూర్ హాజరయ్యారు. ఈసందర్భంగా విలేకరులు అడిగిన పలు ప్రశ్నలకు ఆయన బదులిచ్చారు.

**'దిగ్విజయ్తో మాట్లాడారా ?'**

అని విలేకరులు ప్రశ్నించగా, 'దిగ్విజయ్, నేను మంచి స్నేహితులం. మేం మాట్లాడుకుంటూనే ఉంటాం. కాంగ్రెస్ వ్యవస్థాగతంగా బలోపేతం కావాల్సిన అవసరం ఉంది. అందులో సందేహమేం లేదు' అని థరూర్ చెప్పారు. 'ఈ వ్యవస్థాపక దినోత్సవం కాంగ్రెస్కు చాలా ముఖ్యమైంది. గత 140 ఏళ్ల కాంగ్రెస్ చరిత్ర నుంచి పార్టీ చాలా నేర్చుకోవచ్చు. పార్టీలో అంతర్గత క్రమశిక్షణకు అత్యధిక ప్రాధాన్యతను ఇవ్వాలి. సొంత అనుభవాల నుంచి నేర్చుకోవడంపై కాంగ్రెస్ ఫోకస్ పెట్టాలి' అని ఆయన పేర్కొన్నారు.

**నిజం అనే బాంబును దిగ్విజయ్ జారవిడిచారు :** బీజేపీ రాహుల్ గాంధీ నాయకత్వాన్ని బహిరంగంగా వ్యతిరేకిస్తూనే కాంగ్రెస్ నేత దిగ్విజయ్ సింగ్ అలాంటి వ్యాఖ్యలు చేసి ఉండొచ్చని బీజేపీ అధికార ప్రతినిధి సీఆర్ కేశవన్ అన్నారు. దిగ్విజయ్ జారవిడిచిన నిజం అనే షాకింగ్ బాంబుకు స్పందించే సత్తా రాహుల్గాంధీకి ఉందా అని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ను ఒకే ఒక కుటుంబం నియంతృత్వంతో నడుపుతున్న తీరును దిగ్విజయ్ వ్యాఖ్యలు బట్టబయలు చేశాయన్నారు. కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వం నిరంకుశంగా వ్యవహరిస్తున్న తీరు ఇప్పుడు అందరికీ తెలిసిపోయిందని విమర్శించారు. ఈమేరకు ఎక్స్ వేదికగా సీఆర్ కేశవన్ ట్వీట్ చేశారు.

**ఇంతకీ దిగ్విజయ్ చేసిన వ్యాఖ్యలేంటి ?**

శనివారం రోజు కాంగ్రెస్ సీనియర్ నేత దిగ్విజయ్ సింగ్ ఎక్స్ వేదికగా సంచలన ట్వీట్ చేశారు. అందులో ఒక కీలకమైన ఫొటోను ఆయన జతపరిచారు. అందులో బీజేపీ అగ్రనేత ఎల్కే అద్వాణీ వద్ద ప్రధాని మోదీ కూర్చొని ఉన్నారు. ఈ ఫొటోను తాను 'క్వోరా' అనే వెబ్సైట్ నుంచి సేకరించానని ట్వీట్లో దిగ్విజయ్ ప్రస్తావించారు. దీన్ని చూసి చాలా ప్రభావితం అయ్యానన్నారు. ఆర్ఎస్ఎస్ మూలాలు ఎంత బలంగా ఉంటాయో ఈ ఫొటోను బట్టి అర్థం చేసుకోవచ్చన్నారు. ముఖ్య నేతల పాదల చెంత కూర్చున్న ఒక ఆర్ఎస్ఎస్ స్వయం సేవకుడు, బీజేపీ సాధారణ కార్యకర్త రాష్ట్ర సీఎం, దేశ పీఎం అయ్యారని దిగ్విజయ్ కొనియాడారు.

# భారత్‌లోకి ఉస్మాన్ హాదీ హత్య కేసు అనుమానితులు

## మేఘాలయ రాష్ట్ర సరిహద్దుల మీదుగా భారత్‌లోకి పారిపోయినట్లు బంగ్లా పోలీసుల వెల్లడి



ఢాకా : బంగ్లాదేశ్లో ఇటీవల హింసకు కారణమైన రాజకీయ కార్యకర్త ఉస్మాన్ హాదీ హత్య కేసులోని ఇద్దరు ప్రధాన అనుమానితులు భారత్కు పారిపోయారని ఢాకా పోలీసులు ఆరోపించారు. మేఘాలయా రాష్ట్ర సరిహద్దుల మీదుగా భారత్లోకి పారిపోయినట్లు వెల్లడించారు. స్థానికుల సాయంతో నిందితులు ఫైసల్ కరీమ్ మసూద్, అలంఘీర్ షేక్లు హల్వాఘాట్ ద్వారా భారత్లోకి చొరబడ్డట్లు వివరించారు. అనంతరం వారిని పూర్తి, సామీ అనే ఇద్దరు భారతీయులు టాక్సీలో మేఘాలయాలోని టురాసిటీకి చేర్చారని తమకు నిఘా వర్గాల సమాచారం అందిందన్నారు. నిందితులకు సాయం చేసిన ఆ ఇద్దరు భారతీయులు గతంలో భారత పోలీసుల అదుపులో ఉండేవారని తమకు తెలిసిందన్నారు. నిందితులను అరెస్టు చేసి తమకు అప్పగించాలని భారత అధికారులతో అన్ని విధాలా సంప్రదింపులు జరుపుతున్నామని ఢాకా పోలీసులు తెలిపారు. అయితే, వీరిద్దరు ఎప్పుడు భారత్కు పారిపోయారనే విషయాన్ని పోలీసులు దాటవేశారు. అటు భారత అధికారులు సైతం ఈ విషయంపై ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు.

"హాదీ హత్యకు పాల్పడిన నిందితులు ఫైసల్ కరీమ్ మసూద్, అలంఘీర్ షేక్లు స్థానికుల సాయంతో మేఘాలయలోని హల్వాఘాట్ ద్వారా భారత్లోకి చొరబడ్డారు. మాకు అందిన నిఘా వర్గాల సమాచారం భారత్లోకి ప్రవేశించిన వీరికి పూర్తి అనే వ్యక్తి సాయం చేశాడు. ఆ తర్వాత సామీ అనే వ్యక్తి టాక్సీలో మేఘాలయాలోని టురాసిటీకి చేర్చారు. నిందితులకు సాయం చేసిన ఆ ఇద్దరు భారతీయులు గతంలో భారత పోలీసుల అదుపులో ఉండేవారు. నిందితులను అరెస్టు చేసి తమకు అప్పగించాలని భారత అధికారులతో అన్ని విధాలా సంప్రదింపులు జరుపుతున్నాం." ఢాకా అదనపు కమిషనర్

బంగ్లా ప్రకటనను ఖండించిన భారత్

మరోవైపు బంగ్లాదేశ్ చేసిన ప్రకటనను భారత్ ఖండించింది. బంగ్లాదేశ్ పోలీసులు, అక్కడి మీడియా చేసిన ప్రకటనల్లో నిజం లేదని బీఎస్ఎఫ్ అధికారులు , మేఘాలయ పోలీసులు స్పష్టం చేశారు. అంతర్జాతీయ సరిహద్దును దాటి ఎవరూ వచ్చినట్లు ఆధారాలు లేవని సరిహద్దు భద్రతా దళం (మేఘాలయ) వెల్లడించింది. సరిహద్దుల్లో తమ బలగాలు నిరంతరం అప్రమత్తంగా ఉన్నాయని, ప్రజలను తప్పుదారి పట్టించేందుకు పొరుగుదేశం ఇటువంటి నిరాధార ఆరోపణలు చేస్తోందని మండిపడింది. ఎవరూ రాష్ట్రంలోకి రాలేదని, తాము ఎవరినీ అరెస్టు చేయలేదని మేఘాలయ పోలీసులు వెల్లడించారు. ఇవన్నీ భారత్పై చేస్తున్న తప్పుడు ఆరోపణలని, భారత ప్రజల్లో గందరగోళాన్ని సృష్టించేందుకు బంగ్లాదేశ్ మీడియా కల్పిత కథనాలను సృష్టిస్తోందన్నారు.

బంగ్లాలో షేక్ హసీనా ప్రభుత్వం కూలిపోవడంలో హాదీ కీలక పాత్ర పోషించారు. భారత వ్యతిరేకి అయిన హాదీ, ఝల్కాతీ జిల్లాలో 1994లో జన్మించాడు. చిన్ననాటి నుంచే ఉద్యమ భావజాలంతో ఉండే ఉస్మాన్, విద్యార్థి నాయకుడిగా ఇంక్విలాబ్ మంచ్ రాజకీయ సంస్థలో కన్వీనర్గా కీలక బాధ్యతలు చేపట్టాడు. వచ్చే ఏడాది బంగ్లా ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధయ్యారు. ఈ నేపథ్యంలో డిసెంబర్ 12న దుండగులు కాల్పులు జరిపారు. హాదీ ఆటోలో వెళ్తుండగా గుర్తుతెలియని వ్యక్తులు బైక్పై వచ్చి అతి సమీపం నుంచి అతడిపై కాల్పులు జరిపారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన హాదీని ఢాకా మెడికల్ కాలేజీ ఆసుపత్రికి, పరిస్థితి విషమించడంతో అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం సింగపూర్కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ హాదీ ప్రాణాలు విడిచాడు. దీంతో బంగ్లాదేశ్లో మరోసారి భారత వ్యతిరేక ఆందోళనలు తీవ్రమయ్యాయి. మైమన్సింగ్లో హిందూ యువకుడు దీపూ చంద్రదాస్ను దారుణంగా దుండగులు హత్యచేశారు.

# జలాంతర్గామిలో ముర్మూ ప్రయాణం

● నౌకాదళ పటిష్టతపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రశంసలు
● స్వదేశీ పరిజ్ఞానంతో తయారైన ఐఎన్ఎస్ వాగ్షీర్‌లో సముద్ర గర్భంలోకి

న్యూఢిల్లీ : భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పశ్చిమ తీరంలో ఉన్న ఊఎన్ ఎస్ వాగ్షీర్ జలాంతర్గామిలో ప్రయాణించి సరికొత్త రికార్డు సృష్టించిన విషయం తెలిసిందే. ఈ ప్రయాణం అనంతరం ఆమె ఎక్స్ వేదికగా ఆసక్తికరమైన ట్వీట్ చేశారు. అందులో సముద్ర గర్భంలోకి వెళ్ళిన ఈ జలాంతర్గామిలో ప్రయాణిస్తున్న సమయంలో, భారత దేశ సముద్ర వ్యూహంలో జలాంతర్గాముల పాత్ర, వాటి కార్యాచరణ సామర్థ్యాలు, దేశ రక్షణలో అవి అందిస్తున్న సహకారం గురించి ఉన్నతాధికారులు వివరించినట్లు తెలిపారు. స్వదేశీ పరిజ్ఞానంతో తయారైన ఈ జలాంతర్గామి భారత నౌకాదళ వృత్తి నైపుణ్యానికి, రక్షణ రంగ సన్నద్ధతకు నిలువుటద్దమని ఆమె కొనియాడారు. ఈ సందర్భంగా ఐఎన్ ఎస్ వాగ్షీర్ సిబ్బందితో రాష్ట్రపతి ముచ్చటించారు. దేశ భద్రత కోసం వారు చూపుతున్న అంకితభావం, నిస్వార్థ సేవ, పట్టుదలను ఆమె మనస్ఫూర్తిగా అభినందించారు.

# బెంగాల్ ఎన్నికల చీఫ్‌కు వై-ప్లస్ కేటగిరీ భద్రత



కోల్కతా : పశ్చిమ బెంగాల్ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి మనోజ్ అగర్వాల్ కు కేంద్ర ప్రభుత్వం –ప్లస్ కేటగిరీ (సాయుధ) భద్రత కల్పించింది. రాష్ట్రంలో కొనసాగుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ లో భాగంగా 58 లక్షలమంది పేర్లను తొలగించడంతో పలువురు ప్రభుత్వ నేతలు ఎన్నికల కమిషన్పై తీవ్ర విమర్శలు చేస్తున్న విషయం తెలిసిందే. ఇటీవల పశ్చిమ బెంగాల్లో బీఎల్వోలు, ఇతర అధికారులపై దాడులు జరుగుతున్న నేపథ్యంలో మనోజ్ అగర్వాల్కు కూడా ముప్పు పొంచి ఉందని పలు కేంద్ర సంస్థలు ఇచ్చిన సమాచారం మేరకు ఈ చర్యలు తీసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. –ప్లస్ కేటగిరీ భద్రత లో భాగంగా అగర్వాల్ భద్రత కోసం సీఐఎస్ఎఫ్ విభాగానికి చెందిన 12మంది సిబ్బంది ఆయనకు సెక్యూరిటీగా ఉంటారు.

సర్ జాబితాపై కొనసాగుతోన్న విచారణలు..

పశ్చిమ బెంగాల్లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఓటర్ల జాబితా సవరణ విచారణలు జరుగుతున్నాయని.. ఇందుకోసం రాష్ట్రవ్యాప్తంగా 3,234 కేంద్రాలు ఏర్పాటు చేశామని ఎన్నికల కమిషన్ వెల్లడించింది. అధికారిక లెక్కల ప్రకారం..ఓటరు జాబితా నుంచి 58.20లక్షల పేర్లను తొలగించినట్లు వెల్లడించింది. వీరిలో దాదాపు 24 లక్షల మంది మరణించారని, మరోమనోజ్ అగర్వాల్కు కూడా ముప్పు పొంచి ఉందని పలు కేంద్ర సంస్థలు ఇచ్చిన సమాచారం మేరకు ఈ 19 లక్షల మంది ఇతర ప్రాంతాల్లో స్థిరపడ్డారని, మరో 12లక్షల మంది వివరాలు తెలియలేదని పేర్కొంది. వీటిలో మార్పులు, చేర్పులు, అభ్యంతరాలు తెలపడానికి ఓటర్లకు జనవరి 17 వరకు అవకాశం ఇవ్వడంతో పెద్ద ఎత్తున ప్రజలు ఈసీ కేంద్రాలకు వస్తున్నట్లు తెలిపింది.

మా ఎయిర్బేస్ను దెబ్బతీసిన

# 'భారత్ క్షిపణులు

●ఎట్టకేలకు నిజం ఒప్పుకున్న పాక్
● ఆపరేషన్ సింధూర్ సమయంలో భారత బలగాలు ప్రయోగించిన డ్రోన్లు ● పాక్ మంత్రి ఇషాక్ దార్



న్యూఢిల్లీ : పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'తో పాకిస్థాన్ విలవిల్లాడింది. భారత సైన్యం ఆ దేశ వైమానిక దళాన్ని చావుదెబ్బ తీసింది. దాయాది దేశం కీలక వైమానిక స్థావరాలను భారత క్షిపణులు ధ్వంసం చేశాయి. అయితే ఈ నష్టంపై ఇన్నాళ్లు బుకాయిస్తూ వస్తోన్న పాక్ తాజాగా ఈ విషయాన్ని అంగీకరించింది. రావల్పిండిలోని నూర్ ఖాన్ వైమానిక స్థావరంపై భారత్ జరిపిన దాడులను సంవత్సరాంతపు విలేకరుల సమావేశంలో పాకిస్థాన్ విదేశాంగ మంత్రి, ఉపప్రధాని మంత్రి ఇషాక్ దార్ అంగీకరించారు. దీంతో మరోసారి ప్రపంచ వేదికపై పాక్ భంగపడింది."రావల్పిండిలోని నూర్ ఖాన్ వైమానిక స్థావరాన్ని భారత్ లక్ష్యంగా చేసుకుంది. భారత్ 36 గంటల్లో 80 డ్రోన్లను పాకిస్థాన్ భూభాగంపైకి ప్రయోగించింది. మేము 79 డ్రోన్లను అడ్డుకోగలిగాం. ఒక డ్రోన్ మాత్రం నూర్ ఖాన్ వైమానిక స్థావరాన్ని దెబ్బతీసింది. అలాగే ఈ దాడిలో నూర్ ఖాన్ ఎయిర్బేస్ వద్ద ఉన్న సిబ్బంది గాయపడ్డారు" అని మీడియా సమావేశంలో ఇషాక్ దార్ వెల్లడించారు.

పాకిస్థాన్ ప్రధాన మంత్రి షెహబాజ్ షరీఫ్ నేతృత్వంలోని పాక్ సివిల్, సైనిక నాయకత్వం మే 9 రాత్రి ఒక సమావేశం నిర్వహించిందన్నారు విదేశాంగ మంత్రి ఇషాక్ దార్. మారుతున్న పరిస్థితికి ప్రతిస్పందనగా కొన్ని నిర్ణయాలను తీసుకునే అధికారం పాక్ ప్రధానికి ఇచ్చిందని తెలిపారు. మే 10వ తేదీ తెల్లవారుజామున నూర్ ఖాన్ వైమానిక స్థావరంపై దాడి చేసి భారత్ తప్పు చేసిందని అన్నారు.

నన్ను బంకర్లో దాక్కోమన్నారు!

పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారం తీర్చుకోవడానికి భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' తమ దేశ నాయకత్వంలో భయాన్ని రేకెత్తించిందన్నారు పాక్ అధ్యక్షుడు ఆసిఫ్ అలీ జర్దారీ. మే నెలలో న్యూఢిల్లీ ప్రతిదాడుల సమయంలో తన సైనిక కార్యదర్శి భద్రత కోసం తనను అత్యవసరంగా బంకర్కు వెళ్లాలని సూచించారని అన్నారు. ఇస్లామాబాద్లో జరిగిన కార్యక్రమంలో ఆసిఫ్ అలీ జర్దారీ ఈ మేరకు వ్యాఖ్యానించారు.

"నా సైనిక కార్యదర్శి నా దగ్గరకు వచ్చి సర్ యుద్ధం ప్రారంభమైందని చెప్పారు. నిజానికి నేను నాలుగు రోజుల ముందే యుద్ధం జరుగుతుందని అతనికి చెప్పాను. కానీ ఆయన నా దగ్గరకు వచ్చి సర్ బంకర్లకు వెళ్దామన్నారు. 'నా ప్రాణాలు పోవాలంటే ఇక్కడే పోతాయి. నాయకులు బంకర్లలో దాక్కొని చనిపోరు. యుద్ధభూమిలో చనిపోతారు' అని నా సైనిక కార్యదర్శితో చెప్పాను" అని జర్దారీ తెలిపారు.

గతంలో ప్రధాని సైతం ధ్రువీకరణ

నూర్ ఖాన్ ఎయిర్బేస్పై భారత్ దాడులకు పాకిస్థాన్ నాయకులు అంగీకరించడం ఇదే మొదటి సారి కాదు. గతంలో పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ స్వయంగా అంగీకరించారు. భారత క్షిపణుల దెబ్బ తమకు తగిలిందని ధ్రువీకరించారు. మే 10 తెల్లవారుజామున రావిల్పిండిలోని నూర్ ఖాన్ సహా ఇతర వైమానిక స్థావరాలపై భారత్ దాడి చేసినట్లు వెల్లడించారు.

"మే 10 తెల్లవారుజామున ప్రార్థనలు ముగించుకుని ఈత కొట్టేందుకు వెళ్లాను. అక్కడికి నా సెక్యూర్డ్ ఫోన్ మాత్రమే తీసుకెళ్లాను. ఆర్మీ చీఫ్ జనరల్ ఆసిమ్ మునీర్ నాకు ఫోన్ చేశారు. ఫోన్ ఎత్తగానే భారత్ దాడులు చేస్తున్న విషయాన్ని మునీర్ నాతో చెప్పారు. భారతదేశ బాలిస్టిక్ క్షిపణులు నూర్ ఖాన్ ఎయిర్బేస్, ఇతర ప్రాంతాలను ఢీకొట్టాయని నాకు తెలియజేశారు. వాటిని ఎదుర్కొనేందుకు పాక్ వైమానిక దళం స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానంతో పాటు చైనా యుద్ధ విమానాలను కూడా వినియోగిస్తోందని వివరించారు" అని షెహబాజ్ షరీఫ్ వ్యాఖ్యానించారు. తాజాగా నూర్ ఖాన్ ఎయిర్బేస్పై దాడి విషయాన్ని పాక్ విదేశాంగ మంత్రి ఇషాక్ దార్ కూడా అంగీకరించారు.

పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా ఆపరేషన్ సిందూర్

ఈ ఏడాది ఏప్రిల్లో పహల్గాంలో అమాయక పర్యటకులపై ఉగ్రవాదులు కాల్పులకు పాల్పడ్డారు. ఈ కాల్పుల్లో 26 మంది టూరిస్టులు ప్రాణాలు కోల్పోయారు. దీంతో పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా పాకిస్థాన్, పీఓకేలోని ఉగ్రస్థావరాలపై భారత్ మే 7న ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. ఈ క్రమంలో వందలాది మంది ముష్కరులు మరణించారు. దీంతో భారత్– పాక్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇరు దేశాల మధ్య యుద్ధ వాతావరణం ఏర్పడింది. భారత్ పై పాక్ వైమానిక దాడుల యత్నించగా, ఇండియా సైన్యం వాటిని సమర్థవంతంగా అడ్డుకుంది. ఆ తర్వాత మే 10న ఇరు దేశాల డైరెక్టర్ జనరల్స్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ (డీజీఎంఓ)ల మధ్య చర్చలు జరగ్గా, కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి వచ్చింది.

ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత సైనిక స్థావరాలు, పౌర నివాసాలను లక్ష్యంగా చేసుకుని పాక్ దాడులకు యత్నించింది. ఆ దాడులను భారత్ సమర్థవంతంగా తిప్పికొట్టింది. ప్రతిదాడులకు దిగింది. అత్యంత కచ్చితత్వంతో పాక్ లోని దాదాపు డజను సైనిక స్థావరాలను ధ్వంసం చేసింది భారత్. ఇందులో ఆ దేశానికి అత్యంత కీలకమైన పాక్ ఆర్మీ హెడ్ క్వార్టర్స్ ఉన్న చక్లాలలోని నూర్ ఖాన్ ఎయిర్బేస్తో పాటు సర్గోదా, భోలారీ వైమానిక స్థావరాలు ఉన్నాయి. దాడుల్లో ఇవి ధ్వంసమైన తీరు ఉపగ్రహ చిత్రాల్లో బయటకు వచ్చింది.

# మత మార్పిడి రాకెట్లను ఏఐతో కూల్చేయండి

ఉత్తర్ప్రదేశ్ పోలీసులకు యోగి ఆదిత్యనాథ్ ఆదేశాలు



లక్నో: మత మార్పిడి రాకెట్లను నిర్మూలించడానికి కృత్రిమ మేధస్సు (ఏఐ), ఇతర ఆధునిక సాంకేతిక సాధనాలను ఉపయోగించాలని ఉత్తర్ప్రదేశ్ పోలీసులకు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఆదేశించారు. సోషల్ మీడియా, సైబర్ నేరాలపై కఠినమైన నిఘా ఉంచాలని సూచించారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే లేదా కుల, మత సామరస్యాన్ని దెబ్బతీసే ప్రయత్నాలకు వ్యతిరేకంగా జీరో టాలరెన్స్ విధానాన్ని అవలంబించాలని కోరారు. లఖ్నవూలో జరిగిన సీనియర్ పోలీసు అధికారుల సమావేశం 'పోలీస్ మంథన్'లో యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ పాల్గొన్నారు. ఈ మేరకు కీలక వ్యాఖ్యలు చేశారు.

వారి పట్ల జాలి వద్దు : యూపీ ముఖ్యమంత్రి యోగి పాకిస్థాన్, బంగ్లాదేశ్, నేపాల్ను ఆనుకుని ఉన్న అంతర్జాతీయ సరిహద్దుల నుంచి దేశంలోకి ప్రవేశించే ఉగ్రవాద కార్యకలాపాల నెట్వర్క్ గురించి పోలీసులు, అధికారులతో యోగి ఆదిత్యనాథ్ సమీక్షించారు. ఈ క్రమంలో సరిహద్దు నిఘాను బలోపేతం చేయాల్సిన అవసరాన్ని యోగి నొక్కి చెప్పారు. వ్యవస్థీకృత మత మార్పిడి నెట్వర్క్లను అరికట్టడానికి కృత్రిమ మేధస్సు, ఆర్థిక ట్రయల్ విశ్లేషణ, సాంకేతిక పరిశీలన, ఆధునిక వనరులను సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని సూచించారు. కులం, మతం ఆధారంగా సమాజాన్ని విభజించడానికి, పోలీసులపై ఒత్తిడి తీసుకురావడానికి, అరాచకాన్ని సృష్టించడానికి ప్రయత్నించే శక్తుల పట్ల ఎటువంటి దయ, జాలి చూపొద్దని అన్నారు.

'మత మార్పిడులు పెద్ద సవాల్' : ఉగ్రవాదం, మాదకద్రవ్యాల అక్రమ రవాణాను అరికట్టడానికి సరిహద్దు భద్రత, ఉగ్రవాద నిరోధక యంత్రాంగాలను సాంకేతికంగా బలోపేతం చేయాలని ఉత్తర్ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి సూచించారు.




## 'మా ఇల్లు' అనాధాశ్రమాన్ని సందర్శించిన మంత్రి సీతక్క

### చిన్నారులకు ధైర్యం నింపిన మంత్రి వసతులు కల్పిస్తామని హామీ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : జనగామ జిల్లా జాఫర్‌గడ్ మండలంలో ఉన్న "మా ఇల్లు" అనాధాశ్రమాన్ని రాష్ట్ర మంత్రి సీతక్క ఆదివారం సందర్శించారు. ఆశ్రమంలో నివసిస్తున్న చిన్నారులతో మమేకమై మాట్లాడిన మంత్రి వారి ఆరోగ్యం, చదువు, వసతులపై ఆరా తీశారు. పిల్లలతో ఆప్యాయంగా మాట్లాడుతూ వారి బాగోగులు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకులు గాదె ఇన్నయ్య ఇటీవల ఎన్ఐఏ చేత అరెస్టు కావడంతో ఏర్పడిన పరిస్థితులపై మంత్రి సీతక్క స్పందించారు. గాదె ఇన్నయ్య సతీమణిని ఓదార్చి, ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు. "ఎన్నో కష్టనష్టాలు ఓర్చుకుంటూ అనాధాశ్రమాన్ని నడుపుతున్న మీ సేవ అభినందనీయం. ఎలాంటి నిరాశకు లోనవద్దు" అంటూ మంత్రి హామీ ఇచ్చారు. గాదె ఇన్నయ్యను మిస్ అవుతున్నామని ఆశ్రమంలోని విద్యార్థులు మంత్రికి చెప్పగా, ఆమె భావోద్వేగానికి లోనయ్యారు. పిల్లలకు ధైర్యం చెబుతూ, "క్రమశిక్షణతో మెలగాలి, ధైర్యంగా ఉండాలి. బాగా చదువుకుంటేనే మంచి భవిష్యత్తు ఉంటుంది" అని సూచించారు. విద్యార్థులకు అవసరమైన అన్ని వసతులు ప్రభుత్వం తరపున కల్పిస్తామని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. అందుకే తరచుగా ఈ ఆశ్రమాన్ని సందర్శిస్తున్నానని, చిన్నారుల సంక్షేమమే తన లక్ష్యమని పేర్కొన్నారు. అనంతరం చిన్నారులతో కలిసి ఫోటోలు దిగిన మంత్రి సీతక్క, వారి చదువుల్లో మెరుగైన ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భన ఆశ్రమంలోని పిల్లల్లో కొత్త ఉత్సాహం, నమ్మకాన్ని కలిగించింది.

## కాంగ్రెస్‌లో గ్రూప్ రాజకీయాలు..

### తాండూర్‌లో వేరువేరుగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ వేడుకలు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : అధికార కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను తాండూర్ మండలంలో రెండు చోట్ల వేరువేరుగా నిర్వహించడం చర్చనీయాంశంగా మారింది. ఇక్కడి నేతల తీరు ఎవరికీ వారే యమునా తీరే అన్న చందంగా ఉంది.ఇటీవల బెల్లంపల్లిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఓ కార్యక్రమంలో పొడచూపిన గ్రూపు విభేదాల నేపథ్యంలో ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి గ్రూపు రాజకీయాలకు అవకాశం ఇవ్వొద్దని అందరు కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. మండలంలోని మాదారం టౌన్ షిప్ ఐఎన్టీయూసీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు సూరం రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరగగా, తాండూరు మండల కేంద్రం ఐబీలో పార్టీ మండల అధ్యక్షుడు ఎండి ఈసా ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. దీంతో తటస్థంగా ఉన్న కార్యకర్తలు ఏ కార్యక్రమానికి హాజరు కావాలో తెలియక అయోమయానికి గురయ్యారు.

## బాంబు బెదిరింపు

- రెండు ఇండిగో విమానాలకి బెదిరింపు మెయిల్
- అప్రమత్తమైన శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ అధికారులు

తెలంగాణ బ్యూరోప్రతినిధిః విమానాలకు బాంబు బెదిరింపుల గండం వదలడం లేదు. తాజాగా రెండు ఇండిగో ఫ్లైట్స్ కు బాంబు బెదిరింపు మెయిల్ రావడం తీవ్ర కలకలం రేపింది. జిద్దా నుంచి వస్తున్న ఇండిగో విమానం, కొచ్చి కేరళ నుంచి వస్తున్న ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు మేలు వచ్చింది. విమానంలో ఆర్డిఎక్స్ పెట్టామని ఎప్పుడన్నా పేలి పోతుందని ఈ రెండు విమానాలకి బాంబు మెదిరింపు మెయిల్ రావడంతో అప్రమత్తమైన శంషాబాద్ ఎయిర్పోర్ట్ అధికారులు. వివిధ ప్రాంతాల నుంచి వస్తున్న విమానాలని ఐసోలేషన్ కి తరలించి తనిఖీలు చేపట్టారు. కోల్ కత్తా నుండి శంషాబాద్ ఎయిర్పోర్ట్ కు వస్తున్న ఇండిగో విమానం పైలెట్ ట్రాఫిక్ కంట్రోల్ కి కంప్లైంట్ చేశాడు. శంషాబాద్ ఎయిర్ పోర్ట్ నుండి ఏడు నాటికల్ మైళ్ల దూరంలో వస్తున్న ఇండిగో విమానం మొయినాబాద్ చిలుకూరు బాలాజీ వైపు నుండి ఎయిర్పోర్ట్ శంషాబాద్ లో ల్యాండ్ అవుతుండగా లేజర్ లైట్ వేశారని ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ కి కంప్లైంట్ చేశాడు ఇండిగో పైలెట్. ఈ ఘటనలతో ఎయిర్ పోర్ట్ అధికారులు అప్రమత్తమయ్యారు.

## తెలంగాణ పోలీస్ శాఖలో కీలక మార్పులు

- జీహెచ్ఎంసీ పునర్విభజన నేపథ్యంలో మూడు పోలీస్ కమిషనరేట్‌లలో మార్పులు
- మూడు కమిషనరేట్‌లను 12 జోన్‌లుగా మార్పు

తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణ పోలీస్ శాఖలో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. జీహెచ్ఎంసీ పునర్విభజన నేపథ్యంలో మూడు పోలీస్ కమిషనరేట్ లలో మార్పులు చేశారు అధికారులు. మూడు కమిషనరేట్ లను 12 జోన్ లుగా విభజించారు.

వాటిల్లో హైదరాబాద్ లో 6 జోన్‌లు, సైబరాబాద్ లో 3 జోన్ లు, రాచకొండలో 3 జోన్ లు ఏర్పాటు చేశారు. హైదరాబాద్ కమిషనరేట్ లో కలవనున్న శంషాబాద్, రాజేంద్ర నగర్ జోన్లు ఇక పై శంశాబాద్ ఎయిర్‌పోర్ట్ సైతం హైద్రాబాద్ కమీషనరేట్ లో భాగం కానుంది.

హైదరాబాద్ లో 6 జోన్‌లు
చార్మినార్ జోన్
గోల్కొండ జోన్
ఖైరతాబాద్ జోన్
రాజేంద్రనగర్ జోన్
సికింద్రాబాద్ జోన్
శంషాబాద్ జోన్

సైబరాబాద్ కమిషనరేట్ లో భారీ మార్పులు
శేరిలింగంపల్లి జోన్ ..
శేరిలింగంపల్లిజోన్ లోకి మొయినాబాద్ నుంచి పటాన్ చెరు దాకా
కూకట్పల్లి జోన్ లోకి మాదాపూర్
కుత్బుల్లాపూర్ జోన్

రాచకొండ కమిషనరేట్
ఎల్బి నగర్ జోన్
మల్కాజిగిరి జోన్
ఉప్పల్ జోన్

పోలీస్ జిల్లాలుగా యాదాద్రి జిల్లా ఎస్పీ మహేశ్వరం జోన్ మారనున్నాయి. షాద్ నగర్, చేవెళ్లను కలుపుతూ ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ గా ఏర్పాటు చేసే యోచనలో పోలీస్ శాఖ ఉన్నట్లు తెలుస్తోంది.

## నేడు బతుకమ్మ యంగ్ ఫిలిం మేకర్స్ ఛాలెంజ్ అవార్డుల ప్రదానం



### ఎఫ్‌డీసీ చైర్మన్ దిల్ రాజు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'బతుకమ్మ యంగ్ ఫిలిం మేకర్స్ ఛాలెంజ్ 2025' అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం నేడు సోమవారం ఉదయం 10 గంటలకు రవీంద్రభారతి మెయిన్ ఆడిటోరియంలో జరుగుతుందని ఎఫ్‌డీసీ చైర్మన్ దిల్ రాజు ఆదివారం నాడు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ ప్రజా పాలన ప్రారంభమైన నాటి నుంచి ప్రభుత్వం అమలు చేస్తోన్న వివిధ సంక్షేమ పథకాలపై షార్ట్ ఫిలిమ్స్ తోపాటు పాటలను బతుకమ్మ ఉత్సవాల సందర్భంగా ఆహ్వానించారు. ఈ పోటీలో పాల్గొన్న ప్రతిఒక్కరూ ఈ కార్యక్రమానికి హాజరుకావాలని ఆయన కోరారు. ఎంపికైన ఉత్తమ ఫిల్మ్‌లకు ముఖ్య అతిథుల చేతులమీదుగా నగదు బహుమతులు, సర్టిఫికెట్స్ అందజేయనున్నట్లు ఆయన తెలిపారు.

# దమ్ముంటే నెల రోజుల పాటు అసెంబ్లీ నిర్వహించాలి

- ప్రభుత్వానికి బీజేపీ పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి డిమాండ్
- గత బీఆర్ఎస్ మాదిరే నిబంధనలు తుంగలోకి తొక్కుతున్న కాంగ్రెస్
- గతంలోనూ వింటర్ సీజన్ కేవలం ఒకే రోజు నిర్వహించిన సీఎం రేవంత్ రెడ్డి అని మండిపాటు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణలో నేటి నుంచి జరగబోయే శీతాకాల అసెంబ్లీ సమావేశాలు కనీసం నెల రోజుల పాటు నిర్వహించి అన్ని ప్రజా సమస్యలపై చర్చించాలని బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రొసీజర్స్ ప్రకారం అసెంబ్లీ 100 రోజుల పాటు నిర్వహించాల్సి ఉన్నా గత బీఆర్ఎస్ ప్రభుత్వం మాదిరిగానే ఇప్పుడు రేవంత్ రెడ్డి నిబంధనలు తుంగలోకి తొక్కుతున్నారని మహేశ్వర్ రెడ్డి విమర్శించారు. రేపటి నుంచి జరగనున్న అసెంబ్లీ శీతాకాల సమావేశాలు ఎన్ని రోజులు నిర్వహిస్తారో చెప్పాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గతంలోనూ వింటర్ సీజన్ కేవలం ఒకే రోజు నిర్వహించిన ఘనత రేవంత్ రెడ్డికి దక్కిందని ఇప్పుడైనా ప్రజాసమస్యలన్నింటిపై చర్చించేందుకు సభను ఎన్ని రోజులు నిర్వహించబోతున్నారో చెప్పాలన్నారు. ఇవాళ నాంపల్లిలోని బీజేపీ స్టేట్ ఆఫీస్ లో మీడియాతో మాట్లాడిన ఏలేటి మహేశ్వర్ రెడ్డి.. రాష్ట్రంలో రైతులు, రైతు కూలీల సమస్యలు ఉన్నాయని రైతు కూలీలకు రూ. 15 వేలు ఇస్తామని హామీ ఇచ్చి రూ. 12 వేలే ఇస్తామన్నారు. అవి కూడా పూర్తిగా ఇవ్వలేదన్నారు. రుణమాఫీ పూర్తిగా జరగలేదని, ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధత ఇస్తామన్న రేవంత్ రెడ్డి ఇప్పటి వరకు ఆ విషయం ప్రస్తావించడం లేదని నిలదీశారు. 420 హామీలు ఇచ్చి వాటిని గాలికి వదిలేశారని విమర్శించారు.

ఉద్యోగాల భర్తీ, మహిళలకు నెలకు 2500, కల్యాణ లక్ష్మి కింద మహిళలకు తులం బంగారం వంటి అనేక హామీలు ఇచ్చి వాటిని తుంగలోకి తొక్కిందన్నారు. పూర్తిగా అవినీతి, అక్రమాల్లో కూరుకుపోయిన ఈ ప్రభుత్వం ఇవాళ కనీసం ప్రజా సమస్యలపై చర్చించే దమ్ములేదన్నారు. అసెంబ్లీలో ఎన్ని రోజులైనా ఎవరొచ్చినా చర్చకు సరేనన్న రేవంత్ రెడ్డి ఇవాళ ఎందుకు తప్పించుకు తిరుగుతున్నారని ప్రశ్నించారు. హిల్ట్ పాలసీపై తాను పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చానని దీనిపై చర్చకు ప్రభుత్వం సిద్ధమా? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో అనేక ప్రాజెక్టులు కనీసం రిపేర్స్ కు కూడా నోచుకోలేదని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీల సమస్యలతో పాటు బీసీలకు ఇచ్చిన రిజర్వేషన్ల హామీ ఇప్పటికి నెరవేరలేదంటే ఇది రేవంత్ రెడ్డి సర్కార్ నిర్వాకం అని దుయ్యబట్టారు. ప్రజాసమస్యలన్నింటిపై చర్చించేందుకు కనీసం నెల రోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించే దమ్ము ఈ ప్రభుత్వానికి ఉందా అని నిలదీశారు. భూభారతి పేరుతో కొత్త విధానం తీసుకువచ్చి ఉన్న భూములను హారతి పట్టిస్తున్నారని ఎద్దేవా చేశారు. తెలంగాణలో పూర్తిగా ప్రజారోగ్యం నిర్వీర్యం అయిందని వీటిపై చర్చించే దమ్ము ఈ ప్రభుత్వానికి ఉందా అని నిలదీశారు. ప్రజా దర్బార్ నిర్వహిస్తామన్న రేవంత్ రెడ్డి.. ఏమైంది మీ ప్రజాదర్బార్ అని నిలదీశారు. ప్రజాదర్బార్ లో వచ్చిన సమస్యలు పరిష్కారం విషయంలో శ్వేత పత్రం విడుదల చేయాలన్నారు. రాష్ట్రం ఆర్థిక పరిస్థితి రోజు రోజుకు దిగజారిపోతోందని, పూర్తిగా దివాళా తీస్తుంటే దీనిపై ఏదైనా ప్రణాళిక ఉందా దీనిపై చర్చించే దమ్ము ప్రభుత్వానికి ఉందా అని ప్రశ్నించారు. ఎవరితోనో ఫుట్ బాల్ ఆడేందుకు రేవంత్ రెడ్డి రూ. 100 కోట్లు వెచ్చిస్తున్నారు? ఎందుకు ఈ హెచ్చులు అని ప్రశ్నించారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని హామీ ఇచ్చి ఎందుకు తాత్సారం చేస్తున్నారు? కోర్టుకు అబద్దాలు చెప్పి ఫార్మాసిటీ భూములను ఫోర్త్ సిటీకి మార్చుకుంటున్న మీకు వీటిపై చర్చించే దమ్ము ధైర్యం సీఎం రేవంత్ రెడ్డికి ఉందా అని ప్రశ్నించారు. చేనేత రంగాన్ని పూర్తిగా విస్మరిస్తున్నారు. ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగులకు వారి బెన్ఫిట్స్ ఇవ్వలేకపోతున్నారు. ఇంతకంటే ఘోరం ఇంకొకటి ఉండదన్నారు.

బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో జరిగిన అక్రమాలపై విచారణ జరిపిన బాధ్యులను కటకటాల వెనక్కి పంపుతానని ప్రగల్భాలు పలికిన రేవంత్ రెడ్డి ఎంత మందిపై కేసులు నమోదు చేసి ఎంత మందిపై చర్యలు తీసుకున్నారో చర్చకు సిద్ధమా అని ప్రశ్నించారు. మంత్రులపై అవినీతి ఆరోపణలు ఉన్నాయని వీటన్నింటిని చర్చకు సిద్ధమా అని నిలదీశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు , జిల్లా సహకార కేంద్ర బ్యాంకుల ఎన్నికైన పాలకవర్గాల రద్దు విషయంలో బీజేపీ అసెంబ్లీలో పోరాటం చేస్తుందన్నారు.

## ఎంపీటీసీ - జడ్పీటీసీ ఎన్నికలు

# 42శాతంతోనే వెళ్లాలి



- వచ్చే అసెంబ్లీలో రిజర్వేషన్లపై చర్చ జరుపాలి
- చట్టబద్ధంగా అమలు చేసి బీసీలకు న్యాయం చేయాలి
- జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం

తెలంగాణ బ్యూరోప్రతినిధిః బీసీలకు వచ్చే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలను 42శాతం రిజర్వేషన్లోనే ఎన్నికలు నిర్వహించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. గ్రామపంచాయతీ ఎన్నికలు ముగిశాయి. ఇంకా జడ్పిటిసి/ఎంపిటిసి ఎన్నికలు కూడా త్వరలో జరుగుతాయని ప్రభుత్వం ప్రకటిస్తోంది. బి.సి.లు సర్పంచ్ ఎన్నికలలో 51 శాతం విజయం సాధించారు అయిన ప్రభుత్వానికి సిగ్గు లేదని అన్నారు. వచ్చే అసెంబ్లీ లో రిజర్వేషన్లపై చర్చ జరిపి చట్టబద్దంగా అమలు చేయాలని సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. జడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికలు మాత్రం పార్టీ ప్రతికగానే జరుగుతాయి. కాబట్టి చట్టబద్ధమైన బీసీ రిజర్వేషన్లను 42 శాతంకి పెంచిన తర్వాతనే ఎన్నికలు జరపాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ ఎన్నికలు పార్టీ ప్రతిపదికగా కాకుండా స్వతంత్రంగా జరుగుతాయని మౌనంగా ఉన్నాము. కానీ ఇప్పుడు ఎట్టి పరిస్థితులలో 42 శాతం కు పెంచే వరకు వదిలిపెట్టి ఉండదని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత రెండు సంవత్సరాలుగా 42 శాతం కు పెంచిన తర్వాతనే ఎన్నికలకు వెళతామని కొన్ని వందలసార్లు ప్రకటించి మోసం చేసి ఎన్నికలకు వెళ్లారు. బీసీలకు అన్యాయం చేశారు. 42 శాతం ప్రకటించి మరలా దానిని 22 శాతం తగ్గించి ఆచరణలో 17శాతం తగ్గించి అక్రమాలకు పాల్పడ్డారు. ఇది చాల దుర్మార్గం. ప్రభుత్వ ఎంత తగ్గించి %-% అన్యాయం చేయాలనీ చూస్తుంటే బి.సి.లు తిరగబడి మొత్తం సీట్లలో 51శాతం సర్పంచ్ పదవులు బి.సి.లు స్వాదీనం చేస్తున్నారు. ఇప్పుడు స్థానిక సంస్థలలో బీసీలకు ఇచ్చిన రిజర్వేషన్లకు రాజ్యాంగబద్ధ, చట్టబద్ధత, న్యాయబద్ధత ఉంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 243-డి-6 ప్రకారం రిజర్వేషన్లు నిర్ణయించే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉంది. అలాగే అసెంబ్లీలో బీసీ బిల్లు చట్టం చేశారు. జనాభా లెక్కలు తీసి న్యాయ బద్ధం చేశారు. గతంలో సుప్రీంకోర్టు అనేకసార్లు తీర్పులలో జనాభా లెక్కలు ఉంటే దాని ప్రకారం రిజర్వేషన్లు పెంచవచ్చని తీర్పు చెప్పారు. అన్ని కోణాలలో పెంపుదలకు మద్దతు ఉంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 243-డి6 ప్రకారం స్థానిక సంస్థలోని బీసీ రిజర్వేషన్లు పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి రాజ్యాంగ అధికారం ఇచ్చింది కావున అసెంబ్లీ చట్టం చేశారు జీవో తీసి వెంటనే ఎన్నికలు జరపవచ్చు. ఎందుకంటే జనాభా లెక్కలు ఉన్నవి అసెంబ్లీ చట్టం చేశారు అలాగే సుప్రీంకోర్టు అగ్ర కులకు 10శాతం రిజర్వేషన్లు పెట్టినప్పుడు కేసులో 50% సీలింగ్ ఎత్తివేసింది. పైగా ఇందిరా సహానీ కేసులో ఎంపరికల్ డాటా ఉంటే 50% సీలింగ్ ను అధిగమించవచ్చునని సుప్రీం కోర్టు అభిప్రాయం కూడా ఉన్నది. ఇప్పుడు అన్ని కోణాల్లో చూస్తే కేసు గెలిచే అవకాశం ఉంది. చట్ట ప్రకారము, న్యాయప్రకారము రాజ్యాంగపరమైన అవరోధాలు లేవు కావున సుప్రీంకోర్టులో కేసు గెలుస్తుంది. ఎందుకంటే రిజర్వేషన్లు పెంచడానికి న్యాయపరమైన - చట్టపరమైన రాజ్యాంగపరమైన అవరోధాలు ఏమీ లేవు కేసు బలంగాయుంది. రిజర్వేషన్లు పెంచడానికి కులాల వారీగా లెక్కలు తీశారు. అసెంబ్లీలో చట్టం చేశారన్నారు. స్థానిక సంస్థల రిజర్వేషన్లు విషయంలో మహారాష్ట్ర, ఉత్తర ప్రదేశ్, మధ్యప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లో కూడా బీసీలకు వ్యతిరేకంగా తీర్పులు వచ్చాయి. కానీ ఆ రాష్ట్రాలలో బీసీలు తిరగబడలేదు. కానీ మన రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ల రక్షణ కోసం రాష్ట్ర బంద్ జరపడం గర్వించదగిందని అన్నారు. ఇది మన రాష్ట్రంలోని బీసీల చైతన్యానికి ప్రతీక అని గుజ్జ సత్యం పేర్కొన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనైనా రిజర్వేషన్లు పెంచిన తరువాతే ఎన్నికలకు వెళ్లాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తామని గుజ్జ సత్యం హెచ్చరించారు.

## ప్రపంచ పర్యావరణ సంస్థతో కలిసి నడవండి

- పర్యావరణంతోనే మనుగడ
- పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరు పైన ఉంది
- పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి
- ప్రజలు చైతన్యంతో మొదలు ప్లాస్టిక్ సంచులు కవర్లు వాడొద్దు
- తెలంగాణ రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క పిలుపు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ప్రపంచ పర్యావరణ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు అంతర్జాతీయ పర్యావరణ వేత్త ప్రముఖ రచయిత డాక్టర్ సిహెచ్ భద్ర గారి ఆధ్వర్యంలో గత 14 సంవత్సరాలుగా ఢిల్లీ నుంచి గల్లీ దాకా ప్రపంచ పర్యావరణ సంస్థ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ మహా ఉద్యమాన్ని నిర్మిస్తున్నారు ఆసియా ఖండంలోని అతిపెద్ద మహా జాతర గిరిజనుల ఆదివాసీల ఆరాధ్య విలవిలుపు శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరలో గత 14 సంవత్సరాలుగా ప్లాస్టిక్ రహిత మేడారం జాతర నిర్వహించాలని ప్రపంచ పర్యావరణ సంస్థ ఆధ్వర్యంలో రూపొందించిన వాల్పోస్టర్లను మంత్రి సీతక్క చేతుల మీదుగా హైదరాబాదులోని ప్రజా భవన్ లో ఆవిష్కరించారు ఈ సందర్భంగా మంత్రి సీతక్క ప్రపంచ పర్యావరణ సంస్థ దేశంలోని అత్యంత ఉన్నత విలువలతో భవిష్యత్తు తరాల కోసం ఆదివాసీల అస్తిత్వం కోసం భద్ర గారి నేతృత్వంలో పనిచేయడం చాలా గొప్ప విషయం అన్నారు ప్రతి ఒక్కరూ ప్రపంచ పర్యావరణ సంస్థ చేస్తున్న కార్యక్రమాల్లో భాగస్వాములై కాలుష్య రహిత ప్లాస్టిక్ రహిత మేడారం నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు కలిసి రావాలని మేడారం జాతరలో ఇష్టం వచ్చినట్టుగా విచ్చలవిడిగా ప్లాస్టిక్ వాడొద్దని చెట్లని నరకొద్దని కేవలం నాలుగు రోజుల జాతర కోసం 40 సంవత్సరాల కాలుష్యాన్ని వెదజల్లుద్దని ప్రజా రవాణాన్ని పూర్తిగా వినియోగించుకొని జాతర సందర్భంగా మందు బాటిళ్లు సీసాలు ప్లాస్టిక్ బాటిళ్లు చుట్టుపక్కల పొలాల్లో వేయడం మూలంగా రైతులు వ్యవసాయం చేస్తున్నప్పుడు వాళ్ల కాళ్ళకు గుచ్చుకొని వాళ్ళ ఆరోగ్యం దెబ్బతినే ప్రమాదం ఉంది. ముఖ్యంగా అనేక మూగజీవాలు తెలియక ప్లాస్టిక్ వస్తువులను మందు బాటిల్ తినడం మూలంగా ఆ జంతువులు చనిపోయి అంతరించిపోయే ప్రమాదం ఉంది ప్రతి ఒక్కరూ బాధ్యత తోటి విజ్ఞత తోటి కాలుష్యరైత మేడారం జాతర 2026 నిర్వహణ కోసం ప్రపంచ పర్యావరణ సంస్థ పిలుపులో భాగంగా ప్రతి ఒక్కరూ బాధ్యత తోటి సమ్మక్క సారలమ్మ ఆశీస్సులతోటి పనిచేయాలని పిలుపునిచ్చారు తొందర్లో మేడారంలో అతి గొప్ప మహారాళ నిర్వహిస్తామని అందుకు సమ్మక్క సారక్క సీతక్క విమలక్క సారథ్యం వహిస్తారని ప్రపంచ పర్యావరణ సంస్థ అధ్యక్షుడు డాక్టర్ సిహెచ్ భద్ర పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ప్రపంచ పర్యావరణ సంస్థ ప్రధాన కార్యదర్శి నిఖిల్ సాయి కోనేటి జాతీయ యువజన కార్యదర్శి సుమీర్ ప్రబోధ భారత్ వజ్ర ఈవెంట్ సంస్థ అధినేత అరుణ్ కుమార్ తదితరులు పాల్గొని కాలుష్యరైత మేడారం కోసం మహా ర్యాలీని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## బీసీల రిజర్వేషన్లు శాసన సభలో మరోసారి చర్చించాలి

- రాజ్యాంగ సవరణే శాశ్వత పరిష్కారం
- ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు చట్టపరంగా జరపాలి
- సీఎం రేవంత్ రెడ్డి అఖిలపక్షంతో ఢిల్లీకి వెళ్లాలి
- ప్రధానమంత్రి నరేంద్రమోడీతో చర్చలు జరపాలి
- జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గవ్వల భరత్ కుమార్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః బీసీల రిజర్వేషన్లకు చట్ట బద్దత కల్పించాలంటే రాజ్యాంగ సవరణే అందుకు పరిష్కారమని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గవ్వల భరత్ కుమార్ స్పష్టం చేశారు. బీసీ రిజర్వేషన్లపై మరోసారి శాసన సభలో చర్చించాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకువెళ్లాలని ప్రధాని నరేంద్రమోడీతో చర్చలు జరుపాలని డిమాండ్ చేశారు.

ప్రభుత్వం కోర్టులో సరియైన వాదనలు వినిపిస్తే న్యాయపరంగా కేసు గెలుస్తుంది అన్నారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపల్, కార్పోరేషన్ ఎన్నికల్లో రిజర్వేషన్లను పార్టీ పరంగా అంగీకరించేది లేదని హెచ్చరించారు. రిజర్వేషన్ల కేసు హై కోర్టులో నడుస్తుంది బలమైన వాదనలు వినిపిస్తే కేసు గెలుస్తుందని అన్నారు. ఈ కేసు రాజ్యాంగపరంగా బలంగా యుంది. రాజ్యాంగంలోని 243-డి-6 ప్రకారం రాష్ట్ర ప్రభుత్వానికి బీసీ రిజర్వేషన్లను నిర్ణయించే అధికారం ఉంది. దీని ప్రకారం జీవో జారీ చేశారు. రాజ్యాంగ బద్దత ఉన్నది.

చట్ట ప్రకారమే జీవో విడుదల చేశారు.

ప్రజల చేత ఎన్నుకోబడి శాసనసభలో చేసిన బీసీ బిల్లు పాసయింది. న్యాయపరంగా కూడా జీవోకు బలం ఉంది. చట్ట బద్ధత యుంది. అందుకు మండల్ కమిషన్ కేసు సందర్భంగా 9 మంది జడ్జీల ధర్మాసనం తీర్పు ప్రకారం జనాభా లెక్కలు ఉంటే దానిని అనుగుణంగా రిజర్వేషన్లు పెంచవచ్చు అని తీర్పు చెప్పింది. ప్రత్యేకంగా డెడికేటెడ్ బీసీ కమిషన్ వేసి జనాభా లెక్కలు తీసి రిజర్వేషన్లు పెంచుకోవచ్చని సుప్రీంకోర్టు కృష్ణమూర్తి కేసులో తీర్పు చెప్పింది. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల సందర్భంగా 50% సీలింగ్ ను సుప్రీంకోర్టు ఎత్తివేసింది. సమయం %-% సందర్భాన్ని బట్టి 50 శాతం సడలించాలని ఆదేశాలున్నవి.

అగ్రకులాలకు రిజర్వేషన్లపై ఈ కేసు సందర్భంగా 50% సీలింగ్ ఎత్తివేసారు. బీసీ కేసు సందర్భంగా ఎత్తివేయడానికి అభ్యంతరం ఏమిటి అని ప్రశ్నించారు. రాజకీయ రిజర్వేషన్లకు 50 శాతం సీలింగ్ కు అర్థం హేతుబద్దత లేదు. ఎందుకంటే విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లకు "మెరిట్" దెబ్బ తింటుందని చేసే వాదనకు కొంతవరకు హేతు బద్దత న్యాయం యుంది. మండల్ కమిషన్ కేసులో కూడా రాజకీయ, విద్య, ఉద్యోగాలకు "మెరిట్" ఉంటుందని 50 శాతం సీలింగ్ ప్రస్తావన యుంది. చదువు రాని వారు కూడా ఎన్నికలలో పోటీ చేస్తారు.

అలాంటప్పుడు ఈ రాజకీయ రిజర్వేషన్లకు 50 శాతం సీలింగ్ నిబంధనకు ఎలాంటి హేతుబద్ధమైన కారణం లేదు. ఇది పూర్తి అసంబద్ధమైనది. రిజర్వేషన్ల కేసులో 60 బీసీ సంఘాలు కేసులు వేశారు పిటిషనర్ల వాదన కూడా వినకుండా ఎన్నికలకు వెళ్లాలని చూస్తే సహించేదు లేదని గవ్వల భరత్ కుమార్ హెచ్చరించారు.

## సిగాచీ' దుర్ఘటన

### సీఈవోను అరెస్ట్ చేసిన పోలీసులు

తెలంగాణ బ్యూరోప్రతినిధి: సిగాచీ సంస్థ సీఈవో అమిత్‌రాజ్ సిన్హాను పటాన్‌చెరు పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ ఏడాది జూన్ 30న సంగారెడ్డి జిల్లా పాశమైలారం పారిశ్రామికవాడలోని సిగాచీ పరిశ్రమలో భారీ విస్ఫోటం సంభవించి.. 54 మంది మృతిచెందిన సంగతి తెలిసిందే. దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు.. వివిధ అంశాలపై విచారణ చేపట్టారు. ఈ క్రమంలో శనివారం రాత్రి గుట్టుచప్పుడు కాకుండా సిగాచీ సీఈవోను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

## టీ.టీడీపీ నేత పిన్నమనేని సాయిబాబా కన్ను మూత

### చంద్రబాబు సహా పార్టీ నేతల ఘన నివాళి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : అఖిల భారత ఎన్. టీ. ఆర్ ఫాన్స్ అసోసియేషన్ అధ్యక్షులు వికలాంగుల సంస్థ మాజీ చైర్మెన్ తెలుగుదేశం పార్టీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పిన్నమనేని సాయిబాబా శనివారం అర్ధరాత్రి కన్ను మూశారు. ఆయన మరణం పట్ల పార్టీ అధినేత ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు విచారం వ్యక్తం చేశారు. సాయిబాబా కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. ఆయన మరణం పార్టీకి తీరని లోటుగా పేర్కొంటూ సంతాపం తెలిపారు. ఈ మేరకు తన ఎక్స్ ఖాతాలో బాధను ప్రజలతో పంచుకున్నారు. " పిన్నమనేని సాయిబాబా మరణం విచారకరం. దశాబ్దాల తరబడి సాయిబాబా పార్టీకి అంకితభావంతో చేసిన సేవలు చిరస్మరణీయం. ఆయన మృతి పార్టీకి, వ్యక్తిగతంగా నాకు తీరని లోటు. ఎప్పుడు పార్టీ కార్యాలయానికి వెళ్లినా ముందుగా ఎదురొచ్చి స్వాగతం పలికే సాయిబాబా దూరం కావడం బాధాకరం. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ... సాయిబాబా కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేస్తున్నాను" అని చంద్రబాబు నాయుడు పోస్ట్ చేశారు. కాగా తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు బక్కని నరసింహులు, రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షురాలు కాట్రగడ్డ ప్రసూన, తెలుగుదేశం పార్టీ తెలంగాణ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షురాలు నందమూరి సుహాసిని సికింద్రాబాద్‌లోని పిన్నమనేని సాయిబాబా నివాసానికి చేరుకుని ఆయన పార్థివదేహానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ఎల్బీనగర్ నియోజకవర్గ పార్టీ నాయకులు గాంధీ , తెలుగు యువత మాజీ మల్కాజ్గిరి పార్లమెంట్ అధ్యక్షులు సాయి నాగార్జున, రాష్ట్ర బీసీ సెల్ మాజీ అధ్యక్షులు సతీష్ , మల్కాజ్గిరి పార్లమెంట్ కన్వీనర్ కంది కంటి అశోక్ కుమార్ గౌడ్ , మెదక్ పార్లమెంట్ కన్వీనర్ ఇల్లందు రమేష్ , మాజీ రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి పద్మా చౌదరి , మల్కాజ్గిరి పార్లమెంట్ ఆడ హాక్ కమిటీ సభ్యులు జనగం నర్సింగరావు , అమర్నాథ్ బాబు , రాష్ట్ర టి ఎన్ టి యు సి నాయకులు ఏబీఆర్ మోహన్ , రత్నాకర్ , సికింద్రాబాద్ రాజు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు. టీడీపీ లో పిన్నమనేని సాయి బాబా చేసిన సేవలను వారు స్మరించుకుంటూ ఆయన కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# అసెంబ్లీకి కేసీఆర్ హాజరవుతారు

- క్లారిటీ ఇచ్చినమాజీ మంత్రి టీ. హరీష్ రావు
- కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక యావరేజ్‌గా 20 రోజుల పాటే సభను నడిపారని విమర్శ
- ఈ ఏడాదీ 16 రోజులు మాత్రమే సభను నడిపారని ప్రస్తావన



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. అయితే, అసెంబ్లీకి బీఆర్ఎస్ అధినేత, ప్రతిపక్ష నేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు హాజరవుతారా లేదా అనే అంశం హాట్‌టాపిక్‌గా మారింది. ఈ విషయంపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు క్లారిటీ ఇచ్చారు. నేడు సోమవారం శాసనసభకు కేసీఆర్ వస్తున్నారని స్పష్టం చేశారు. అసెంబ్లీని కూడా కాంగ్రెస్ ప్రభుత్వం భ్రష్టు పట్టించిందని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ హయాంలో ఏడాదికి యావరేజ్‌గా 32రోజుల పాటు శాసనసభను నడిపామని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక 2024లో 24రోజుల పాటు సభను నడిపారని గుర్తుచేశారు. ఈ ఏడాది 16రోజుల పాటు మాత్రమే సభను నడిపారని ప్రస్తావించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక యావరేజ్‌గా 20రోజుల పాటు మాత్రమే సభను నడిపారని తెలిపారు.

నిన్న ఆదివారం అసెంబ్లీ మీడియా పాయింట్‌లో హరీశ్‌రావు మాట్లాడుతూ శాసన సభను నడపడానికి రేవంత్‌రెడ్డి సర్కార్ జంకుతోందని విమర్శించారు. ప్రజా సమస్యలపై ప్రతిపక్షం అడుగుతున్న అజెండాను ఎందుకు తీసుకోవటం లేదని ప్రశ్నల వర్షం కురిపించారు. పాలమూరు ఎత్తిపోతల్లో 90టీఎంసీల నుంచి 45 టీఎంసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు తగ్గించిందని నిలదీశారు. 45 టీఎంసీలకు ఉత్తరం రాశారా? లేదా? సమాధానం చెప్పాలని సవాల్ విసిరారు. మహబూబ్‌నగర్, నల్లగొండ, రంగారెడ్డి జిల్లాల మధ్య ఈ ప్రభుత్వమే పంచాయితీ పెడుతోందని ధ్వజమెత్తారు. పాలమూరు, రంగారెడ్డి డీపీఆర్ వాపస్ వచ్చిందా? లేదా? చెప్పాలని హరీశ్‌రావు ప్రశ్నించారు . ఇప్పటికీ డీపీఆర్ ఎందుకు రీసబ్మిట్ చేయలేదు? అని నిలదీశారు. అసెంబ్లీని 45రోజుల పాటు జరపాలని గతంలో కాంగ్రెస్ డిమాండ్ చేసిందని గుర్తుచేశారు. ప్రస్తుత సమావేశాలు కనీసం 15రోజుల పాటు జరపాలని డిమాండ్ చేశారు. కృష్ణా జలాల్లో తెలంగాణ నీటి వాటాపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పే లెక్కలు కాదని.. సమావేశాల కోసం తాము ఫుల్‌గా ప్రిపేర్ అయ్యామని స్పష్టం చేశారు. సభలో ప్రధాన ప్రతిపక్షానికి ఇవ్వాల్సిన సమయం ఎందుకు ఇవ్వటం లేదని ప్రశ్నించారు. అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కూడా సభ సంప్రదాయాలు పాటించాలని హరీశ్‌రావు విజ్ఞప్తి చేశారు . తమ సమయాన్ని కాలరాస్తున్నారని మండిపడ్డారు. తమ హక్కులు కాపాడాల్సింది స్పీకరేనని చెప్పుకొచ్చారు. 8, 7మంది సభ్యులున్న వారికి ఇచ్చిన సమయమే తమకూ ఇస్తే ఎలా అని ప్రశ్నించారు. హౌస్ కమిటీని ఎందుకు నియమించటం లేదని నిలదీశారు. వ్యవహారాల మంత్రిగా శ్రీధర్ బాబు ఫెయిల్ అయ్యారని విమర్శించారు. లోపం స్పీకర్ దగ్గర ఉందా? శాసనసభ వ్యవహారాల మంత్రి దగ్గర లోపం ఉందా? అని ఎద్దేవా చేశారు. చార్జ్ తీసుకోకుండా ఉత్తమ్ పద్మావతి ఎందుకు రాజీనామా చేశారు? అని హరీశ్‌రావు ప్రశ్నించారు. కాంగ్రెస్ హామీలు, ఎరువుల కొరత, రైతుబంధుపై చర్చ జరగాలని సూచించారు. దేవుడుపై ప్రమాణం చేసి రుణమాఫీ ఎగ్గొట్టిన దానిపై చర్చ జరపాలని అన్నారు. హిల్ టీపీ, జీహెచ్ఎంసీలో మున్సిపాలిటీల విలీనంపై చర్చ జరగాలని కోరారు. ట్రిపుల్ ఆర్, గురుకుల పాఠశాలల్లో విద్యార్థుల మరణాలపై చర్చ జరగాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభ్యంతరకరంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. హుందా తనం గురించి రేవంత్‌రెడ్డి నుంచి నేర్చుకోవాల్సిన అవసరం తమకు లేదని చెప్పుకొచ్చారు. ప్రభుత్వం పీపీటీ ఇస్తే.. తమకు కూడా పీపీటీ అవకాశం ఇవ్వాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.



# ప్రపంచ గమనాన్ని మార్చేసిన 2025

ముగింపు దశకు చేరుకున్న 2025 సంవత్సరం ప్రపంచ చరిత్రలో ఒక కీలక మపుగా నిలిచిపోనుంది. అగ్రరాజ్యాల్లో అధికార మార్పిడి నుంచి సరిహద్దుల్లో యుద్ధాల వరకు.. ప్రపంచ ఆర్థిక గమనంలో మార్పుల నుంచి ఆందోళనల వరకు ఎన్నో సంఘటనఈ ఏడాది అంతర్జాతీయ సంబంధాలను ప్రభావితం చేశాయి. 2025 సంవత్సరం యుద్ధా, ం ాజకీయ అనిశ్చితి మరియు కొత్త అంతర్జాతీయ క్రమానికి నాంది పకుతూ ముగుస్తోంది. మరో ఏడాది ముగింపు దశకు చేరుకుంటున్న వేళ, 2 ఎన్నో సవాళ్లు, మార్పులను పరిచయం చేసింది. ఈ ఏడాది మిగిల్చిన కల్లోలం.. ఆ వివరాఇప్పుడు చూద్దాం.

### యుద్ధాలకు ఆజ్యాలు - ప్రభుత్వాల కూల్చివేతలు
### అగ్రరాజ్యాధినేత నిర్ణయాలు - వాణిజ్య ఇబ్బందులు

## 2025 అవలోకనం

***ముగింపు దశకు చేరుకున్న 2025 సంవత్సరం ప్రపంచ చరిత్రలో ఒక కీలక మపుగా నిలిచిపోనుంది. అగ్రరాజ్యాల్లో అధికార మార్పిడి నుంచి సరిహద్దుల్లో యుద్ధాల వరకు.. ప్రపంచ ఆర్థిక గమనంలో మార్పుల నుంచి ఆందోళనల వరకు ఎన్నో సంఘటనఈ ఏడాది అంతర్జాతీయ సంబంధాలను ప్రభావితం చేశాయి. 2025 సంవత్సరం యుద్ధా, రాజకీయ అనిశ్చితి మరియు కొత్త అంతర్జాతీయ క్రమానికి నాంది పకుతూ ముగుస్తోంది. మరో ఏడాది ముగింపు దశకు చేరుకుంటున్న వేళ, 2 ఎన్నో సవాళ్లు, మార్పులను పరిచయం చేసింది. ఈ ఏడాది మిగిల్చిన కల్లోలం.. ఆ వివరాఇప్పుడు చూద్దాం.***

2025లో తిరుగుబాట్లు, ప్రభుత్వాల పతనం పెరగడానికి కారణం ఏమిటంటే, అనేక దేశాలలో ఆర్థిక సంక్షోభం తీవ్రమైంది, నిరుద్యోగం, ద్రవ్యోల్బణం ప్రజల జీవితాలను కష్టతరం చేశాయి. అవినీతి, అధికార దుర్వినియోగం ప్రజల నమ్మకాన్ని కోల్పోయేలా చేశాయి. సోషల్ మీడియా కూడా పెద్ద పాత్ర పోషించింది, యువకుల గొంతు వేగంగా వ్యాప్తి చెందింది, నిరసన ఉద్యమాలను నిర్వహించడానికి శక్తి లభించింది. ప్రభుత్వాలపై ఒత్తిడి పెరిగింది. చాలా చోట్ల ప్రజాస్వామ్య సంస్థబలహీనపడ్డాయి, ప్రతిపక్షాన్ని అణచివేశారు. భావప్రకటన స్వేచ్ఛపై దాడుజరిగాయి, దీని కారణంగా ప్రజల ఆగ్రహం వీధుల్లోకి వచ్చింది. ఈ కారణాలన్నింటి వల్ల ప్రపంచంలోని అనేక దేశాలలో రాజకీయ అస్థిరత ఏర్పడింది. 2025 ఒక గందరగోళ సంవత్సరంగా మారింది. ముగింపు దశకు చేరుకున్న 2025 సంవత్సరం ప్రపంచ చరిత్రలో ఒక కీలక మపుగా నిలిచిపోనుంది. అగ్రరాజ్యాల్లో అధికార మార్పిడి నుంచి సరిహద్దుల్లో యుద్ధాల వరకు.. ప్రపంచ ఆర్థిక గమనంలో ఎన్నో మార్పుఈ ఏడాది అంతర్జాతీయ సంబంధాలను ప్రభావితం చేశాయి.

### అమెరికా పగ్గాచేపట్టిన ట్రంప్



నవంబర్ 2024లో జరిగిన ఎన్నికల్లో విజయం సాధించిన డొనాల్డ్ ట్రంప్, 2025 జనవరిలో అమెరికా 47వ అధ్యక్షుడిగా బాధ్యతస్వీకరించారు. ఆయన అధికారంలోకి రావడంతో అమెరికా విదేశాంగ విధానంలో గ ణ నీ య ం ె ై న మార్పుచోటుచేసుకున్నాయి. ముఖ్యంగా వాణిజ్య సుంకా, వలస విధానాలకు సంబంధించిన ఆయన నిర్ణయాఅంతర్జాతీయంగా తీవ్ర చర్చకు దారితీశాయి. ఆయన రాకతో అమెరికా ఫస్ట్ విధానం మళ్ళీ తెరపైకి వచ్చింది. చైనా దిగుమతులపై భారీ సుంకా, వలస విధానాలపై కఠిన నిర్ణయాప్రపంచ సరఫరా వ్యవస్థను ప్రభావితం చేశాయి. డబ్ల్యూహెచ్ఓ పారిస్ ఒప్పందం నుంచి వైదొలగడం వంటి నిర్ణయాచర్చనీయాంశమయ్యాయి

### భారత్-పాక్ సరిహద్దుల్లో సెగ..




ఈ పరిణామాలతో ఇరు దేశాల మధ్య దౌత్య ఉద్రిక్తతతీవ్ర స్థాయికి చేరాయి. ఆపరేషన్ సిందూర్: ఏప్రిల్ 22న పహల్గామ్లో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది ప్రాణాకోల్పోవడంతో ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతపెరిగాయి. దీనికి ప్రతిస్పందనగా భారత సైన్యం మే 7, 2025న ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. పాక్ ఆక్రమిత కాశ్మీర్లోని 9 ఉగ్రవాద శిబిరాలను లక్ష్యంగా చేసుకుని నిర్వహించిన ఈ మెరుపు దాడుఅంతర్జాతీయంగా సంచలనం సృష్టించాయి. మే 10న క్కాల విరమణ కుదిరే వరకు ఇరు దేశాల మధ్య యుద్ధ వాతావరణం నెలకొంది.



### మధ్య ప్రాచ్యంలో 12 రోజుల యుద్ధం:

జూన్ 13 నుండి 24 వరకు ఇరాన్ మరియు ఇజ్రాయెల్ మధ్య తీవ్రస్థాయిలో ఘర్షణజరిగాయి. ఇరాన్ అణు కేంద్రాలపై ఇజ్రాయెల్ దాడుచేయగా, టెహ్రాన్ కూడా బాలిస్టిక్ మిస్సైళ్లతో విరుచుకుపడింది. అమెరికా నేరుగా ఇరాన్లోని కొన్ని అణు కేంద్రాలపై దాడుచేయడం ఈ ఏడాది కీలక మపు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ జోక్యంతో జూన్ 24న ఎట్టకేలకు క్కాల విరమణ కుదిరింది. ఇదిలా ఉండగా, రష్యా-ఉక్రెయిన్ యుద్ధం మాత్రం ఎలాంటి పరిష్కారం లేకుండానే కొనసాగుతూ అంతర్జాతీయ భద్రతకు ముప్పుగా మారింది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మధ్యవర్తిత్వంతో శాంతి ఒప్పందం కోసం ప్రయత్నాజరిగినప్పటికీ, పూర్తిస్థాయిలో శాంతి నెలకొనలేదు. ఈ యుద్ధం కారణంగా ప్రపంచ ఇంధన ధర, భద్రతా సమీకరణాఅస్థిరంగా మారాయి.

### వాణిజ్య యుద్ధం..
### ఆసియాలో అశాంతి



సాంకేతికత, వాణిజ్యంపై ఆధిపత్యం కోసం అమెరికా-చైనా మధ్య పోటీ మరింత ముదిరింది. చైనా నుంచి దిగుమతులపై అమెరికా భారీ సుంకావిధించడంతో ప్రపంచ సరఫరా వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడింది. . చైనా కూడా అదే స్థాయిలో బదులిచ్చింది. దీనివల్ల గ్లోబల్ సప్లై చైన్ దెబ్బతిని చాలా వస్తువుల ధరపెరిగాయి.

### ఆర్థిక అస్థిరత, వలసల నియంత్రణ



అమెరికాలో అక్రమ వలసదారులపై ట్రంప్ ప్రభుత్వం కఠిన చర్యచేపట్టింది. స్వచ్ఛందంగా దేశం విడిచి వెళ్లే వారికి నగదు ప్రోత్సాహకా ప్రకటించడం అంతర్జాతీయంగా చర్చనీయాంశమైంది. అలాగే డాలర్ బలోపేతం కావడంతో రూపాయి విరికార్డు స్థాయిలో పడిపోయింది. 2025 ముగుస్తున్న తరుణంలో ప్రపంచం ఒక కీలకమైన మపులో ఉంది. అపరిష్కృత యుద్ధా, మారుతున్న ఆర్థిక విధానా, కొత్త దౌత్య పొత్తుల మధ్య 2026 ఏ విధంగా ఉండబోతుందోనన్న ఆసక్తి నెలకొంది.

### రోదసీలోకి మనవాడు



ఇస్రో ఎన్ని విజయాసాధిస్తున్నా... అంతరిక్షంలోకి భారతీయుడ్ని పంపాలన్న కల మాత్రం ఊరిస్తూనే ఉంది. రాకేష్శర్మ తరువాత మరో వ్యోమగామి అంతరిక్షంలోకి వెళ్లిందే లేదు. 40 ఏళు గడిచినా అది కలగానే ఉండిపోయింది. ఇటీవల ఆ కలను సాకారం చేస్తూ 18 రోజుల పాటు అంతరిక్షయాత్ర చేసి వచ్చారు భారత వ్యోమగామి శుభాంషు శుక్లా. ఇండియన్ఎయిర్ఫోర్స్లో పైలెట్గా పనిచేస్తున్న శుక్లాని గగన్యాన్ప్రాజెక్టు కోసం వ్యోమగామిగా ఇస్రో ఎంపిక చేసింది. అంతరిక్షయానం చేసిన రెండో భారతీ-యునిగా గుర్తింపు పొందారాయన. అమెరికా ప్రైవేట్సంస్థ యాక్సియమ్మిషన్4 పేరుతో నిర్వహించిన ఈ స్పేస్టూర్కు శుక్లా గ్రూప్కెప్టెన్గా వ్యవహరించారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో ఆరోగ్యం, బయాలజీ వంటి అంశాలపై రకరకాల ప్రయోగానిర్వహించారు. ఇస్రో అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న గగన్యాన్కు శుక్లా చేసిన అంతరిక్ష పర్యటన ఎంతో ఉపయోగపడనుంది. అంతరిక్షయాత్ర కోసం ఏడాదిపాటు అమెరికాలో శిక్షణ తీసుకున్నారు శుక్లా. ఐఎస్ఎస్టూర్తర్వాత ఈ ఏడాది భారతదేశంలో మెగా న్యూస్మేకర్గా నిలిచారు.

### జపాన్ లో మొదటి మహిళా ప్రధానమంత్రి



జపాన్ లోమొదటి మహిళా ప్రధానమంత్రిగా 64 ఏళ్ల సనే తకాయిచీ ఎన్నికై చరిత్ర సృష్టించారు. ఇప్పటివరకు జపాన్కు 103 మంది ప్రధానమంత్రుగా పనిచేశారు. అందులో ఒక్క మహిళ కూడా లేరు. ఆ సంప్రదాయాన్ని బ్రేక్చేస్తూ తకాయిచీ 104వ ప్రధానమంత్రిగా ప్రమాణస్వీకారం చేయడం ద్వారా వార్తల్లో వ్యక్తిగా నిలిచారు. డ్రమ్స్వాయించడంలో ఆమె దిట్ట. హెవీ మెట్ల్మ్యూజిక్బ్యాండ్స్ను ఆమె బాగా ఇష్టపడతారు. కొంతకాలం టీవీ కామెంటేటర్గా పనిచేశారు. తకాయిచీ కుటుంబానికి ఎలాంటి రాజకీయ నేపథ్యం లేదు. సాధారణ మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చారామె.

### క్యాథలిక్ పీఠంపై



కొన్ని మాత్రం శతాబ్దాల పాటు అమెరికాకు అందకుండా ఊరిస్తున్న వాటికన్సిటీలోని రోమ్క్యాథలిక్చర్చ్అధిపతిగా అమెరికా వ్యక్తి ఎన్నిక కావడం విశేషం. 2 వేల ఏళ్లు తరువాత. ఈ ఏడాది పోప్ఫ్రాన్సిస్మరణంతో రాబర్ట్ప్రీవోస్ట్పాపంలో అవకాశం దక్కింది. పోప్లియో 14 అని, బిషప్ఆఫ్రోమ్అని పిలవనున్నారు. 133 మంది కార్డినల్ఎలక్టర్లు రాబర్ట్ప్రీవోస్ట్ను ఎన్నుకున్నారు. 1955లో చికాగోలో జన్మించిన ప్రీవోస్ట్పోప్గా 267వ వ్యక్తి కావడం గమనార్హం. ప్రపంచవ్యాప్తంగా ఈ క్యాథలిక్చర్చ్కి 300 కోట్ల మంది ఫాలోవర్స్ఉన్నారు. వాటికన్సిటీకి ప్రపంచంలోనే అత్యంత చిన్న దేశంగా గుర్తింపు ఉంది.

### ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్




2025లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కేవలం ఒక సాంకేతిక పరికరంగా మాత్రమే కాకుండా ప్రపంచ ఆర్థిక వ్యవస్థను , సామాజిక భద్రతను శాసించే స్థాయికి చేరుకుంది. ఈ పరిణామం వల్ల తలెత్తుతున్న మొదటి , అతిముఖ్యమైన సవాసైబర్ భద్రత. గతంలో సైబర్ దాడుకేవలం వైరస్లు లేదా పాస్వర్డ్ దొంగతనాలకే పరిమితమయ్యేవి, కానీ నేడు × ఆధారిత డీప్ ఫేక్స్ ద్వారా వ్యక్తుల గొంతును, రూపాన్ని అచ్చం అలాగే సృష్టించి మోసాలకు పాల్పడుతున్నారు. ఇది కేవలం ఆర్థిక నేరాలకే కాకుండా, తప్పుడు సమాచారం ద్వారా దేశాల మధ్య ఉద్రిక్తతపెంచడానికి, ఎన్నికలను ప్రభావితం చేయడానికి కూడా కారణమవుతోంది. డిజిటల్ భద్రత అనేది ఇప్పుడు కేవలం సాఫ్ట్వేర్ అప్డేట్ల మీద కాకుండా, సామాన్యుల అవగాహనపై కూడా ఆధారపడి ఉండేలా మారింది. ఎంతో చదుకువుకున్న వారు కూడా డిజిటల్ అరెస్టుల బారిన పడటం చూస్తే.. అలాంటి అవగాహన చాలా తక్కువగా ఉందని అర్థమవుతుంది. అందుకే ఇది 2026లో పెనుసవాల్గా మారనుంది.

## ఆసియాలో నిరసన జ్వాల

### 2025లో ఎక్కడెక్కడ ప్రభుత్వాపడిపోయాయి?



1. నేపాల్ - నేపాల్లో సోషల్ మీడియాపై నిషేధం యువతను రెచ్చగొట్టింది. +వఅ-దీనిని తమ భావప్రకటన స్వేచ్ఛపై దాడిగా భావించింది. నిరసనఎంతగా పెరిగాయంటే ప్రధాని కెపి శర్మ ఓలి, అధ్యక్షుడు రామచంద్ర పౌడెల్ ఇద్దరూ రాజీనామా చేయాల్సి వచ్చింది. రాష్ట్రపతి భవనానికి నిప్పు పెట్టారు. చాలా మంది నాయకులను తిరుగుబాటుదారుచుట్టుముట్టారు. ఇది నేరుగా అధికార మార్పిడికి దారి తీసింది.



2. బంగ్లాదేశ్ - 2024లో బంగ్లాదేశ్లో జరిగిన భారీ విద్యార్థి ఉద్యమాషేక్ హసీనా ప్రభుత్వాన్ని కూల్చివేశాయి. 2025లో కూడా అక్కడ అస్థిరత కొనసాగింది. మధ్యంతర ప్రభుత్వంలోని ఇద్దరు ప్రధాన సలహాదారుఎన్నికలకు ముందు రాజీనామా చేయడంతో రాజకీయ సంక్షోభం మరింత పెరిగింది. ఈ ఉద్యమం విద్యార్థుల, ప్రభుత్వం రూపంలోకి వచ్చింది.



3. సిరియా - డిసెంబర్ 8, 2024న సిరియా అధ్యక్షుడు బషర్ అల్-అస్సాద్ దేశం విడిచి పారిపోయారు. ఈ ఘటన సిరియా ఆధునిక చరిత్రలో అతిపెద్ద రాజకీయ మపుగా మారింది. దేశంలో చాలా కాలంగా కొనసాగుతున్న నిరసన, తిరుగుబాటు అస్సాద్ ప్రభుత్వాన్ని బలహీనపరిచాయి. ఉత్తర సిరియాలోని ఇడ్లిబ్ ప్రాంతం నుంచి పుట్టుకొచ్చిన బలమైన తిరుగుబాటుదారువేగంగా రాజధాని డమాస్కస్ వైపు కదులారు. పరిస్థితి పూర్తిగా అస్సాద్ ప్రభుత్వం నియంత్రణలో లేకుండా పోయింది. చివరికి డిసెంబర్ 8, 2024న బషర్ అల్-అస్సాద్ రహస్యంగా దేశం విడిచి విదేశాలకు పారిపోయారు. దీని తరువాత, 2025లో మధ్యంతర ప్రభుత్వం ఏర్పడింది, మానవ హక్కుల సంస్కరణలకు ప్రయత్నాజరిగాయి. కానీ హింస, కిడ్నాప్లు, దాడు2025లో కూడా కొనసాగాయి.

4. పాకిస్తాన్ -- మే 2023లో ఇమ్రాన్ ఖాన్ అరెస్టుతో చెలరేగిన మంట2025 వరకు కనిపించాయి. ప్రభుత్వ భవనాలకు నిప్పు పెట్టారు, సైనిక స్థావరాలను చుట్టుముట్టారు, ఇంటర్నెట్ నిలిపివేశారు. కర్ఫ్యూ విధించారు. ఈ అశాంతి రాజకీయ అస్థిరతకు కారణమైంది. ప్రభుత్వం పట్టు కోల్పోయింది.





5. శ్రీలంక -- 2022 నుంచి శ్రీలంక ఆర్థిక సంక్షోభంలో ఉంది. ప్రజల ఆగ్రహం అధికారాన్ని కదిలించింది. అధ్యక్షుడు, ప్రధాని దేశం విడిచి వెళ్లవలసి వచ్చింది. 2025లో కూడా అక్కడ రాజకీయా అశాంతి కరంగానే ఉన్నాయి. మాజీ నాయకుఅవినీతి కేసుల్లో జైలో ఉన్నారు.

6. మయన్మార్ -- 2021లో జరిగిన సైనిక తిరుగుబాటు తరువాత, మయన్మార్ ఇప్పటికీ రాజకీయ హింస, అస్థిరతలో మునిగిపోయింది. ప్రజాస్వామ్య శక్తుఇప్పటికీ పోరాడుతున్నాయి, కాని సైన్యం అధికారంలో ఉంది.





7. ఆఫ్ఘనిస్తాన్ -- 2021లో అమెరికా వెళ్ళిపోయిన తరువాత తాలిబాన్ అధికారాన్ని చేజిక్కించుకుంది. 2025 వరకు అక్కడ ప్రజాస్వామ్యంపై ఎటువంటి ఆశకనిపించలేదు, ప్రజఅణచివేతను ఎదుర్కొంటున్నారు.

8. ఆఫ్రికన్ దేశం బెనిన్ -- 2025లో బెనిన్లో కూడా సైన్యం మిలిటరీ కమిటీ ఫర్ రీఫౌండేషన్ పేరుతో అధికారాన్ని చేజిక్కించుకుంది. అధ్యక్షుడిని తొలగించారు. ఎన్నికకూడా వాయిదా





# 2025 క్రీడారంగంలో భారత్ విజయాలు

## క్రికెట్ నుంచి ఖోఖో వరకూ.. ఈ ఏడాది భారత్ సాధించిన ఘనతలివే

2025 సంవత్సరం భారత క్రీడా చరిత్రలో సువర్ణ అధ్యాయంగా నిలిచింది. క్రికెట్ నుంచి ఖోఖో వరకు, హాకీ నుంచి ఆర్చరీ వరకు... భారత ఆటగాళ్లు ప్రపంచవ్యాప్తంగా పతకాలు, ట్రోఫీలు సాధిస్తూ దేశ గౌరవాన్ని ఎగరేశారు.ముఖ్యంగా మహిళల క్రికెట్లో భారత్ తొలిసారి ఐసీసీ వరల్డ్ కప్పు గెలుచుకోవడం ఈ ఏడాది ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. 2025లో భారత్ సాధించిన అగ్ర క్రీడా విజయాలివే...

మూడోసారి ఛాంపియన్స్ ట్రోఫీ విజయం రోహిత్ శర్మ నాయకత్వంలో భారత పురుషుల క్రికెట్ జట్టు ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025ను సొంతం చేసుకుంది. ఫైనల్లో న్యూజిలాండ్ను ఓడించి మూడోసారి ఈ ట్రోఫీని గెలుచుకుంది. టోర్నమెంట్ మొత్తంలో ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోకుండా భారత్ విజేతగా నిలవడం విశేషం.శ్రేయస్ అయ్యర్, విరాట్ కోహ్లీ, మహ్మద్ షమీ, వరుణ్ చక్రవర్తి కీలక ప్రదర్శనలతో జట్టును విజయతీరాలకు చేర్చారు.




## టెన్నిస్, గోల్ఫ్‌తో పాటు బ్యాడ్మింటన్..

టెన్నిస్ కోర్టులో శ్రీవల్లి రష్మికా భామిడిపాటి ఫెనెస్టా ఓపెన్ నేషనల్ ఛాంపియన్షిప్ను కైవసం చేసుకున్నారు. అలాగే, గోల్ఫ్ క్రీడలో యువ సంచలనం ప్రణవి ఆర్స్ , కేవలం 14 ఏళ్ల వయసులోనే ఐజీపీఎల్ మొదటి మహిళా ఛాంపియన్గా నిలిచి చరిత్ర సృష్టించారు. ఇక బ్యాడ్మింటన్ విషయానికి వస్తే, దిగ్గజ క్రీడాకారిణి పీవీ సింధు తన పోరాట పటిమను కొనసాగిస్తూ, 2025 బిడబ్ల్యూఎఫ్ వరల్డ్ ఛాంపియన్షిప్కు అర్హత సాధించారు. ఆమె అనుభవం, అంకితభావం ఎందరో యువ క్రీడాకారులకు మార్గదర్శకం.

## మహిళల వరల్డ్ కప్‌లో చిరస్మరణీయ విజయం

క్రికెట్ మైదానంలో కొత్త చరిత్ర



భారత మహిళల క్రికెట్ జట్టు చిరకాల స్వప్నాన్ని సాకారం చేసుకుంది. ఐసీసీ ఉమెన్స్ క్రికెట్ వరల్డ్ కప్ 2025ను గెలుచుకోవడం ద్వారా భారత మహిళల జట్టు విశ్వవిజేతగా నిలిచింది. ఈ విజయం కోట్లాది మంది అభిమానుల కలలను నిజం చేయడమే కాకుండా, రాబోయే తరాలకు గొప్ప స్ఫూర్తినిచ్చింది. భారత మహిళల క్రికెట్ జట్టు ఐసీసీ మహిళల వన్డే వరల్డ్ కప్పు తొలిసారి గెలుచుకుని చరిత్ర సృష్టించింది. డీవై పాటిల్ స్టేడియంలో జరిగిన ఫైనల్లో దక్షిణాఫ్రికాను 52 పరుగుల తేడాతో ఓడించింది.ఫైనల్లో అద్భుత ప్రదర్శన చేసిన షఫాలి వర్మ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచింది. టోర్నమెంట్ మొత్తం అద్భుత ఆల్రౌండ్ ఆటతో దీప్తి శర్మ 'ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్' అవార్డు దక్కించుకుంది.

## ఖోఖో వరల్డ్ కప్‌లో భారత్ హవా



ఇనాగ్యురల్ ఖోఖో వరల్డ్ కప్లో భారత పురుషుల జట్టు చాంపియన్గా అవతరించింది. ఫైనల్లో నేపాల్ను ఓడించి సంప్రదాయ భారత క్రీడలో తన ఆధిపత్యాన్ని చాటింది. అదేవిధంగా మహిళల ఖోఖో జట్టు కూడా ఫైనల్లో నేపాల్పై ఘన విజయం సాధించి వరల్డ్ కప్ ట్రోఫీని కైవసం చేసుకుంది. ఈ ద్వంద్వ విజయాలు దేశంలో ఖోఖోకు మరింత ప్రాచుర్యం తీసుకొచ్చాయి.

## వరల్డ్ ఆర్చరీ చాంపియన్‌షిప్‌లో చరిత్ర



సెప్టెంబర్లో దక్షిణ కొరియాలో జరిగిన వరల్డ్ ఆర్చరీ చాంపియన్షిప్లో భారత పురుషుల కంపౌండ్ జట్టు తొలిసారి స్వర్ణ పతకాన్ని గెలుచుకుంది. ఫైనల్లో ఫ్రాన్స్ను 235-233 స్కోర్తో ఓడించి చరిత్ర సృష్టించింది. అదే టోర్నీలో జ్యోతి సురేఖ వెన్నం - రిషబ్ యాదవ్ జోడీ మిక్స్ టీమ్ ఈవెంట్లో రజత పతకం సాధించింది.ఫైనల్లో నెదర్లాండ్స్ చేతిలో పరాజయం పాలయ్యారు.

## పురుషుల హాకీ ఆసియా కప్ విజయం




సెప్టెంబర్ నెలలో జరిగిన పురుషుల హాకీ ఆసియా కప్లో భారత్ నాలుగోసారి చాంపియన్గా నిలిచింది. ఫైనల్లో డిఫెండింగ్ చాంపియన్ దక్షిణ కొరియాను 4-1 తేడాతో ఓడించింది.దిల్ప్రీత్ సింగ్ ఫైనల్లో రెండు గోల్స్ చేసి హీరోగా నిలిచాడు. ఈ విజయంతో భారత్ 2026 హాకీ వరల్డ్ కప్కు కూడా అర్హత సాధించింది.

## భారత హాకీ: 100 ఏళ్ల పండుగ (1925 - 2025)




ఈ విజయాల మధ్య, భారత క్రీడా చరిత్రలో ఒక మైలురాయిని మనం సెలబ్రేట్ చేసుకుంటున్నాం. భారత హాకీ 100 ఏళ్లు (1925 - 2025) పూర్తి చేసుకుంది. ఒకప్పుడు ఒలింపిక్స్లో స్వర్ణ పతకాలతో ప్రపంచాన్ని శాసించిన భారత హాకీ, ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని, తిరిగి తన పూర్వ వైభవం దిశగా ప్రయాణిస్తోంది. ఈ శతాబ్ది ఉత్సవాలు కేవలం వేడుకలు మాత్రమే కాదు, అవి క్రీడాకారుల అభిరుచికి, దేశానికే గర్వకారణంగా నిలిచాయి.

## బాక్సింగ్ రింగ్‌లో పసిడి పంచ్‌లు



బాక్సింగ్ రింగ్లో భారతీయ మహిళలు తమ ఆధిపత్యాన్ని కొనసాగిస్తున్నారు. తెలంగాణ తేజం నిఖత్ జరీన్, 51 కేజీల విభాగంలో వరల్డ్ బాక్సింగ్ కప్ ఫైనల్లో విజయం సాధించి మరోసారి తన సత్తా చాటింది. ఆమె పంచ్ పవర్ ముందు ప్రత్యర్థులు నిలవలేకపోయారు.అలాగే, 80o కేజీల విభాగంలో నుపూర్ షెరాన్ వరల్డ్ బాక్సింగ్ కప్ గెలిచి సంచలనం సృష్టించగా, 70 కేజీల విభాగంలో అరుంధతి స్వర్ణ పతకాన్ని సాధించి భారత కీర్తి పతాకని రెపరెపలాడించింది.

## కబడ్డీతోపాటు ఇతర క్రీడల్లోనూ ఆధిపత్యం




మట్టిలో పుట్టిన మన క్రీడ కబడ్డీలో భారత ఆధిపత్యం కొనసాగుతోంది. భారత మహిళల కబడ్డీ జట్టు ప్రపంచకప్లో విజేతగా నిలిచి, ఈ క్రీడలో తమకు ఎదురులేదని మరోసారి చాటిచెప్పింది. స్నూకర్ ప్రపంచంలోనూ భారత్ పేరు మారుమోగింది. అనుపమ రామచంద్రన్, వరల్డ్ స్నూకర్ టైటిల్ను గెలుచుకున్న తొలి భారతీయ మహిళగా చరిత్ర సృష్టించారు. పురుషుల ఆధిపత్యం ఎక్కువగా ఉండే ఈ క్రీడలో ఆమె విజయం ఎంతోమందికి ప్రేరణగా నిలిచింది.పారా స్పోర్ట్స్, ఫిట్నెస్ రంగంలోనూ అద్భుతాలు..విధి విసిరిన సవాలును చిరునవ్వుతో స్వీకరించి, పారా ఆర్చరీలో (విలువిద్య) శీతల్ దేవి వరల్డ్ పారా ఛాంపియన్గా నిలిచారు. చేతులు లేకపోయినా, కాళ్లతో బాణాన్ని సంధించి లక్ష్యాన్ని ఛేదించే ఆమె నైపుణ్యం ప్రపంచాన్ని అబ్బురపరిచింది.ఫిట్నెస్, బాడీబిల్డింగ్ రంగంలో, మిస్ జ్యోత్స్న వెంకటేష్ నాయుడు సరికొత్త రికార్డు నెలకొల్పారు. యూఏఈ లో జరిగిన ఐసీఎన్ వరల్డ్ ఛాంపియన్షిప్లో ఆమె గోల్డ్ మెడల్ సాధించి మొదటి స్థానంలో నిలిచారు.

ఈ విజయాలన్నీ కేవలం పతకాలు మాత్రమే కాదు.. ఇవి పట్టుదల, త్యాగం, ఆత్మవిశ్వాసానికి ప్రతీకలు. ప్రతి క్రీడాకారిణి తమ రంగంలో ఎదురైన సవాళ్లను ఎదుర్కొని, వాటిని విజయ సోపానాలుగా మార్చుకున్నారు. ఈ "కొత్త లయ" భారత క్రీడారంగ భవిష్యత్తు ఎంతో ఉజ్వలంగా ఉందని చెప్పకనే చెబుతోంది.

## కబడ్డీతోపాటు ఇతర క్రీడల్లోనూ ఆధిపత్యం



మట్టిలో పుట్టిన మన క్రీడ కబడ్డీలో భారత ఆధిపత్యం కొనసాగుతోంది. భారత మహిళల కబడ్డీ జట్టు ప్రపంచకప్లో విజేతగా నిలిచి, ఈ క్రీడలో తమకు ఎదురులేదని మరోసారి చాటిచెప్పింది. స్నూకర్ ప్రపంచంలోనూ భారత్ పేరు మారుమోగింది. అనుపమ రామచంద్రన్, వరల్డ్ స్నూకర్ టైటిల్ను గెలుచుకున్న తొలి భారతీయ మహిళగా చరిత్ర సృష్టించారు. పురుషుల ఆధిపత్యం ఎక్కువగా ఉండే ఈ క్రీడలో ఆమె విజయం ఎంతోమందికి ప్రేరణగా నిలిచింది.

## మూడోసారి ఛాంపియన్స్ ట్రోఫీ విజయం



రోహిత్ శర్మ నాయకత్వంలో భారత పురుషుల క్రికెట్ జట్టు ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025ను సొంతం చేసుకుంది. ఫైనల్లో న్యూజిలాండ్ను ఓడించి మూడోసారి ఈ ట్రోఫీని గెలుచుకుంది.టోర్నమెంట్ మొత్తంలో ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోకుండా భారత్ విజేతగా నిలవడం విశేషం.శ్రేయస్ అయ్యర్, విరాట్ కోహ్లీ, మహ్మద్ షమీ, వరుణ్ చక్రవర్తి కీలక ప్రదర్శనలతో జట్టును విజయతీరాలకు చేర్చారు.

# సినిమా

# “రాజా సాబ్” క్లైమాక్స్ చూసి మారుతి రైటింగ్ కు ఫ్యాన్ అయ్యాను- రెబల్ స్టార్ ప్రభాస్



రెబల్ స్టార్ ప్రభాస్ నటిస్తున్న ప్రెస్టీజియస్ మూవీ “రాజా సాబ్”. ఈ చిత్రాన్ని హారర్ కామెడీ జానర్ లో ఎవర్ గ్రీన్ మూవీగా నిలిచిపోయేలా తెరకెక్కిస్తున్నారు దర్శకుడు మారుతి. “రాజా సాబ్” సినిమాను భారీ ప్రొడక్షన్ వ్యాల్యూస్ తో అన్ కాంప్రమైజ్డ్ గా నిర్మిస్తున్నారు నిర్మాతలు టీజీ విశ్వప్రసాద్, కృతి ప్రసాద్. మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ ఈ చిత్రంలో హీరోయిన్స్ గా నటిస్తున్నారు. సంక్రాంతి సందడిని రెట్టింపు చేసేందుకు జనవరి 9న “రాజా సాబ్” సినిమా వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ కార్యక్రమంలో రెబల్ స్టార్ ప్రభాస్ మాట్లాడుతూ - నా ఫ్యాన్స్ అందరికీ హాయ్, ఈ మధ్యే జపాన్ ఫ్యాన్స్ ను కలిసినప్పుడు ఇలాగే హ్యాపీగా ఫీలయ్యా. మీ అందరి కోసం కొత్త హెయిర్ స్టైల్ లో వచ్చా. అనిల్ తడానీ నా బ్రదర్ లాంటి వారు. ఆయన నా సినిమాలకు నార్త్ లో సపోర్ట్ చేస్తుంటారు. సంజయ్ దత్ గారు క్లోజ్ షాట్ పెడితే సీన్ మొత్తం తినేస్తారు, ఇది నానమ్మ, మనవడి కథ. జరీనా వాహబ్ గారు నాకు నానమ్మ క్యారెక్టర్ లో నటించారు. డబ్బింగ్ చెబుతుంటే నా సీన్స్ మర్చిపోయి నానమ్మ సీన్స్ చూస్తూ ఉండిపోయా. ఆమె నటనకు ఫ్యాన్ ను అయ్యాను. నాతో పాటు జరీనా గారు కూడా రాజా సాబ్ లో హీరోనే. రిద్ధి, మాళవిక, నిధి ముగ్గురూ బ్యూటిఫుల్ హీరోయిన్స్. ఈ ముగ్గురు తమ పర్ ఫార్మెన్స్, స్క్రీన్ ప్రెజెన్స్ తో ఆకట్టుకుంటారు. ఒక రోజు వేదిక మీద నా స్పీచ్ ఇస్తా, షాకై పోతారు. ఈ సినిమాకు అనుకున్న బడ్జెట్ పెరిగింది. అయినా ఎంతో ధైర్యంగా విశ్వప్రసాద్ గారు సినిమా నిర్మించారు. రాజా సాబ్ కు హీరో విశ్వప్రసాద్ గారే. ఈ రేంజ్ హారర్ ఫాంటసీ సినిమాకు తమన్ మాత్రమే మ్యూజిక్ చేయగలడు అనిపించింది. తమన్ చేతుల్లో మా సినిమాను పెట్టాం. మా డీవోపీ కార్తీక్ గారు ఎంతో స్పీడ్ గా క్వాలిటీగా మూవీ చేశారు. మీ వల్లే మా సినిమా క్వాలిటీ ఇంత బాగా వచ్చింది. సాలమన్, రామ్ లక్ష్మణ్ మాస్టర్స్ ఫైట్స్ ఇరగదీశారు. మూడేళ్ల రాజా సాబ్ స్ట్రెస్, బాధ్యత అన్నీ కలిసి మారుతి గారికి కన్నీళ్లు వచ్చాయి. మారుతి గారిని ఫస్ట్ కలిసినప్పుడు డార్లింగ్ అన్నీ యాక్షన్ మూవీస్ అవుతున్నాయి, మంచి ఎంటర్ టైనింగ్ మూవీ మన ఫ్యాన్స్ కు ఇవ్వాలి అని అన్నాను. హారర్ కామెడీ జానర్ తో ఈ ప్రాజెక్ట్ రెడీ చేశాం. మారుతి గారు రాసిన స్క్రిప్ట్ కు విశ్వప్రసాద్ గారు ఓకే అని చేసుకుంటూ వస్తున్నారు. ఈ మూవీ క్లైమాక్స్ కు వచ్చేసరికి మారుతి గారి రైటింగ్ కు నేను ఫ్యాన్ అయ్యాను. ఆయన పెన్ తో రాశారా మెషీన్ గన్ తో రాశారా అనే డౌట్ వచ్చింది. హారర్ కామెడీలోనే కాదు ఇలాంటి క్లైమాక్స్ రాలేదు. మీరు చూసి చెప్పాలి. మనకు 15 ఏళ్ల తర్వాత మారుతి డార్లింగ్ ఎంటర్ టైన్ మెంట్ ఇస్తున్నాడు. సినిమా చూస్కోండి, సంక్రాంతికి వస్తుంది. సంక్రాంతి సినిమాలన్నీ బ్లాక్ బస్టర్ అవ్వాలి. సీనియర్స్ సీనియర్సే, వాళ్ల దగ్గరనుంచే మేము నేర్చుకున్నది. సంక్రాంతికి అన్ని సినిమాలతో పాటు మా రాజా సాబ్ కూడా బ్లాక్ బస్టర్ కావాలి. రేపు ట్రైలర్ వస్తుంది చూడండి అదిరిపోతుంది అన్నారు.

## సల్మాన్ ఖాన్ 60వ పుట్టినరోజు వేడుకలో రామ్ చరణ్



బాలీవుడ్ సూపర్‌స్టార్ సల్మాన్ ఖాన్ 60వ పుట్టినరోజు వేడుకకు మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హాజరయ్యారు. స్టార్‌లతో నిండిన ఈ వేడుకకు రామ్ చరణ్ హాజరుకావడం ఈవెంట్‌ని మరింత స్పెషల్‌గా మార్చింది. రామ్‌చరణ్ సింపుల్, క్లాసీ లుక్‌లో అదరగొట్టారు. సాఫ్ట్ కలర్స్‌తో కూడిన క్లిన్ అవుట్‌ఫిట్‌లో నేచురల్ స్టైల్‌తో అలరించారు. ఆయన స్టైల్, స్వాగ్ హైలైట్‌గా నిలిచాయి. ఈ వేడుకలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది రామ్ చరణ్, సల్మాన్ ఖాన్, ఎంఎస్ ధోనీ, బాబీ డియోల్ కలిసి దిగిన ఫోటో. సినిమా, క్రికెట్ ప్రపంచాలకు చెందిన దిగ్గజాలు ఒకే ఫ్రేమ్‌లో సహజంగా నవ్వుతూ కనిపించిన ఈ ఫోటో సోషల్ మీడియాలో వేగంగా వైరల్ అయ్యింది. రామ్ చరణ్ సల్మాన్ ఖాన్‌ల మధ్య ఉన్న స్నేహ బంధం ఈ వేడుకలో స్పష్టంగా కనిపించింది. ఇది కేవలం వృత్తిపరమైన పరిచయమే కాదు, అంతకంటే లోతైన అనుబంధమని ఈ మూమెంట్స్ చాటి చెప్పాయి. మెగా ఫ్యామిలీతో సల్మాన్‌కు ఉన్న సన్నిహిత సంబంధం, చరణ్ ప్రజెన్స్ ఈ వేడుకను మరింత ప్రత్యేకంగా మార్చింది. రామ్ చరణ్ ప్రస్తుతం దర్శకుడు బుచ్చిబాబు సానా తెరకెక్కిస్తున్న పాన్-ఇండియా చిత్రం ‘పెద్ది’తో బిజీగా ఉన్నారు. ఈ సినిమా ఇప్పటికే దేశవ్యాప్తంగా ప్రేక్షకులు, అభిమానుల్లో భారీ అంచనాలు క్రియేట్ చేస్తోంది.

## ఫిల్మ్ ఛాంబర్ ఎన్నికల్లో గెలుపొందింది వీళ్లే...




ఫిల్మ్ ఛాంబర్ ఎన్నికలు ఆదివారం రసవత్తరంగా మారాయి. హైదరాబాద్‌లోని ఫిల్మ్ ఛాంబర్ వేదికగా జరుగుతున్న ఈ పోలింగ్ ప్రక్రియ మధ్యాహ్నం ఒంటి గంటతో ముగిసింది. ఈ ఎన్నికల ఫలి తాలు ఆదివారం సాయంత్రం వెలువడ్డాయి. ఫిల్మ్ ఛాంబర్‌లో ప్రధానంగా నాలుగు సెక్టార్ల నుంచి ఈ పోటీ ఉంటుందన్నది తెలిసినదే. నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్, ఎగ్జిబిటర్, స్టూడియో సెక్టార్ విభాగాల నుంచి మొత్తం 3,355 మంది సభ్యులు ఓటింగ్ చేయాల్సి ఉంటుంది. ఈ ఎన్నికల ద్వారా ఛాంబర్ అధ్యక్ష, కార్యదర్శులతో పాటు 32 మంది ఎగ్జి క్యూటివ్ కమిటీ (EC) మెంబర్స్‌ని ఎన్నుకుం టారు. నిబం ధనల ప్రకారం, ఈసారి అధ్యక్ష పదవికి ఎగ్జిబి టర్స్ సెక్టార్ నుంచి అభ్యర్థిని ఎంపిక చేయనున్నారు. ఫిల్మ్ ఛాంబర్ ఎన్నికల ఫలితాలు వెలువడుతున్నాయి. ప్రొడ్యూ సర్స్ సెక్టార్ నుంచి ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్లుగా అశోక్ కుమార్, సి.కళ్యాణ్, వై.వి.ఎస్.చౌదరి, ప్రసన్నకుమార్, దిల్‌రాజు, నాగవంశీ, దామోదర్‌ప్రసాద్, మోహన్ వట్లపట్ల, రామసత్య నారాయణ, ఎ.ఎస్.రామారావు, అమ్మిరాజు, చదలవాడ శ్రీనివాసరావు విజయం సాధించారు. ప్రోగ్రెసివ్ ప్యానెల్ నుంచి ఐదుగురు గెలుపొందారు.

## అద్భుతమైన కంటెంట్‌తో ‘ఓ అందాల రాక్షసి’



దర్శకుడిగా, హీరోగా, సంగీత దర్శకుడిగా, కథకుడిగా షెరాజ్ మెహదీ అందరినీ ఆకట్టుకుంటూ ఉన్నారు. ప్రస్తుతం ఆయన ‘ఓ అందాల రాక్షసి’ అనే చిత్రంతో హీరోగా, దర్శకుడిగా మరోసారి ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఈ చిత్రంలో విహాన్షి హెగ్డే, కృతి వర్మలు హీరోయిన్లుగా నటించారు. స్కై ఈజ్ ది లిమిట్ బ్యానర్ మీద సురీందర్ కౌర్ నిర్మాతగా ‘ఓ అందాల రాక్షసి’ అనే చిత్రం జనవరి 2న రాబోతోంది. ఈ క్రమంలో చిత్రయూనిట్ ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించింది. ఈ కార్యక్రమంలో.. షెరాజ్ మెహదీ మాట్లాడుతూలి .. “ఓ అందాల రాక్షసి’ మూవీని జనవరి 2న భారీ ఎత్తున రిలీజ్ చేస్తున్నాను. ఒక ఏడాదికి ఓ మంచి సినిమా వస్తుంది. అలాంటి ఓ మంచి సినిమానే మా ‘ఓ అందాల రాక్షసి’. ఇందులో కృతి వర్మ, విహాన్షి హెగ్డే, నేహా దేశ్ పాండే, అఖిల, గీతా రెడ్డి, స్నేహా, ప్రియా దేశ్ పాల్, సుమన్ గారు, తమ్మారెడ్డి భరద్వాజ్ ఇలా చాలా మంది అద్భుతమైన పాత్రల్ని పోషించారు. అద్భుతమైన కంటెంట్‌తో రాబోతోన్న ఓ మంచి సినిమా. ఆడియెన్స్‌కి ఒక్క నిమిషం కూడా బోర్ కొట్టదు. మంచి సందేశాత్మక కథతో ఎంటర్‌టైనింగ్‌గా ఉంటుంది. ఇందులోని ట్విస్ట్‌లు అద్భుతంగా ఉంటాయి. అమ్మాయిలకు నచ్చే చిత్రం అవు తుంది’ అని అన్నారు. కథ, మాటల రచయిత భాష్య శ్రీ మాట్లాడుతూలి .. “ఓ అందాల రాక్షసి’ సినిమాకు కథను, మాటల్ని రాశాను. థియేటర్ నుంచి బయటకు వచ్చేటప్పుడు ఓ మంచి ఫీల్‌తో బయటకు వస్తారు. నేటి తరం ఆడపిల్లలు ఎలా ఉండాలనే కాన్సెప్ట్‌తో ఈ మూవీని చేశాం. మా హీరో షెరాజ్ గారు అద్భుతంగా నటించారు. డైరెక్టర్‌గా, మ్యూజిక్ డైరెక్టర్‌గా, హీరోగా ఇందులో మ్యాజిక్ చేశారు. కృతి వర్మ గారు హిందీలో చాలా ఫేమస్. విహాన్షి చాలా అద్భుతంగా నటించారు.

## ‘టాక్సిక్: ఎ ఫెయిరీటేల్ ఫర్ గ్రోన్ అప్స్’ నుంచి హుమా ఖురేషి



రాకింగ్ స్టార్ యశ్ నటి స్తున్న ‘టాక్సిక్: ఎ ఫెయి రీటేల్ ఫర్ గ్రోన్-అప్స్’ సిని మాపై ఉన్న ఎక్స్‌పెక్టేషన్స్ రోజు రోజుకీ పెరుగుతున్నాయి. ఈ క్రమంలో తాజాగా మేకర్స్ సిని మాలో ఎలిజిబెత్ పాత్రలో నటి స్తోన్న బాలీవుడ్ బ్యూటీ హుమా ఖురేషి ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారు. వైవిధ్య మైన పాత్రలను ఎంచుకుంటూ తనదైన గుర్తింపు సంపాదించుకున్న హుమా ఖురేషి..టాక్సిక్ ప్రపంచంలోకి అడుగుపెట్టడం సినిమాపై ఆసక్తిని మరింత పెంచింది. ఫస్ట్ లుక్‌ను గమనిస్తే.. ఆమె పాత్రలో మిస్టరీ, ఇంటెన్సిటీ అర్థమవుతోంది. 2026లో విడుదలకు సిద్ధమ వుతున్న ఈ మోస్ట్ అవైటెడ్ మూవీపై లేటెస్ట్‌గా హుమా ఖురేషి ఫస్ట్ లుక్‌తో బజ్ మరింత పెరిగింది. హుమా ఖురేషి ఫస్ట్ లుక్ పోస్టర్‌ను గమనిస్తే ఆమె బ్లాక్ కలర్ డ్రెస్ వేసుకుని ఓ వింటేజ్ బ్లాక్ కారు ముందు నిలుచుని ఉంది. వెనుక మైపు సమాధి రాళ్లు, రాతి దేవదూత విగ్రహాతో శ్మశానం ఉన్న ఆన వాళ్లు కనిపిస్తున్నాయి. ఈ తరహా బ్యాక్‌డ్రాప్ ఒక భయానకమైన వాతావర ణాన్ని తలపిస్తోంది. చిత్ర దర్శకురాలు గీతూ మోహన్ దాస్ హుమా ఖురేషి పాత్ర గురించి తన సోషల్ మీడియా ద్వారా స్పందిస్తూ..““ఈ పాత్రకు ఎవర్ని ఎంపిక చేయాలా అనేది నాకు చాలా కష్టంగా అనిపించింది. ఎందు కంటే ఈ క్యారెక్టర్‌లో నటించే వారి నటనా సామర్థ్యం, బలమైన స్క్రీన్ ప్రెజెన్స్ ఓ డిఫరెంట్ లుక్ తీసుకు రావాల్సి ఉంటుంది. ఎప్పుడైతే హుమా నా ఫ్రేమ్‌లోకి అడుగుపెట్టిందో.. ఆ క్షణం నుంచే ఆమెలో ఏదో ప్రత్యేకమైన, అరుదైన గుణం ఉందని గమనించాను.

# ‘బోల్తా’లు @ 2025

● టాలీవుడ్, బాలీవుడ్‌లో చిత్ర విచిత్రాలు ● ప్రేక్షక అంచనాలు అందుకోని చిత్రాలు

2025లో చాలా సినిమాలు వచ్చాయి, వాటి సంపాదన 100 కోట్లు దాటింది. కానీ అవి బాక్సాఫీస్ వద్ద ఫ్లాప్, డిజాస్టర్‌గా నిలిచాయి. వీటిలో సౌత్ కంటే బాలీవుడ్ సినిమాలే ఎక్కువ. అలాంటి సినిమాల గురించి ఇప్పుడు చూద్దాం...




### కూలీ

బాక్సాఫీస్ కలెక్షన్ : 514 కోట్ల రూపాయలు
బాక్సాఫీస్ తీర్పు : ఫ్లాప్
రజనీకాంత్ నటించిన ఈ తమిళ యాక్షన్ థ్రిల్లర్‌కు లోకేష్ కనగరాజ్ దర్శకత్వం వహించారు.

### వార్2

బాక్సాఫీస్ కలెక్షన్ : 236.55 కోట్ల రూపాయలు
బాక్సాఫీస్ తీర్పు : ఫ్లాప్
వైఆర్‌ఎఫ్ స్పై యూనివర్స్‌లో వచ్చిన ఈ సినిమాకి అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహించారు. హృతిక్ రోషన్, జూనియర్ ఎన్టీఆర్, కియారా అద్వానీ ప్రధాన పాత్రలు పోషించారు. దాదాపు రూ. 325 కోట్లతో తీసిన ఈ సినిమా పెట్టిన ఖర్చు కూడా రాబట్టలేక ఫ్లాప్ అయింది.



### గేమ్ ఛేంజర్



బాక్సాఫీస్ కలెక్షన్ : 195 కోట్ల రూపాయలు
బాక్సాఫీస్ తీర్పు : డిజాస్టర్
ఎస్. శంకర్ దర్శకత్వం వహించిన ఈ తెలుగు యాక్షన్ సినిమాలో రామ్ చరణ్, కియారా అద్వానీ, ఎస్.జె.సూర్య లాంటి నటులు కనిపించారు. ఈ సినిమాను దాదాపు రూ.450 కోట్ల రూపాయలతో నిర్మించారు.

### హరిహర వీరమల్లు



పవన్‌కళ్యాణ్ కావడంతో క్రేజ్ ఉన్నప్పటికీ, నిర్మాణంలో జరిగిన విపరీతమైన ఆలస్యం, పెరిగిన బడ్జెట్ ఈ సినిమా కొంపముంచాయి. రూ.300కోట్ల బడ్జెట్‌కు కేవలం రూ.97కోట్లు మాత్రమే రాబట్టింది. నిర్మాణంలో జరిగిన విపరీతమైన ఆలస్యం, మారిన దర్శకులు పెరిగిన వడ్డీల భారం ఈ సినిమాను కోలుకోలేని దెబ్బ తీశాయి. ఈ సినిమా నిర్మాతకు రూ. 184 కోట్ల నష్టాన్ని మిగిల్చింది.

### సికందర్

బాక్సాఫీస్ కలెక్షన్ : 110.36 కోట్ల రూపాయలు
బాక్సాఫీస్ తీర్పు : డిజాస్టర్సల్మాన్ ఖాన్ నటించిన ఈ యాక్షన్ సినిమాకు ఎ.ఆర్. మురుగదాస్ దర్శకత్వం వహించారు. ఇందులో రష్మిక మందన్న, సత్యరాజ్ లాంటి నటులు కూడా కనిపించారు. దీని బడ్జెట్ దాదాపు 200 కోట్లు. ఈ సినిమా పెట్టిన ఖర్చును రాబట్టడంలో భారీ తేడాతో విఫలమైంది.

### థామా

బాక్సాఫీస్ కలెక్షన్ : 134.78 కోట్ల రూపాయలు
బాక్సాఫీస్ తీర్పు : ఫ్లాప్
ఈ హారర్ కామెడీ సినిమాకు ఆదిత్య సర్పోత్దార్ దర్శకత్వం వహించారు. ఇందులో ఆయుష్మాన్ ఖురానా, రష్మిక మందన్న, నవాజుద్దీన్ సిద్ధిఖీ ముఖ్య పాత్రలు పోషించారు. దాదాపు రూ.140 కోట్ల బడ్జెట్‌తో తీసిన ఈ సినిమా ఖర్చులను రాబట్టడంలో విఫలమైంది.





### తగ్‌లైఫ్



మణిరత్నం దర్శకత్వంలో కమల్‌హాసన్ నటించి ‘తగ్‌లైఫ్’ 2025లో భారీ డిజాస్టర్‌గా నిలిచింది. రూ.300కోట్ల భారీ బడ్జెట్‌తో నిర్మించిన ఈ చిత్రం, బాక్సాఫీస్ వద్ద కేవలం రూ.97 కోట్లు మాత్రమే వసూలు చేయగలిగింది. ఫలితంగా నిర్మాతలకు సుమారు రూ.203 కోట్ల భారీ నష్టం వాటిల్లింది. విజువల్స్ బాగున్నా, కథనం ఆకట్టుకోకపోవడంతో ప్రేక్షకులు తిరస్కరించారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044